శ్రీరస్తు

నన్నయభట్టారకప్రణీతంబైన

నలోపాఖ్యానము

సటీకము

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచే బ్రకటితము.

1967

Printed by

V. VENKATESWARA SASTRULU TRUST

For V. RAMASWAMY SASTRULU & SONS

AT THEIR 'VAVILLA' PRESS

MADRAS—1967.—5000 Copies

పీఠిక

నలోపాఖ్యానము — భారతములోనిది. భారతమును సంస్కృతమున వ్యాసమునీంద్రులు రచించిరి. దానిని తెనుఁగు భాషయందు కవిత్రయము అని పేరువడిన నన్నయభట్టు, తిక్కన సోమయాజి, ఎఱ్ఱాప్రగ్గడ అనువారు రచించిరి. భారతమున పదునెనిమిది పర్వములు గలవు. అవి యేవి యనిన—

(ఆదిపంచకము)

1. ఆదిపర్వము
2. సభాపర్వము
3. ఆరణ్యపర్వము
4. విరాటపర్వము
5. ఉద్యోగపర్వము

(యుద్ధపంచకము)

6. భీష్మపర్వము
7. ద్రోణపర్వము
8. కర్ణపర్వము
9. శల్యపర్వము
10. సౌప్తికపర్వము

(శాంతిత్రయము)

11. స్త్రీపర్వము
12. శాంతిపర్వము
13. ఆనుశాసనికపర్వము

(అంత్యపంచకము)

14. ఆశ్రమవాసపర్వము
15. అశ్వమేధపర్వము
16. మౌసలపర్వము
17. మహాప్రస్థానికపర్వము
18. స్వర్గారోహణపర్వము

ఈ 18 పర్వములలో ఆదిపర్వ, సభాపర్వములను ఆరణ్య పర్వమునందు నాలుగవయాశ్వాసము నాలుగవభాగమువఱకు నన్నయభట్టు రచించెను. ఆరణ్యపర్వమునందు గొంతత భాగమును ఎఱ్ఱాప్రగ్గడ రచించెను. తక్కిన పదునైదు పర్వములను

తిక్కన యను మహాకవి రచించెను. నన్నయభట్టు ఆంధ్రశబ్ద చింతామణి యను వ్యాకరణమును కూడ రచించెను. ఈకవీంద్రునికి వాగనుశాసనుం డను బిరుదముగూడ కలదు. ఈతఁడు వేయియేండ్లక్రిందట నున్నవాఁ డని కవిజీవితమువలనఁ దెలియుచున్నది.

నలోపాఖ్యానము — నల + ఉపాఖ్యానము. ఉప + ఆఖ్యానము—ఉపాఖ్యానము అనఁగా ఒక కథలో సందర్భానుసారముగా వచ్చెడు ఉప కథ అని యర్థము. ఇచ్చట బృహదశ్వుఁడు ధర్మరాజుతో మాటలాడునప్పుడు ప్రస్తావవశంబున ధర్మరాజు మునీంద్రునిఁ జూచి, నావలె జూదమున నోడి కష్టపడినవా రెవ్వరైనను గలరే యని యడిగినప్పుడు మునీంద్రుఁడు ధర్మరాజున కీనలోపాఖ్యానమును జెప్పెను.

కథాసంగ్రహము—నలుఁ డను నిషధేశ్వరుఁ డొక్కఁ డుండెను. అతఁడు నవయౌవనశాలి యై సకలసుగుణంబులతో నొప్పుచుండఁగా, విదర్భదేశాధీశుఁ డగు భీమరాజు కూఁతురగు దమయంతి యతని గుణంబులు జనులవలన విని యతనిం బెండ్లాడఁ గోరెను. నలుఁడును ఆమె సౌందర్యాదిసుగుణంబులను విని యామెను గోరియుండెను. వీ రొండొరు లనురాగవంతులై యుండుట విని భీమరాజు దమయంతికి స్వయంవరంబు చాటించెను. ఆ స్వయంవరమునకు రాజు లందఱు వచ్చిరి. నలమహారాజును వచ్చుచుండెను. దమయంతియొక్క లోకోత్తర సౌందర్యమును నారదమునీంద్రులవలన విని యింద్రాది దేవతలు తమ్ము దమయంతి వరించును గాక యని తలఁచి భూలోకంబునకు వచ్చుచు, దారిలో నలుం జూచి, యతనిని దమయంతి

కడకు దూతనుగాఁ బంపఁగా, ఆ దమయంతి నలునిఁ దప్ప వే ఱొక్కనిని బెండ్లాడ ననెను. దమయంతి స్వయంవరంబున నింద్రాదిదేవతల యనుగ్రహంబువలన నలునే వరించెను. నలదమయంతులకు వివాహము జరిగెను. తర్వాత కలిపురుషుఁడు దమయంతి దేవతలను వరింపని కసి తీర్చుటకై వచ్చి, నలమహారాజునందుఁ బ్రవేశించెను. నలుఁడు పుష్కరుం డను రాజుతో జూదమాడి కలి మహిమవలన నోడిపోయి, యడవులలోఁ గ్రుమ్మరుచు నిద్రించుచున్న దమయంతి నొంటరిగా విడిచిపోయెను. తర్వాత దమయంతి మేల్కాంచి భర్తను గానక యడవులలోఁ దిరిగితిరిగి కడపటఁ దన పినతల్లియిల్లు చేరెను. దమయంతితండ్రి యగు భీమరాజు తన కూఁతు నల్లుని దెలియక బ్రాహ్మణునిచేఁ వెదకించి, తన పినతల్లియింట నున్న దమయంతిని బిలిచికొనిపోయి తనయింట నుంచుకొనెను. దమయంతి తన మగనికై వెదకించుచుండెను. నలుఁ డన్నో యడవియందు దమయంతిం బాసి, తిరుగుచు నొక్కచోట కర్కోటకుఁ డను సర్పముచేఁ గఱుకఁబడి విరూపంబు చెంది, కోరినప్పుడు స్వస్వరూపంబు నొందునట్లు వరంబు వడసి, యయోధ్యాపురరాజగు ఋతుపర్ణుని యొద్ద బాహుకుం డను పేరితో సారథ్యమును, వంటయు చేయుచుండెను. దమయంతి తాను పంపిన పర్ణాదుం డను బ్రాహ్మణుని వలన నలుఁడు బాహుకరూపంబుతో నయోధ్యయందు ఋతుపర్ణునికడ నున్నాఁ డని తెలిసికొని, యా ఋతుపర్ణుని దమయంతికి ద్వితీయస్వయంవరము జరుగఁ గల దను నెపమునఁ దన తండ్రి నగరంబునకు రప్పించెను. ఆతనితోఁ గూడ బాహుకుండును వచ్చెను. దమయంతి ఆ బాహుకునిఁ గొన్ని లక్షణములచే

నలుఁడే యని తెలిసికొని యాతనిం గొనియాడెను. నలుఁడును కర్కోటకుని యనుగ్రహమున తన రూపము నొందినవాఁడై, కలిపురుషునిచే విడువఁబడి తాను మరలఁ బుష్కరునితో జూద మాడి, యాతని నోడించి, రాజ్యమును లాగికొని, తన భార్యతోఁగూడి సుఖము లనుభవించుచు ననేక యాగంబు లొనర్చి, మహాకీర్తిసంపన్నుఁడాయెను.

గుణపరిశీలనము

ఈ కథానాయకుఁ డగు నలుఁడు ధీరుఁడు గనుక, తనకు వచ్చిన కష్టముల నన్నింటి నోర్చుకొని మరల సుఖంబు నొందె ననుటచే, జనులును అన్నికష్టములకును నోర్చుకొనిన సుఖముల నొందుదురు అని తెలియుచున్నది.

కథానాయిక యగు దమయంతి, స్త్రీలెంతటి యాపద నొందినను దమ పాతివ్రత్యమును విడువ రాదనియు, భర్తయే తమకు దైవ మని భావింపవలయు ననియు బోధింపుచున్నది. ఇట్లే తక్కినవారి గుణములను దెలిసికొనవలయు.

వావిళ్ల వేంకటేశ్వరులు.

శ్రీరస్తు

నలోపాఖ్యానము

శ్రీరమ్య ధర్మనిత్య
ప్రారంభవిభాసి రాజపరమేశ్వరోద్ఘో
రారిమదకుంభికుంభ వి
దారణదారుణకృపాణదక్షిణహస్తా. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునులకుం జెప్పె. అట్లు శాంతవచనంబుల భీమసేనునకుం గోపాటోపోపశమనంబు సేయుచున్న ధర్మరాజునొద్దకు బృహదశ్వుం డను మహాముని వచ్చి విధిదృష్టవిధానంబునం బూజితుండై విశ్రమించియున్న నమ్మునివరునకు ధర్మతనయుం డధర్మపరులైన పరులచేతం దమ పడిన నికారప్రకారం బంతయు నెఱింగించి యిట్లనియె. 2

క. పుడమియు రాజ్యము బంధుల
విడిచి మృగావలులఁ గలసి విపినంబులలోఁ
గడుకొని మాయ ట్లిడుమలఁ
బడిన నరులు గలరె యొరులు పరమమునీంద్రా. 3

వ. అనిన నయ్యుధిష్ఠిరునకు బృహదశ్వుం డి ట్లనియె. 4

క. దేవసములైనయనుజుల,తో విప్రులతో రథాళితోవచ్చి యర
ణ్యావాసము సేసెదు ధర,ణీవల్లభ నీవు ధర్మనిష్ఠిత బుద్ధిన్. 5

క. నరసుతుఁడు తొల్లి నలుఁ డను
ధరణీశుఁడు జూద మాడి తనవిభవము పు
ష్కరుచేత నోటువడి యొ
క్కరుఁడ కరం బిడుమ వడఁడె కాననసీమన్. 6

వ. అనిన నది యెట్లని ధర్మనందనుం డడిగిన నాతనికి బృహదశ్వుం
డి ట్లనియె. నిషధేశ్వరుం డైన వీరసేనునికొడుకు నలుం
డనువాఁ డనేకాక్షౌహిణీపతి యనవరతాక్షప్రియుం
డజేయంబైన తన తేజంబున నెల్లరాజుల జయించి బ్రహ్మణ్యుం
డై బ్రహ్మోత్తరంబుగాఁ బ్రజాపాలనంబు సేయుచున్నంత, 7

సీ. అట విదర్భాధిపుఁ డైనభీముం డను
వాఁ డనపత్యుఁడై వ్రతము లోలి
సలుపుచు దమనుఁ డను సన్మునిఁ బత్నియు
దాను నుపాసించి తద్వరమున
దమయంతి యనుకూఁతు దమదాంతదమనుల
న్సుతులను బడసె విశ్రుతగుణాఢ్యుఁ
డందుఁ గన్యారత్న మగుదమయంతి దా
నత్యంతకాంతిరూపాభిజాత్య

ఆ. విమలగుణసమృద్ధి వెలుఁగుచు సురసిద్ధ
సాధ్యకన్యలట్టిసఖులు నూర్వు
రొలసి తన్నుఁ గొలుచుచుండంగ మహి నొప్పు
చుండె నధికవిభవయుక్తితోడ. 8

క. నలుగుణములు దమయంతికి
నలునకు దమయంతిగుణగణంబులు జను లి
మ్ములఁ బొగడుట నిరువురకును
వెలసె మనోభవవికారవిభ్రమ మెదలన్. 9

వ. ఒక్కనాఁడు నలుండు దమయంతీగుణబద్ధచేతస్కుండై మద
నానలంబు సహింప నోపక ప్రమదావనంబున నుండునంత
నంతరిక్షశ్రీకాంతాహారావళియుంబోలె హంసావళి యవనీ
తలంబున కవతరించిన. 10

ఆ. వీరసేనసుతుండు వీరుండు హంసల
నడ బెడంగుఁ జూచి నగుచు వాని
నెగిచి యెగిచి యందు నెగయకుండఁగ నొక్క
హంసఁ బట్టుకొనియె నతిరయమున. 11

ఆ. దాని విడిచి పోవఁగా నోప కఱచుచు
నంతరిక్షమునను హంస లెల్లఁ
బిండు గట్టి తిరుగు చుండె వాతోద్ధూత
శారదాభ్రశకలచయముఁ బోలె. 12

వ. అదియును దన కమ్మనుజేశ్వరుం డపాయంబు సేయునకాఁ
దలంచి వెఱచి మనుష్యవాక్యంబుల నిట్లనియె. అయ్యా
యేను నీకుం బ్రియంబు సేసెద నీహృదయేశ్వరి యైన దమ
యంతి పాలికిం బోయి నీ గుణంబులు దానికి వర్ణించి చెప్పి
యక్కన్య యన్యుల నపేక్షింపక నీయందు బద్ధానురాగ
యగునట్లు చేసెద. 13

క. అనిన విని హంసవచనము
దనహృదయంబునకు నమృతధారాపాతం

బును బోలె నైన నృపనం
దనుఁ డనురక్తుఁడయి విడిచెఁ దడయక దానిన్. 14

వ. హంసపిండుతో నదియును విదర్భాపురంబునకుం బఱచి యం
దుపవనంబున సఖిజనపరివృత యై యున్న దమయంతి పాలికిం
బోయి విహరించుచుండె. అంత నాహంసలం జూచి పరమ
కౌతుకంబున. 15

తే. ఒండొరులఁ గడవంగ నయ్యువిద లెల్లఁ
బఱచి యొక్కొక్కకలహంసఁ బట్టుకొనినఁ
జెలువముగ నందు దమయంతిచేతఁ బట్టు
వడియె నలుచేత విడువంగఁ బడినహంస. 16

క. దమయంతికి నలునకు సం
గమకారణదూత యైనకలహంస మనో
జ్ఞమనుష్యవాక్యముల న
ద్దమయంతికి హర్ష మెసఁగ దా ని ట్లనియెన్. 17

వ. నీహృదయేశ్వరుం డైన నలునొద్దనుండి వచ్చితి అపారపారా
వారపర్యంతమహీతలంబునందు నాచూడని రాజు లెవ్వరును
లేరు సర్వగుణసౌందర్యంబుల నెవ్వరు నలుం బోలరు. 18

తే. నీవు నలునకుఁ జేర్తి తో దేవి వైనఁ
గాక నీసముజ్జ్వలరూపకాంతివిభవ
నిత్యసౌభాగ్యభాగ్యాభిజాత్యభద్ర
లక్షణావళు లవి సఫలంబు లగునె. 19

వ. నీవు నారీరత్నంబవు అతండు పురుషరత్నంబు మీయిద్దఱ
సమాగమం బన్యోన్యశోభాకరం బగును అనిన విని సంతృప్త
హృదయ యయి దమయంతి దాని కి ట్లనియె. 20

మత్తేభ్యక్కర. ఆరాజుగుణములు నాకు నెఱింగించినట్టుల నన్ను
నారాజునకు నెఱిఁగించి కరుణ నాయందుఁ గావింపు
మారంగ ననవుడు నిషధదేశంబున కరిగి యాహంస
వీరసేనజునకు దానిగుణరూపవిభవముల్ సెప్పె. 21

వ. అంత. 22

చ. నలదమయంతు లిద్దఱు మనఃప్రభవానలబాధ్యమానలై
సలిపిరి దీర్ఘవాసరనిశల్ విలసన్నవనందనంబులన్
నలినదళంబులన్ మృదుమృణాళములన్ ఘనసారపాంసులన్
దలిరులశయ్యలన్ సలిలధారలఁ జందనచారుచర్చలన్. 23

వ. ఇట్లిద్దఱు నన్యోన్యరూపగుణశ్రవణసంజాతప్రీతులై యుండు
నంత నంతరంగకరణసంతతమనోజాతసంతాపవివర్ణవదన యైన
యా దమయంతిం జూచి భయసంభ్రమాక్రాంతహృదయ
లగుచు సఖీజనంబు లెల్ల నక్కోమలి వృత్తాంతం బంతయు
భీముని కెఱింగించి యి ట్లనిరి. 24

సీ. కలహంస పలికినపలుకులు గణియించు
వడి దానిపోయినవలన చూచుఁ
బలుకదు సఖులతో లలి తాంగి మిన్నక
యలయుచు నుండుఁ దా ననుదినంబు
చారువిభూషణాహారవిహారశ
య్యాసనభోగంబులందు విముఖ
యై రేయుఁబగలు నిద్రయు నెఱ్ఱు దెలుఁగక
దమయంతి నలుఁ డనుధరణినాథు

ఆ. నంద బుద్ధి నిలిపి కందర్పబాధిత
యగుచు నున్న యది ధరాధినాథ

ధరణీపతుల నొరుల నుఁగుణాఢ్యుల విన
నొల్ల దెంతవిభవయుక్తులైన. 25

వ. అవిన విని భీముం డేమి సేయుదు నెవ్విధంబున నమ్మహీపతి
నిటకు రావింప నగునో యని చింతించుచు సంప్రాప్తయౌవన
యైన కూఁతుం జూచి యప్పుడు. 26

క. ఆవైదర్భుఁడు నిఖిలధ
రావలయములోనఁ గలుగు రాజన్యుల నా
నావిషయాధీశ్వరులను
రావించెం దత్స్వయంవరవ్యాజమునన్. 27

క. మనుజేశ్వరు లెల్లను బో
రన దమయంతీస్వయంవరమునకు నొప్పఁ
జనుదెంచిరి సైన్యస్యం
దనఘట్టన నవనితలము తల్లడపడఁగన్. 28

వ. తత్సమయంబునఁ బర్వత నారదు లను పురాణమునులు
భూలోకం బెల్లం గ్రుమ్మరి యింద్రలోకంబునకుం బోయిన
నింద్రుండు వారిం బూజించి భూలోకంబునం గుశలవార్త
యడిగి యిది యెట్లు ధర్మపరిపాలనపరులై వీరులై రణని
హతులైన రాజు లక్షయలోకసుఖంబు లనుభవింప నతిథు
లై యిందుల కెంతకాలం బయ్యె రాని కారణం బేమి యనిన
నయ్యింద్రునకు నారదుం డిట్లనియె. 29

క. నరసిద్ధసాధ్యవిద్యా
ధరసురకన్యకలకంటె దమయంతియ సుం
దరి దానిస్వయంవర
మరుదై వర్తిల్లుచున్న యది యిప్డు మహిన్. 30

క. అందులకు ధరణిఁ గలనృప
నందనులెల్లను ముదంబునం బోయెడువే
డ్కం దమలోఁ గయ్యమ్ములు
గ్రందుగ లేకున్న వారు గడు నెయ్యమునన్. 31

వ. అనిన విని యింద్రుండును లోకపాలవరులును దదాలోకన
కౌతుకంబునం గనకరత్నరమ్యవిమానారూఢులై భూలోకం
బునకు వచ్చి దమయంతీస్వయంవరంబునకుం బోయెడువాని
నాదిత్యులలోన విష్ణుండునుంబోలెఁ దేజోధికుం డైనవాని
ననన్యసాధారణరూపవిభవంబున రెండవ మన్మథుండునుం
బోనివాని నలుం గని యంతరిక్షంబున విమానంబులు నిలిపి
భూతలంబునకు వచ్చి వాని కిట్లనిరి. 32

సీ. నిత్యసత్యవ్రత నిషధేశ నీవు మా
కమరంగ దూతవై యభిమతంబు
సేయుము నావుడుఁ జెచ్చెర నట్టుల
చేసెద మఱి నాకుఁ జెప్పుఁడీ మీర
లెవ్వార లేను మీ కిష్టంబుగా దూత
నై యేమి సేయుదు ననిన నతని
కమరేశ్వరుం డిట్టు లనియె నే నింద్రుండ
వీరు దిక్పాలురు విదితయశులు

ఆ. ధరణి నొప్పుచున్నదమయంతిసుస్వయం
వరముఁ జూచువేడ్క వచ్చియున్న
వార మీవు మమ్ము వారిజాక్షికి నెఱిం
గింపు నామధేయకీర్తనముల. 33

వ. అట్లైన నక్కోమలి మాయందుఁ దన వలచువాని వరియించు

ననిన నింద్రునకుఁ గృతాంజలి యయి నలుం డి ట్లనియె. 34

ఆ. ఎఱిఁగి యెఱిఁగి నన్ను నేకార్థసమవేతుఁ
బాడి యయ్యె యిట్టిపనికిఁ బనుప
ననిన నుత్సుకుండ వై యేల చేసెద
నంటి చేయకుండ నగునె నీకు. 35

ఆ. నిన్ను నిత్యసత్యనిరతుఁ గా నెఱిఁగి యి
క్కార్యమునకు వలను గలుగు టెఱిఁగి
పనుపవలసె దూతభావ మపేక్షించి
దేవహితము దీనిఁ దీర్పవలయు. 36

వ. ఆయుధీయసురక్షితం బైన రాజగృహం బెట్లు చొరనగు నని
శంకింపవలదు దమయంతీనివేశంబుఁ బ్రవేశించునపుడు నిన్నె
వ్వరు వారింప నోడుదురు అనిన శక్రువచనంబుల నశంకితుం
డై నలుం డొక్కరుండ విదర్భాపురంబునకుం బోయి దమ
యంతీగృహంబు సొచ్చి. 37

సీ. హంసచేఁ దనవినినంతకం టెను రూప
విభవాతిశయముల వెలయుదాని
సురకన్యకలయట్టిసురుచిరశతకన్య
కాళిచేఁ బరివృత యైనదాని
హృదయేశుఁ డైనత న్నిప్పుడు విను చున్కి
నలయ కాశ్వాసిత యైనదాని
దమయంతిఁ జూచి కందర్పశరావిద్ధుఁ
డయ్యె నలుం డంత నతనిఁ జూచి

ఆ. యితఁ డపూర్వమనుజుఁ డెం దుండి వచ్చెనో
యనుచు నదరిపడి లతాంగు లెల్ల

నాసనముల డిగ్గి యపుడు ప్రత్యుద్గత
లైరి మనములందు హర్ష మెసఁగ. 38

క. దమయంతి మనోభవనిభు
నమరేంద్రప్రతిము దినకరాభు సుధారు
క్షము వరుణసదృశు ధనదో
పము నశ్వసమాను నిషధపతిఁ జూచి నలున్. 39

క. వారిరుహనేత్ర మదన
ప్రేరిత యై లజ్జ యుడిగి భీతిల్లక బృం
దారకమూర్తికి రాజకు
మారున కిట్లనియె మందమందమృదూక్తిన్. 40

వ. నీవు మహానుభావుండ విందుల కేమికారణంబున నేకతంబ వచ్చితివి ఇది యత్యుగ్రశాసనుం డైన మదీయజనకుచేత సురక్షితం బగుట నెవ్వరికిం జొరనశక్యంబు దీని నెవ్వరు నెఱుంగకుండ నెవ్విధంబునం జొచ్చితి నాకు మనోవేదనా వివర్ధనుండ వైన నీ తెఱం గెఱింగింపు మనిన దానికి నలుం డి ట్లనియె. 41

ఆ. ఏను దేవదూత నింతి నలుం డను
వాఁడ నింద్రధనదవరుణయములు
నీస్వయంవరంబు నెమ్మితోఁ జూడంగ
నరుగుదెంచి నన్ను నబల మున్ను. 42

క. నీయొద్దకుఁ బుత్తెంచిరి
మాయం దొక్కరుని నిష్టమతి వరియింపఁ
దోయజముఖిఁ ప్రార్థింపుము
మాయందఱప్రియ మొనర్పుమా సంప్రీతిన్. 4

వ. అని పంచినఁ దత్ప్రీభావంబున నన్యులచేత నలక్షితుండ నై వచ్చితి. ఇంద్రాదులకుఁ బ్రియంబు సేయుము. అనిన నవనత వదన యై దమయంతి తొల్లి హంసచేత నలు విని వాని యంద బద్ధానురాగ యయి నవయుచున్న యది యప్పు డతని నెఱింగి తద్వచన శ్రవణదుఃఖాయమానమానస యగుచు నిట్లనియె. 44

తరువోజ. ఏ నేడ నింద్రాదు లేడ వారలకు
నెప్పుడు మ్రొక్కుదు నేను నీధనమ
భూనాథ నీగుణంబులు హంసచేతఁ
బొలుపుగా విని మనంబున నిల్పి యున్న
దాన భవన్నిమిత్తమున నట్లఖిల
ధారుణీనాథసార్థంబు రావింపఁ
గా నిప్డువలసె లోకఖ్యాతకీర్తి
కరుణించి పతిబుద్ధిఁ గావింపు మిందు. 45

వ. నీవు దీని కొడంబడనినాఁడు రజ్జువిషాగ్నిజలంబులం బ్రాణ పరిత్యాగంబు సేసికొందు ననిన దానికి నలుం డి ట్లనియె. 46

మత్తకోకిల. భూరిసత్త్వులు సర్వలోకవిభుల్ విభూతిసమృద్ధు లి
ద్ధోరుకీర్తులు నిన్నుఁ గోరుచు నున్న వా రమరోత్తముల్
వారిపాదరజంబుఁ బోలనివాని నన్ను మనుష్య సం
సారిఁ గోరఁగఁ జన్నె నీకుఁ బ్రసన్నులై సుర లుండఁగాన్.

క. దేవతల కప్రియంబులు
గావించి మనుష్యు లధమగతు లగుదు రిలన్
గావున వారికి నిష్టముఁ
గావింపుము నన్నుఁ బ్రీతిఁ గావుము తరుణీ. 48

వ. అనిన దమయంతి నయనాంతర్గళితబాష్పధారాకలితకపోల
యుగళ యగుచుం బెద్దయుం బ్రొద్దు చింతించి నీ యభిప్రా
యంబునకు నిరపాయం బైన యుపాయంబుఁ గంటిని.
ఇంద్రాదులు నా స్వయంవరంబునకు వచ్చెదరేని వారి సన్ని
ధిన నిన్ను వరియించెద. అట్లయిన నిర్దోషం బగును. అనిన
నలుండు లోకపాలురపాలికిం జని దమయంతి పలికినవిధంబుఁ
జెప్పె. అంతఁ బుణ్యతిథినక్షత్రముహూర్తంబున దమయంతీ
స్వయంవరంబు ప్రవర్తిల్లిన. 49

ఆ. నలున కాని నలినదళనేత్ర వరియింప
దట్టి చూత మనుచు నమరవరులు
నలువురును గడంగి నలరూపముల వచ్చి
రా స్వయంవరమున కతిముదమున. 50

వ. అంత. 51

సీ. దమయంతి సితపుష్పదామాభిశోభిత
హస్తయై చనుదెంచి యంబుజాక్షి
యమ్మహోత్సవదర్శనాగతరాజన్య
నివహంబు వీక్షించి నెమ్మితోడ
నలువురు వేల్పులు నలుఁదొట్టి యప్పుడే
కాకారులై యున్న నందు నలుని
నేర్పరింపఁగ నేర కింద్రాదులను నలు
నెఱుఁగునుపాయ మిం కెద్దియొక్కొ.

ఆ. యనుచు సంశయాకులాత్మయై సురలార
నలు నెఱుంగువిధము నాకుఁ జేయుఁ

డాత్మరూపధరుల రగుఁ డని పరిదేవ
నంబు సేసెఁ దనమనంబులోన. 52

వ. దేవతలు దానిపరిదేవనంబు విని కరుణించి యనిమిషలోచనంబులు నస్వేదగాత్రంబులు నొప్ప నవనీతలంబు ముట్టక యాసన్నులై నిలిచిరి. అంత లోకపాలురు భూలోకంబునం గలరాజలోకంబు లాలోకించుచుండఁ బుణ్యశ్లోకుం డయిన నలు ధర్మవిధానంబున వరియించి దమయంతి తదీయస్కంధంబున సుగంధికుసుమదామకంబు వెట్టిన. 53

క. దేవతలసాధువాదము
తో విప్రాశీరవంబుతో బహుతూర్యా
రావంబులు చెలఁగెను బా
రావారరవంబుఁబోలె ననివార్యం బై. 54

వ. ఇట్లపూర్వస్వయంవరలబ్ధ యయిన దమయంతి నత్యంతవిలాసంబుతో వివాహం బైన యానలునకు మెచ్చి యింద్రుండు వానియజ్ఞంబులయందు నిజరూపంబుతో హావిర్భాగంబుఁ గొనను నగ్నియు వరుణుండును వాని వలచినచోటన యనలోదకంబు లుత్పాదింపను ధర్ముండు వాని చిత్తంబు ధర్మువునంద వర్తిల్లను ధనదుండు ధనసంచయంబు లక్షయంబు లగునట్లుగా వరంబు లిచ్చి దేవలోకంబున కరుగువా రెదుర ద్వాపరంబుతో వచ్చుకలిం గని శక్రుం డిది యేమి యెందులకుం బోయెద వని యడిగిన నయ్యింద్రునకుఁ గలి యి ట్లనియె. 55

తే. ఆవనిలో దమయంతీస్వయంవరంబు
విస్తరిల్లుట విని కడువేడ్కతోడ

నేను దమయంతిచే వరియింపఁబడుదు-
నని తదర్థమై యరిగెద నాసఁజేసి. 56

వ. అనిన నందఱు నగి నీ వందుల కేల పోయెదు ముందఱ నిర్వృత్తం బయ్యె నక్కోమలి యొరుల నెవ్వరి మెచ్చక నలుం డనువాని వరించె ననినం గలి కరం బలిగి యన్నలునకు దమయంతికిని రాజ్యపరిత్యాగంబును బరస్పరవియోగక్లేశంబును జేసెద నని నిశ్చయించి వాని నక్షరతుంగా నెఱింగి యక్షంబులఁ జొచ్చియుండ ద్వాపరంబుం బనిచి నలుండు సేయుచున్న యశ్వమేధాదికానేకభూరిదక్షిణమహాక్రతువులయు, జపహోమదానాది వివిధపుణ్యకర్మంబులయుఁ గారణంబునం జొర నవసరంబు గానక యంతరం బన్వేషించుచుం బెద్దకాలం బుండి యొక్కనాఁ డతం డశుచి యై మఱచి సంధ్యోపాసనంబుఁ జేసిన నుపలబ్ధావసరుం డయి కలి నలునందుఁ బ్రవేశించి పుష్కరుం డనువానిపాలికిం బోయి త న్నెఱింగించి నీవు నలునితో జూదం బాడి వాని రాజ్యంబు సర్వంబును నోడిచికొ మ్మని చెప్పి తాను వానికి విప్రవేషంబున సహాయుం డై యక్షంబులు గొని పుష్కరునితో నొక్కటఁ జని నలుం గాంచి నీవు మా రాజుతో జూదం బాడు మనిన. 57

క. ద్యూతార్థము తత్కృతవా
హ్వానతుఁడ నై జూద మాడ కుండుట ధర్మా
పేతం బని యభిముఖుఁ డయి
యాతనితో నలుఁడు జూద మాడఁ గడంగెన్. 58

క. కలధనము లెల్ల నోడ్డుచు
నలయక జూదమున విజితుఁ డగుచుండె నిజా
ప్తులు వారించిన నుడుగక
నలుఁడు గలిప్రేరణంబునను హతమతి యై. 59

వ. ఇట్లనేకమాసంబులు దుర్వ్యసనాసక్తుం డై యన్నలుండు
వివిధవస్తువాహననివహంబు లోడ్డి పుష్కరున కోటువడం
బోయిన నెఱింగి పౌరబ్రాహ్మణప్రధానులు దమయంతీ
పురస్కృతు లై వచ్చి వారించి కలిసమావేశపరవశుం డయిన
యన్నలుచేతఁ బ్రతిహతు లయి పలుక కుండిరి. అంత దమ
యంతి చింతాక్రాంతచిత్త యై. 60

ఆ. ఎంత యోటువడిన నంతియ జూదంబు
నందుఁ దగులుఁ జలము నతిశయిల్లు
నేమి సేయుదాన నిది యొగ్గునకు మూల
మని లతాంగి దుఃఖితాత్మ యగుచు. 61

సీ. అశ్వము ల్పుష్కరునందు వశ్యంబు లై
యునికియు నలునియం దోండువిధము
లగుటయు నెఱిఁగి నిజాధీశ్వరున కప
జయమ కా లక్షించి సరసిజాక్షి
భర్తయనుజ్ఞ మున్ బడసి వార్ష్ణేయుఁ డన్
సారథిఁ బిలిచి యాస్యందనమున
నింద్రసేనుం డను నిక్కుమారకు నింద్ర
సేన యన్గూఁతుఁ జెచ్చెరన తోడు

ఆ. కొని విదర్భ కరిగి కుఱుకొని మద్బంధు
జనులయొద్దఁ బెట్టి సరగ రమ్ము

టించుఁ బంచి పుచ్చె నాప్తపురోహిత
మంత్రిబాంధవాభిమతముఁ బొంది. 62

క. నలుఁడును ధరణీరాజ్యము
దలఁగఁగ సర్వంబు నపహృతం బైనఁ గడుఁ
దలరి దమయంతిఁ దోడ్కొని
వెలువడియె నశేషరాజ్యవిభవచ్యుతుఁ డై. 63

తే. పురము వెలి మూఁడహోరాత్రములు వసించి
యున్న నలుపాలి కెవ్వరు నోడి రరుగ
జనవిభుం డైన పుష్కరుశాసనమునఁ
గలికృతద్యూతవిద్వేషకారణమున. 64

వ. ఇట్లు సర్వజనసత్కారాస్పదుం డయ్యును నలుండు విధివశంబున నెవ్వరివలన సత్కారంబు గానక జలంబు లాహారంబుగాఁ దత్పురసమీపంబున దమయంతీద్వితీయుం డై యుండి బుభుక్షాపీడ సహింప నోపక హిరణ్యపక్షంబులతోఁ దన ముందటఁ దిరుగుచున్న పక్షులం గని యవి భక్ష్యంబు లగు నని యప్పక్షులం బట్టికొన సమకట్టి తనకట్టినపుట్టంబు వానిపై వైచిన నవి పుట్టంబుతోన గగనంబున కెగసి నగుచు విగతవస్త్రుం డయిన నలున కిట్లనియె. 65

తే. నీధనంబును రాజ్యంబు నికృతిఁ గొన్న
యక్షముల మేము నీవస్త్ర మపహరింపఁ
బక్షిరూపుల మై వచ్చి పార్థివేంద్ర
యపహరించితి మని చెప్పి యరిగెఁ జదల. 66

వ. నలుండును వానిం జూచి విస్మయం బంది యీయక్షంబుల దోషంబునం గాకేమి నాకిట్టిదయ్యె ననుచు దమయంతి కట్టిన

పుట్టంబు చెఱంగు కట్టికొనియె. అట్టిరువురు నేకవస్త్రులై యొండొరుల మొగంబులు చూచి దుఃఖించుచుండ నలుండు దమయంతి కిట్లనియె. 67

క. ఇది దక్షిణాపథంబున
కిదియు విదర్భాపురమున కిది కోసల కిం
దిది యుజ్జయినికిఁ దెరువులు
మది నిన్నిటిలోన నరుగ మన కెద్ది యగున్. 68

క. అడవులలో నాతోఁ గడు
నిడుమలు వడనోప వరుగు మిందుముఖి యి
ప్పుడు నీ బంధుజనంబుల
కడ కనవుడుఁ దరుణి శోకగద్గద యగుచున్. 69

ఆ. అతని కిట్టు లనియె నవనీశ నీవును
నేనుఁ జని విదర్భ నిష్టలీల
నుండుదము మృగాకులోగ్ర వనంబుల
కరుగ నేల యిడుమ లంద నేల. 70

వ. అనిన విని నలుం డవనతాననుం డయి నీచెప్పినట్ల విదర్భే శ్వరురాజ్యంబును మన రాజ్యంబ. ఏను దొల్లి యధికైశ్వర్య యుతుండ నై యందులకుం బోయి బంధుజనులకు యానందంబు సేసి యిప్పు డిట్టిదంబున సర్వహీనుండ యెట్లు పోవ నేర్తు. అనిన దమయంతి యి ట్లనియె.

తే. అఖిలదుఃఖరోగార్తున కౌషధంబు
సురుచిరంబుగ భార్యయ చూవె యెందు,
నొనర భార్యాసమేతుఁ డై యున్నవాని
కెంత లావదలయ్యును నెలుకపడవు. 72

పుట్టంబు చెఱంగు కట్టికొనియె. అట్లిరువురు నేకవస్త్రులై యొండొరుల మొగంబులు చూచి దుఃఖించుచుండ నలుండు దమయంతి కి ట్లనియె. 67

క. ఇది దక్షిణాపథంబున
కిదియు విదర్భాపురమున కిది కోసల కిం
దిది యుజ్జయినికిఁ దెరువులు
మది నిన్నిటిలోన నరుగ మన కెద్ది యగున్. 68

క. అడవులలో నాతోఁ గడు
నిడుమలు పడనోప వరుగు మిందుముఖి యి
ప్పుడు నీ బంధుజనంబుల
కడ కనవ్రుడఁ బరుణి శోకగద్గద యగుచున్. 69

ఆ. అతని కిట్లు లనియె నవనీశ నీవును
నేనుఁ జని విదర్భ నిష్టలీల
నుండుదము మృగాకులోగ్ర వనంబుల
కరుగ నేల యిడుమ లంద నేల. 70

వ. అనిన విని నలుం డవనతాననుం డయి నీచెప్పినట్ల విదర్భే శ్వరు రాజ్యంబును మన రాజ్యంబ. ఏను దొల్లి యధికైశ్వర్య యుతుండ నై యందులకుం బోయి బంధుజనులకు హృద యానందంబు సేసి యిప్పు డివ్విధంబున సర్వహీనుండ నై యెట్లు పోవ నేర్తు. అనిన దమయంతి యి ట్లనియె. 71

తే. అఖిలదుఃఖరోగార్తున కౌషధంబు
సురుచిరంబుగ భార్యయ చూవె యెందు,
నొనర భార్యాసమేతుఁ డై యున్న వాని
కెంత లాపదలయ్యును గెలుకపడవు. 72

క. అలయు నెడ డయ్యు నెడ నాఁ
కలియుఁ దృషయు నైనయెడలఁ గనుఁగొని ధరణీ
తలనాథ పురుషునకు ని
మ్ముల భార్యయ పాచుఁ జిత్తమున దుఃఖంబుల్. 73

వ. కావున నిది మదధీనజీవిత యనియు అనువ్రత యనియు అనుకంపనీయ యనియు నన్ను విడువక నా యనుగమనంబునకు ననుమతుండవు కమ్ము. అనిన నట్లు చేయుదు. ప్రాణసమాన వయిన నిన్నేల విడుతు? ఓడకుండుము. అని నలుండు దమయంతి నాశ్వాసించుచు నొక్కటఁ జనిచని విజనంబైన విపినంబుల నొక్క సభఁ గని యందు విశ్రమించి పరుషధూళిధూసరస్థలంబున శయనించి మార్గశ్రమనిమీలితనయనుం డయి దుఃఖంబునఁ గన్ను మొగుడ కున్న లేచి తన పాదంబులయంతికంబున నతిక్లేశపరవశ యయి నిద్రవోయెడు దమయంతిం జూచి. 74

సీ. ధరణిరాజ్యంబుతో ధనమెల్లఁ బరులచే
నపహృతం బగుటయు నాప్తమిత్ర
బంధుజనంబులుఁ బ్రకృతిజనంబులు
విడుచుటయును మహావిపినభూమిఁ
బత్నితోఁ దనపరిభ్రమియించుటయు నప్డు
దలఁచి శోకించి యిత్తరుణి దొల్లి
మృదుశయనంబున మెలఁతలు మెలపుతో
నడుగు లొత్తఁగ నిద్ర యనుభవించుఁ

ఆ. గోమలాంగి యిపుడు గుఱుకొని పాంసుల
స్థలమునందు నిద్రఁ దగిలినదియుఁ

బంకజాక్షి నాకు భార్య యై యింత దుః
ఖంబుఁ బొందె దైవఘటనఁ జేసి. 75

వ. ఏను దీని దుఃఖంబుఁ జూడనోప నెటకేనియుం బోయెద నిది
నన్నుం గానక తన బంధులయొద్దకుం బోయి దుఃఖపడకుండు.
అని విచారించి పోవ సమకట్టి యక్కోమలి మేలుకొనకుండ
మెల్లన దానివస్త్రంబునం దర్ధంబు చించి తనకుం బరిధానంబు
సేసికొని వెలువడి కొండొక నేల పోయి దమయంతియందు
ఘనం బైన తన నెయ్యం బను తీఁగం ద్రెంపనేరక క్రమ్మఱ
నచ్చోటికి వచ్చి. 76

చ. కలి దమయంతిఁ బాప సమకట్టు సతిం బతివాయ నోపఁ డా
లలనను దీర్ఘసౌహృదబలంబున నిట్టులు రెంటఁ జేసి య
న్నలుఁడు విమోహరజ్జులఁ బెనంగి గతాగతకారి యైన ను
య్యెలయునుబోలె నూఱడక యెంతయుఁ బ్రొద్దు వినిశ్చి
[తాత్ముఁడై.

తే. బాల నొక్కర్తు నిక్కానపాలు సేసి
నిష్ఠురుండ నై యే నెట్లు నేర్తుఁ బోవ
ననక కలిచేత నాకృష్టుఁ డైన నలుఁడు
విగతకరుణుఁ డై దమయంతి విడిచి చనియె. 78

వ. అంత దమయంతి మేలుకని తన పతిం గానక తన వస్త్రార్ధని
కర్తనంబునుం జూచి లేచి నలుగడలుం బరికించి భయశోక
వ్యాకులచిత్త యై. 79

సీ. హా మహారాజ మహామహీరక్షణ
దక్షదక్షిణబాహుదండ దండి
తారాతి నిషధరాజాగ్రణి న న్నిట్లు
నీతదయుండ వై విడిచి పోవఁ

దగునె నీ వెన్నఁడు ధర్మువు దప్పని
వాఁడవు సూనృతవ్రతరతుండ
వోడకు మని నన్ను నూఱడఁ బలికిన
పలు కిప్డు మఱవంగఁ బాడి యయ్యె
ఆ. పొదలలోన డాఁగి పొడసూప కి ట్లేల
యున్నవాఁడ విట్టి యుగ్రభావ
మేల నీకు నయ్యె నెటఁ బోదు ని న్నెట్లు
గాంతు నింక నుగ్రకాననమున. 80

క. వగవఁగ సాంగోపాంగము
లగు నాలుగు వేదములయు నధ్యయనము పో
ల్పఁగ నొకసత్యముతో నెన
యగునే యెవ్వియును బోల వఁట సత్యంబునన్. 81

వ. ప్రాణసమాన వైన నిన్నవశ్యంబు విడువ నని పలికితి సత్య
ప్రతిపాలనంబు సేయుము అని ప్రలాపించుచుం దన యేకా
కిత్వంబునకు నబలభావంబునకుఁ బ్రతిపదన్యాసజాయమాన
కంటక మృగ పన్నగభయంబునకు వగవక నిజనాథు నసహా
యత్వంబునకు దుస్సహ క్షుత్పిపాసాశ్రమాకులత్వంబునకు
వగచుచు. 82

క. అలయుచుఁ బులుఁగులయెలుఁగుల
కులుకుచు నుగ్రాతపమున కోపక వృక్షం
బులనీడల నిలుచుచు నెలుఁ
గులఁ బులులం జూచి భయముఁ గొని వగ వగచున్. 83

క. ఏచినపొదల బడల్పడఁ
ద్రోచుచు ముండ్లకును నల్లఁ దొలఁగుచు దిక్కుల్

సూచుచుఁ దొడరుచుఁ ద్రెళ్లుచు
లేచుచు లలితాంగి సంచలించుచు నరిగెన్. 84

వ. ఇట్లరుగుచున్న దమయంతి యంతికన్యస్తచరణ యయిన దాని నాహారార్థియై యొక్క పన్నగంబు పట్టికొనిన నక్కోమలి మొదల నేరక. 85

ఆ. ఇంకనైన నన్ను నేల యాలింపవు
నాకు శరణ మగుము నాథ యనుచు
నఱచుచున్న దానియాక్రందనధ్వని
వినుచు నొక్కయెఱుకు వేగ వచ్చి. 86

వ. తన పట్టినసురియ నప్పెనుఁబామువదనంబు వ్రయ్యం దఱిగిన రాహుముక్త యయిన చంద్రరేఖయుంబోలె నజగర ముఖంబువలన వెలువడిన యా దమయంతి నాశ్వాసించి తత్సమీపసరోవరస్నాతను వన్యస్వాదుఫలాహారనుగాఁ జేసి సేద దీర్చి నీ వెవ్వరిదానవు ఏకతంబ యివ్వనంబున కేల వచ్చి తని యడిగి మృదుభాషిణి యైన యమ్మగువవలన నంత వృత్తాంతంబు నెఱింగి. 87

కవిరాజవిరాజితము. రజనికరానన మేచకకుంతల
రాజిత రాజసుతన్ విలస
ద్గజపతిగామినిఁ జందనగంధిఁ బ్ర
కాశితకాంతిసమన్వితఁ బం
కజదళలోచనఁ జూచి కిరాతుఁడు
కామనిశాతశరాహతుఁ డై

సూచుచుఁ వోడరుచుఁ డ్రెళ్లుచు
లేచుచు లలితాంగి సంచలించుచు నరిగెన్. 84

వ. ఇ ట్లరుగుచున్న దమయంతి యంతికన్య స్తచరణ యయిన దాని నాహారార్థి యై యొక్క పన్నగంబు పట్టికొనిన నక్కో మలి మెదలనేరక. 85

ఆ. ఇంకనైన నన్ను నేల యాలింపవు
నాకు శరణ మగుము నాథ యనుచు
నఱచుచున్న దానియాక్రందనధ్వని
వినుచు నొక్కయెఱుకు వేగ వచ్చి. 86

వ. తన పట్టినసురియ నప్పెనుఁబాముపదనంబు వ్రయ్యం దఱిగిన రాహుముక్త యయిన చంద్రరేఖయుంబోలె నజగర ముఖంబువలన వెలువడిన యా దమయంతి నాశ్వాసించి తత్సమీపసరోవరస్నాతను వన్యస్వాదుఫలాహారనుగాఁ జేసి సేద దీర్చి నీ వెవ్వరిదానవు వికతంబ యివ్వనంబున కేల వచ్చి తని యడిగి మృదుభాషిణి యైన యమ్మగువవలన నంత వృత్తాంతంబు నెఱింగి. 87

కవిరాజవిరాజితము. రజనికరానన మేచకకుంతల
రాజిత రాజసుతన్ విలస
ద్గజపతిగామినిఁ జందనగంధిఁ బ్ర
కాశితకాంతిసమన్వితఁ బం
కజదళలోచనఁ జూచి కిరాతుఁడు
కామనిశాతశరాహతుఁ డై
నిజహృదయం బెఱిఁగించె లతాంగి క
నింద్యచరిత్రకు వేడుకతోన్. 88

ఆ. అగ్నిశిఖయుఁబోలె నంటను డాయను
జూడరాని యట్టి శుభచరిత్ర
నెఱుకలేని కఱకుటెఱుకు కవేక్షించెఁ గా
దనక తనకు నాయు వల్పమైన. 89

వ. దమయంతియు వాని నలిగి చూచి యేను బతివ్రత నైతి
నేని యి ద్దురాత్ముం డైన కిరాతుండు మృతుం డయ్యెడు
మని శాపం బిచ్చిన వాఁ డప్పుడ యగ్నిదగ్ధం బయిన వృక్షం
బునుం బోలె విగతజీవుం డయి పడియె. అట్లు పరమపతి
వ్రతాత్వ ప్రభావంబున. 90

క. బాలహృదయమునన్నృపశా,ర్దూలునిజాధీశునిలిపిదః ష్టోరగ శా
ర్దూలక్రూరమృగావళి,కోలినభయమందకరిగెనుగ్రాటవిలోన్. 92

వ. మఱియు.

సీ. సహకార మత్ప్రియసహకారుఁ బున్నాగ
పున్నాగుఁ దిలక భూభువనతిలకుఁ
జందన బుధహారిచందనుఁ బుష్పితా
శోక సుహృజ్జనశోకదమను
వకుళకులైకదీపకు విభీతక భయ
భీతార్తిహారు నలుఁ బ్రీతితోడఁ
గానరే కానరే కాన లోకోత్తరు
నని మ్రాని మ్రానికి నరిగి యరిగి

ఆ. యడుగు నడుగు లెండవడిఁ బురపురఁ బొక్క
నిర్ఝరాంతరముల నిలుచుఁ బొలుచుఁ
దరులగిరులయెడ నురుగుహాగృహములఁ
దొంగి తొంగి చూచుఁ దోయజాక్షి. 93

వ. ఇట్లు దమయంతి నిజనాథు నన్వేషించుచు భీషణారణ్యం
బునం దిరుగునది ముందట. 94

మత్తకోకిల. వారిభక్షులు పర్ణభక్షులు వాయుభక్షులు శాకనీ
వారభక్షులు వృక్షమూలనివాససక్తులు నై తపం
బారఁ జేయుమహామునీంద్రులయాశ్రమం బెడఁగాంచె నం
భోరుహాక్షి పురాసమార్జిత పుణ్యకర్మఫలంబునన్. 95

వ. ఇట్లు మృగ వ్యాళ తస్కర కిరాత పర్వత నిరంతరం బయిన
కాంతారంబునం బుణ్యనదీతీరంబునందు నొక్క మునిపల్లె
యందు వసిష్ఠ వామదేవ వాలఖిల్య భృగు నారద సదృశు
లైన మహామునులం గని నమస్కరించి యున్న నమ్మునులు
దమయంతిం జూచి యచ్చెరువడి యవ్వా నీ వెవ్వరిదానవు?
ఇవ్వనదేవతవే? దేవభామినివే? దివ్యం బైన యీ తేజం
బుతో నేల క్రుమ్మరెదవు? అనిన వారలకు దమయంతి
యి ట్లనియె. 96

క. వినుఁ డేఁ బుణ్యశ్లోకుం
డనఁగఁ సదాయజ్ఞనిరతుఁ డనఁగ ధరిత్రిన్
దనరిన నలుభార్యను స
జ్జననుత దమయంతి యనఁగఁ జాలినదానన్. 97

వ. విధికృతంబున నన్నుం బాసి హృదయేశ్వరుం డెట కేనియుం
బోయినఁ దదన్వేషణాసక్తచిత్త నై విపినపరిభ్రమణంబు
సేసెద ఇత్తపోవనంబు వచ్చి నలుండు భవత్పాదాభివందన
కృతార్థుం డయి యెక్కడకుం బోయె? అతని పోయిన
వల నెఱుంగుదురేని యానతిండు. కొన్ని దినంబులలోనఁ

దర్శనంబు సంభవిల్లనిన్నాఁడు దేహంబు విడుతును. అని
యేడ్చుచున్నదానిం జూచి కరుణించి మును లిట్లనిరి. 98

క. వనజాయతాక్షి కతిపయ
దినములఁ జూడంగఁ గాంతు దివిరి నలుని భూ
జననుతు నెప్పటియట్టుల
తనపురమున రాజ్యలీలఁ దనరెడువానిన్. 99

వ. మేము తపోదృష్టిం జూచితిమి దుఃఖింపకుండుము. అని తాప
సులు తమ యగ్నిహోత్రంబులతో నపార ఫల పుష్ప తరు
నదీ రమ్యతపోవనంబులతోఁ దా రందఱు నదృశ్యులైనం
జూచి దమయంతి యిది కలయో నిక్కువంబో యని
విస్మయం బందుచుం జని ముందట నొక్క చనుపఁ గని దానిం
జూచునప్పు డందలి జనంబులు. 100

సీ. పాంసుజాలంబు పైఁ బ్రాకినఁ గరము రూ
క్షము లగు నూర్ధ్వాలకములదాని
నతిమలినం బైన యర్ధవస్త్రంబున
నావృతం బగు దేహయష్టిదాని
నాఁకలి తృష నిద్ర యనువాని నెఱుఁగక
యున్మాదినియుఁ బోలె నున్నదాని
దమయంతిఁ జూచి కొందఱు పిశాచం బని
పఱచిరి కొందఱు భయముఁ బొంది

ఆ. రందుఁ గొంద ఱధికహాసంబు సేసిరి
యడవి నేమి రోసె దనిరి కొంద
ఱవ్వ నీవు వేల్పవో యని కొందఱు
మొగిన కేలు మొగిచి మ్రొక్కి రంత. 101

వ. దమయంతియు సార్థవాహులం జూచి యిమ్మహాగహనం బున నిట్టి జనసంకులం బైన సార్థంబు గానంబడియె నెట్టి పుణ్యంబో యనుచు వారల కి ట్లనియె. 102

క. ఏను నలుభార్యఁ బుణ్యవి
హీనతఁ బతిఁ బాసి నవసి యేకాంతమ యీ
కానలఁ బరిభ్రమించెదఁ
గానరె మీ రమరసదృశుఁ గరుణాత్ము నలున్. 103

వ. అనిన దమయంతి కాసార్థవాహాధ్యక్షుండు శుచి యనువాఁ డి ట్లనియె. 104

క. నలుఁ గాన మివ్వనంబునఁ
గల వెప్పుడుఁ గాంతు ముగ్రకరులను సింహం
బుల ఋక్షంబుల నిది మ
ర్త్యుల కవిషయ మాతపంబు దూరదు దీనన్. 105

వ. అనిన నిచ్చనుప యెటఁ బోయెదు నని యడిగిన నిది చేది పతియైన సుబాహుపురంబునకుం బోయెదు నని చెప్పిన నట్లేని యేను మీతోడ వచ్చెద నని పరమపతివ్రత పతి దర్శన లాలసయై మునుల పలుకులు దలంచుచు సార్థవాహ సమూహంబుతోడ నరిగిన. 106

క. కడు నెండ యెక్కునంతకు
నుడుగక యచ్చనుప నడచి యుగ్రాటవిలో
విడిసె బహుశీతజలముల
బెడఁ గగు నొకచెఱువునొద్దఁ బెద్దయు డప్పిన్. 107

వ. అంత. 108

సీ. అర్ధరాత్రమునప్పు డందుల కేతెంచె
గజయూథములు జలకాంక్షఁ జేసి
యంబుధివిమలజలంబు లాస్వాదింపఁ
జనుదెంచు జలధరసమితియట్లు
చనుపలో నిద్రావసక్తు లై యున్నవా
రున్నతద్విపములయుగ్రపాద
హతిఁ జేసి మర్దితు లైరి కొందఱు దంత
హతిఁ జేసి భిన్నాంగు లైరి కొంద
ఆ. ఱఱచి ప్రాణభీతిఁ బఱచి మహీజంబు
లెక్కి రందుఁ గొంద ఱుక్కడంగి
చనుప యిట్టిపాటఁ జెనుపడి యవినీతు
సిరియపోలె నడఁగి విరిసి చెడియె. 109

వ. అట్టి సంక్షోభంబున మరణంబునకుఁ దప్పి దయమంతి యాత్మ
గతంబున. 110

ఆ. జీవితార్థు లైన జీవుల సుఖసుప్తు
లైనవారిఁ జంపె నఱవ నఱవ
మరణకాంక్ష నున్న మగువఁ జంపఁగ నను
మఱచె విధి కరంబు మందబుద్ధి. 111

సీ. ఇచ్చున్నతోఁ జని యిష్వనక్లేశంబుఁ
దలఁగుదు నని బుద్ధిఁ దలఁచి యున్న
నురుతర సార్థపయోరాశిహస్తియూ
థాగస్త్యుచేఁ బీత మయ్యె నదియుఁ
దొలుమేనఁ జేసిన దుష్కృతశక్తియో
వగవంగ నాస్వయంవరమునాఁడు

సురవరు లర్థులై చూచుచు నుండంగ
నలు వరియించిననాఁటియొగ్గుఁ
ఆ. దలఁచి యిట్టి యాపదలు సేసిరో వేల్పు
లమరకోపమునన యయ్యె నాకు
నీవియోగదుఃఖ మింకేమి సేయుదు
ననుచు వగచుచుండె నంబుజాక్షి. 112

వ. ఇట్లు దుఃఖించుచు దమయంతి ప్రభాతంబైన హతశేషు
లయినవారలతో ననవరతప్రయాణంబులం జేదిపతిపురంబు
సొచ్చి జనసంకులం బయిన రాజమార్గంబుఁ దఱియ వచ్చు
చున్నదాని దినకరప్రభాపటలధూసరంబయిన దివాతనచంద్ర
రేఖయుంబోలె దీప్తివిహీన యై డస్సియు రమ్యాకృతి యైన
దానిం బ్రాసాదతలగత యైన రాజమాత యాదమయంతిని
దవ్వులం గని తన దాదికి ట్లనియె. 113

తే. జీర్ణ మై కడుమాసినచీరఁ గట్టి
ధూళిధూసరాలకములు దూలుచుండ
నబల యున్మత్తవేషిణి యైన లచ్చి
కరణి నిటు వచ్చుచున్నది కంటె దాని. 114

వ. ఆక్రోమలియందు నా కతిస్నేహంబైన యది దానిం
దోడ్కొని రమ్మనిన నదియు దమయంతిం దోడ్కొని రాజ
మాతయొద్దకుం జనిన రాజమాతయు దానిం జూచి నీ
వెవ్వరిదానవు ఇట్లేల దుఃఖావేశవివశవయి యున్నదానవు
చెప్పు మనిన దమయంతి యి ట్లనియె. 115

మధ్యాక్కర. జితవైరి మత్పతి జూదమాడి నిర్జితుఁడయి చనినఁ
బతితోడ నీడయుఁబోలె నేనును బాయక యరిగి

యతిబుభుక్షాతురుం డై నపతిచేత నవ్వ డై వాను
మతిఁజేసి వంచిత నైతి నొక్కచో మఱచి నిద్రించి. 116

వ. అంత నుండియు నమ్మహానుభావు నేకవస్త్ర నతిమనోహర నన్వేషించుచు సైరంధ్రీవ్రతంబుఁ జేకొని వియోగానలం బునం గంది కందమూలఫలంబుల యాహారంబుగాఁ బ్రొద్దు వడినచోట నివాసంబుగా మృగంబుల సహాయంబుగా వనం బునం బరిభ్రమించెద ననిబాష్పజలంబుల నురస్థ్సలపరాగంబు పంకంబు సేయుచుఁ బలుక కున్న నాదమయంతికి రాజమాత యి ట్లనియె. 117

క. నీ వుండుము నాకడ నిం,దీవరదళనేత్ర నీపతిని రోయఁగ భూ
దేవోత్తములం బనిచెద,నావుడు నిట్లనియెభీమనందననెమ్మిన్.

వ. ఏను సైరంధ్రీవ్రతంబు చేకొనియుండెద ఉచ్ఛిష్టంబు భుజి యింపను పదధావనంబు సేయను. పరపురుషులతోఁ బలుక నోప పతి నన్వేషించుబొంకు నరిగెడు బ్రాహ్మణులతోఁ బలు కుదు. అ ట్లయిన నీయొద్ద నుండుదు. ఒండువిధంబైన నుండ నేర ననిన రాజమాత సంతసిల్లి నీ కిష్టం బైనవిధంబున నాయొద్ద నుండుము. అని దాని నతిగౌరవంబునం జేకొని యుండఁ దన కూఁతు సునంద యనుదాని సమర్పించిన. 119

క. అలయకపుణ్యవ్రతములు
సలుపుచు సైరంధ్రి యనఁగఁ జై ద్యేశుపురి
న్నలుదేవి యుండె నెదఁ బతిఁ
దలఁచుచు దుస్సహవియోగతాపార్దిత యై. 120

వ. అట నలుండు దమయంతిం బాసి దారుణారణ్యంబులో నరుగువాఁడు ముందట. 121

చ. అవిరళవిస్ఫులింగనివహంబుల నభ్రపథంబు నంటుచుం
దవదహనం బుదగ్రతరదాహము సేయుచునున్నఁ జూచిమా
నవపతి దానియంతరమున న్వినియె న్నరనాథ నన్ను గా
రవమున వేగ కావ నిట ర మ్మనునార్తమహానినాదమున్.

క. విని శంకింపక చెచ్చెర
ననఘుం డత్యుగ్రతరదవానలమధ్యం
బున కరిగి కనియె దీనా
ననుఁ గుండలితాంగు నొక్కనాగకుమారున్. 123

వ. అన్నాగకుమారుండును నలునకుం గృతాంజలియై యేను
గర్కోటకుం డనువాఁడ గర్వవశంబున నొక్క బ్రహ్మఋషి
నుల్లంఘించి తచ్ఛాపంబున నెక్కడం గదలనేర కున్నవాఁడ.

క. నాలుగు దెసలను దావ
జ్వాలావళి గవిసె మండి చా నోప మహీ
పాలక న న్నొకసరసీ
కూలముఁ జేరంగ నెత్తికొనిపొమ్ము దయన్. 125

వ. నన్ను రక్షించిన నీకుం బ్రియంబు సేయనోపుదు ననిన వాని
నెత్తికొనిపోవం జాలుకనై యంగుష్ఠమాత్రశరీరుం డై యున్న
నెత్తికొని నలుం డతిత్వరితగతి నరిగి దావవర్జితంబై యొక్క
సరోవరసమీపంబున విడువంబోయిన నింకను బదియడుగు
లరుగుము నీకు శ్రేయఃప్రాప్తిఁ జేసెద ననిన నడుగు లెన్ని
కొనుచుం బోయి పదియవయడుగున నప్పాముచేత దష్టుండై
తన రూపంబు విడిచి వికృతరూపంబుతో నున్న యన్నలునకుఁ
గర్కోటకుం డాత్మరూపంబుఁ జూపి యి ట్లనియె. అయ్యా
నీవు నాచేత విషపీడితుండ నైతి నని దుఃఖింప వలదు

ని న్నొరు లెజెంగిన నెగ్గగుంగావున వికృతశరీరుం జేసితి. ఎంత కాలంబు నీశరీరంబున నావిషం బుండు నంతకాలంబును నీకు విషోరగరాక్షస పిశాచ శత్రునివహంబువలని భయంబు లేదు. సర్వసంగ్రామజయంబును భార్యాసంగమంబును నెప్పటియట్ల రాజ్యవిభవంబు నగు నీ కెప్పుడేని నిజరూపంబునేకోన నిష్టం బగు నప్పుడ నన్నుఁ దలంపుము. ఈవస్త్రంబు నీయొద్దకు వచ్చు. దీని ధరియంచుడు నిజరూపప్రాప్తి యగు నని వరం బిచ్చి వెండియు ని ట్లనియె. 126

మధ్యాక్కర.

ఇలఁ బ్రసిద్ధుండు ఋతుపర్ణుఁ డనెడుమహీశుఁ డిక్ష్వాకు
కులజుండు నీకు నేస్తుఁ డగు నాతనిఁ గొలిచి యుం దుండు
మలయ కీ వతనికి నశ్వహృదయాఖ్య మగువిద్య యిచ్చి
వెలయ నతనిచేత నక్షహృదయ మన్విద్యఁ జేకొనుము. 127

వ. మఱియు బాహుకుం డను నామంబుతో సూతవృత్తి నుండుము అని హితోపదేశంబు సేసి కర్కోటకుం డదృశ్యుండైన దద్వచనంబున నలుం డయోధ్యాపురంబునకుం జని ఋతుపర్ణునిం గని యేను బాహుకుం డనువాఁడ అశ్వశిక్షయందుఁ గుశలుండ అన్నసంస్కారంబును శిల్పంబులు పెక్కులు రచియింప నేర్తు. భవత్సేవార్థి నై వచ్చితి అనిన వానికి ఋతుపర్ణుం డి ట్లనియె. 128

క. నాయొద్ద నుండెదేని మ
దీయరథాశ్వములఁ గమనధృతి శీఘ్రముగాఁ
జేయుము కావుడు నట్టుల
చేయుదు నని నలుఁడు వాని సేవించె నృపున్.

వ. ఇట్లు ఋతుపర్ణునొద్ద నశ్వాధ్యక్షుం డై దుష్టాశ్వంబుల వశ
గతంబులఁ జేయుచు నశ్వవరంబుల నారోహణంబుల శిక్షిం
చుచు రసవంతంబుగ నన్నసంస్కారంబు సేయుచు ఋతుపర్ణు
చేత నియుక్తు లైనవార్ష్ణేయజీవలులు దనకు సహాయులుగాఁ
బ్రచ్ఛన్నుం డై యుండి యొక్కనాఁ డేకాంతంబున దమ
యంతిం దలపోసి తనలోనఁ దలంచి. 130

సీ. ఇభరాజగమన నీ వెందుల కరిగితి
పుడురాజవదన యెం దున్నదాన
వబల యెవ్వరిచేత నడవులలోఁ బట్టు
వడి తెరనా వేఁడుఁ బఱచుచున్న
యుగ్రమృగంబుల యుదరంబులో నున్న
దానవే నీతల్లిదండ్రులకడ
ధృతి నున్నదానవే దేశాంతరంబుల
నున్నదానవె యంచు నుదితమదన
ఆ. హతి విమోహితాత్ముఁ డై హృదయేశ్వరిఁ
దలఁచి రాత్రియెల్లఁ దాపమునను
నిద్ర లేక వంది నిట్టూర్పు లూర్చుచు
నుండె నలుఁడు శోక ముత్కటముగ. 131

వ. అతని ప్రలాపంబు విని జీవలుం డాత్మగతంబున. 132

క. అఱపోఱడుఁ గుఱుచచేతులు
నొఱవశరీరంబుఁ గలిగి యొరులకుఁ జూడఁగ
గొఱగా కుండియు నన్నలు
నొఱపులఁ బడియెడు నితండు యువతీప్రియుఁ డై. 133

వ. వీనిచేతఁ దలంపఁబడియెడు వనిత వినికంటె లెస్స గాకున్నె.

యనుచు బాహుకునొద్దకు వచ్చి నీ తలంచుచున్న భార్యకు నీకు నేల వియోగం బయ్యె నని యడిగిన బాహుకుం డి ట్లనియె. 134

ఆ. నన్నుఁ జూచి నగరె నలినాక్షి నా కేల
విప్రయోగ మేల వినవె తొల్లి
యేలయో యెఱుంగ నేను మందప్రజ్ఞఁ
డనుభవుండు దనలఁ దాంగిఁ బాసి. 135

వ. కాని నన్వేషించి యెందునుం గానక ప్రలాపించినం దన్ను గారం బే ననుకరించితి నని చెప్పి యిట్లయోధ్యాపురంబున బాహుకనామంబుతోఁ బ్రచ్ఛన్నుండై నలుం డుండె నంత నట విదర్భేశ్వరుండు నలురాజ్యభ్రంశంబు విని కూఁతురు నల్లుండు నెటఁ బోయిరో యెట్లున్నవారో యని శోకించి.

క. వారల రోయఁగఁ బంచె న
పారబలుం డిష్టులైన బ్రాహ్మణుల సదా
చారుల విద్వాంసుల స
త్కారంబులఁ దనిపి వారిఁ గడునెయ్యముతోన్. 137

వ. మఱియు నలదమయంతు లున్నచో టెఱింగి వచ్చినవారికి వేయి గద్యాణంబు లిత్తు ననియు వారలం దోడ్కొని వచ్చువారికి గోసహస్రంబులు నగ్రహారంబులు నిత్తు ననియుఁ బలికి పంచిన. 138

క. జగతీచక్రమునం గల
నగరమహాగ్రామపక్కణంబులు గల ధా
త్రీ[illegible]తము లి
ష్టుగ [illegible] కములఁ గరిగి వ[illegible] [illegible]

వ. అందు సుదేవుం డను బ్రాహ్మణుండు చేదిపతి యైనసుబాహు
పురంబునకుం జని పుణ్యాహవాచనంబు సేయింపం బోవు
బ్రాహ్మణులతో రాజగృహంబు సొచ్చి యంతఃపురంబున
సునందసహిత యై యున్నదాని ధూళిధూసర యై ధూమ
జాలనిబద్ధ యైన యగ్నిప్రభయునుం బోలె నీలాభ్రసంవృతం
బైన చంద్రరేఖయుం బోలె బహుపంకనిమగ్న యైనమృణాళి
యుం బోలె నేర్పడ కున్నను దదీయ భ్రూయుగ్మ మధ్యగతం
బైన సూక్ష్మలక్షణం బిమ్ముగా నిరీక్షించి దమయంతిగ నెఱింగి
యాత్మగతంబున నిది పతివియుక్తయై శుష్కప్రవాహం బైన
నదియునుం బోలె శూన్యకమలం బైన నళినియునుం బోలె
నొప్పకుండియుఁ దన పతివ్రతాత్వంబున నొప్పుచున్నది. 140

తే. అనపహార్యంబుఁ దేజోమయంబు సర్వ
గుణములకు నలంకారంబు గురుతరంబు
భామలకుఁ బతిభక్తియ పరమ మైన
భూషణం బిట్టివే వెఱభూషణములు. 141

వ. రోహిణికిఁ జంద్రసమాగమంబునుం బోలె దీనికి భర్తృ
సమాగమం బెన్నం డయ్యెడునో తుల్యశీలవయోరూపాభి
జాత్య లైన నలదమయంతు లొక్కటఁ నుండం జూచి విదర్భే
శ్వరుం డెన్నండు కృతార్థుం డయ్యెడునో యంచు నల్లన
దమయంతి కిట్లనియె. 142

తే. అవ్వ నీతల్లిదండ్రుల కాత్మజులకు
బంధుజనులకుఁ గుశలంబు భామ నీదు
కుశలం మెఱుంగనంతకు వగఁ గూరి వగచు
చున్నవారు వారలనంత యుడుగు నింక. 143

వ. దేవీ యేను భవద్భ్రాతృసఖుండ సుదేవుం డను బ్రాహ్మణుండ విదర్భేశ్వరుండు నీ యున్నచో టెఱుంగం బెక్కండ్రు బ్రాహ్మణులం బుచ్చిన నే నిందులకు వచ్చి నా పుణ్యంబున నిన్నుఁ గంటి ననిన దమయంతి వాని నెఱింగి తన పుత్త్రులఁ దల్లిదండ్రుల బాంధవులం బ్రత్యేకంబ యడిగి యశ్రుజలంబు లురుల నేడ్చుచున్నం జూచి యేలకో యిప్పుడు సైరంధ్రి యేడ్చుచున్నయది యని సునంద రాజమాతకుం జెప్పి పుచ్చిన. 144

క. చనుదెంచె నంతిపురమున
వనితానివహంబుతోడ వారిజదళలో
చన రాజమాత నృపనం
దన యగు దమయంతికడకుఁ దద్దయు వేడ్కన్. 145

వ. ఇట్లు వచ్చి తమలో మాటలాడుచున్న బ్రాహ్మణునిం దమయంతిం జూచి రాజమాత బ్రాహ్మణున కిట్లనియె. అయ్యా యిది యెవ్వని కూఁతురు? ఎవ్వని భార్య? ఏమి కారణంబునఁ దనభర్తను బాంధవులను బాసి పుణ్యవ్రతంబులు సలుపుచున్నయది. దీని నీ వెట్లెఱింగితి? వికోమలినామం బేమి? యని యడిగిన సుదేవుం డిట్లనియె. 146

మధ్యాక్కర. నలినాక్షి యిది విదర్భేశుతనయ పుణ్యశ్లోకుఁడైన
నలుదేవి దమయంతి సుమ్ము విధికారణంబున రాజ్య
చలితుఁడై నిజనాథుఁ డరుగఁ దోడన చనె నను వార్త
వెలయంగ విని వారి రోయఁ బంచె భూవిభుఁడు బ్రాహ్మణుల.

వ. ఏ నిందులకు వచ్చి మీచేత సురక్షిత యై యున్న యికోమలిం జూచి భ్రూమధ్యంబునం బద్మనిభం బై విభూత్యర్థం

బుగా విధాతృనిర్మితం బైన పుణ్యలక్షణంబు పాంసుపటల
చ్ఛన్నం బయియున్న నుపలక్షించి రాజపుత్రింగా నెఱింగితి
ననిన సునంద శుద్ధోదకంబుల దాని భ్రూమధ్యంబు గడిగిన
నది విస్పష్టం బగుడు నందఱు నాశ్చర్యం బంది రంత. 148

సీ. ఆనందభరితాత్మ యై రాజమాత య
క్కమలాక్షిఁ బ్రీతితోఁ గౌఁగిలించి
కొని తల్లి నీవు నాకూఁతుర వేను నీ
జననియుఁ బేర్మి దశార్ణ రాజు
తనయల మదియు విదర్భేశుసతి యయ్యె
నే వీరబాహున కింతి నైతి
ననిన నయ్యవ్వకు నతివినయంబుతోఁ
నలుదేవి మ్రొక్కి సునంద నెత్తి

ఆ. కొని కరంబు నెమ్మిఁ గొన్ని దినంబు లం
దుండి యిట్టు లనియె నొక్కనాఁడు
దేవి యిదియు నదియు ధృతి నాకుఁ బుట్టిన
యిండ్ల కడుసుఖంబ యుండు నందు. 149

వ. అయినను దల్లిదండ్రుల ననుజుల నాత్మజులం జూచెడు వేడ్క
యుల్లంబునం బుట్టినయది విదర్భకుం బోయెద నానతి మ్మని
కృతాంజలి యైన దమయంతి నతిస్నేహంబున సుబాహు
జనని సుతప్రేషితబలంబుతోఁ స్వర్ణరత్నమయయానంబున
నునిచి పుచ్చిన. 150

ఉ. భామ విదర్భ కేఁగి తనబంధుజనంబులయొద్ద నుండియుఁ
గోమల దేహసౌఖ్యమునకు న్వెలియై మలినార్ద్రవస్త్రముఁ

భూమిరజంబు నంగమునఁ బొల్పగుచుండఁగ నుండె జీవిత
స్వామిని జేరుఁ జూచుదివసంబులు గోరుచు సువ్రతంబుతోన్.

వ. అట్లు భర్తృవియోగాతుర యైన దమయంతి ప్రాణంబు భరి
యింప నోపక యొక్కనాఁ డేకాంతంబునఁ దన జనని కిట్లనియె.

క. శోకాపనోదిఁ బుణ్య
శ్లోకు నలుని రోయఁ బనుపు శుభచరితుఁ దదా
లోకనవిహీన నై పర
లోకకృతావాస నగుదు లోకం బెఱుఁగన్. 153

వ. అనిన నదియును గూఁతు నభిప్రాయంబు భీమున కెఱింగించిన
నాతండు నలుమార్గణంబున బుజుమార్గు లైన బ్రాహ్మణుల
నియోగించినం దన పతి నన్వేషింప నరుగు బ్రాహ్మణులకు
దమయంతి యి ట్లనియె. 154

ఆ. నైషధేశ్వరుండు నలుఁ డిప్పు డసమర్థుఁ
డగుటఁ జేసి తన్ను నన్యు లెఱుఁగ
కుండ నుండుఁ గాన నురుసభాంతరముల
కరిగి యరిగి యిట్లు లనుఁడు మీరు. 155

సీ. సత్యనిత్యుండవు సతి నింతి వర్జించి
దానివస్త్రార్ధంబుఁ దఱిగి నీవు
పరిధానముగఁ జేసి పాడియే పోవంగ
భార్య భర్తయు నాఁగఁ బరఁగు ధర్మ
మది మిథ్య యయ్యె నీయందు నీ కిట్టి ని
ర్దయబుద్ధి చేకొనఁ దగునె యిట్టి
సాధ్వికి గరుణాప్రసన్నుండ వగు మని
యెల్లచోఁ బ[illegible]కిన [illegible]ఁడేని

ఆ. పలుకుఁ బడఁగ నోడి ప్రతివచనం బిచ్చు
నతఁడ నలుఁడు గాఁగ నతిముదమున
నెఱిఁగి తన్ను నతని కెఱిఁగించి తోడ్కొని
రండు రానినాఁడు రం డెఱింగి. 156

వ. అని పంచినం బనివూని బ్రాహ్మణులు దమయంతి కఱపిన పలుకు లెల్ల సకలదేశాధీశసభలం బలికి యెందునుం గానక వచ్చిరి. అందుఁ బర్ణాదుం డను బ్రాహ్మణుండు దమయంతి కి ట్లనియె. నే నయోధ్య కరిగి నీకఱపిన పలుకు లెల్ల ఋతుపర్ణసభం బలికిన నొక్క పురుషుండు కుఱుచచేతులవాఁడు ఋతుపర్ణునొద్ద నూఱుగద్యాణంబుల జీవితంబు వాఁడు శీఘ్రయానకుశలుండు సూపక్రియానిపుణుండు విరూపాంగుండు బాహుకుం డను నశ్వశిక్షకుండు విని నన్ను నేకాంతంబునకుం బిలిచి వెలవెల నగుచు దీర్ఘనిశ్వాసపురస్సరంబుగా ని ట్లనియె. 157

ఆ. పురుషునందు దోషపుంజంబు గలిగిన
నెఱిఁగి యోద సహించునేని భార్య
పురుషునం దభీష్టభోగంబు దేహాంత
రంబునందు ధర్మరతియుఁ బడయు. 158

వ. అని యొం డెద్దియుం బలుకక తన నివాసంబునకుఁ బోయె నని చెప్పిన విని పెద్దయుం బ్రొద్దు చింతించి నలుండు కాని నాఁడు ప్రతివచనం బేల యిచ్చు నింకను వలను గలవారలం బంచి యాతని నిమ్ముగా నెఱుంగవలయు నని జననీజనకుల యనుమతంబున సుదేవు రావించి వాని కి ట్లనియె. 159

క. నన్నెఱిఁగి తెచ్చినట్లు జ
గన్నుతు నలు నెఱిఁగి తెమ్ము కౌశలమున వి
ద్వన్నాథ సర్వగుణసం
పన్నుండవు నీవ యెందుఁ బరికింపంగన్. 160

క. అరుగు మయోధ్యకు దేశాం
తరవిప్రుఁడ వై రవిప్రతాపోన్నతు ను
త్తరకోసలేశు భాంగా
సరినిం గను మనఘు సమరసము ఋతుపర్ణున్. 161

వ. మఱియు విదర్భావిభుం డగు భీముండు నలు రోయం బంచి యెందునుం గానక దమయంతికి ద్వితీయస్వయంవరంబు రచియింపం బూనిన నందులకు భూవలయంబునం గలరాజు లెల్లను బోయెద రని యతిత్వరితంబుగా ఋతుపర్ణునకుం జెప్పుము అని పంచిన సుదేవుం డయోధ్యానగరంబునకుం బోయి ఋతుపర్ణుం గాంచి విదర్భాపురంబున దమయంతీ ద్వితీయస్వయంవరం బెల్లి యయ్యెడు నని చెప్పిన విని ఋతుపర్ణుండు బాహుకుం జూచి నాకు దమయంతీ ద్వితీయ స్వయంవరంబు చూడ నొక్కనాఁడ విదర్భకుం బోవలయు నీయశ్వనైపుణ్యంబుఁ బ్రకాశింపం జేయుము. అనిన నట్ల చేయుదు నని నలుండు దన మనంబున దుఃఖించి. 162

ఆ. అడవిఁ దన్నుఁ బాసి యరిగిన నలిగి కా
కున్నె యిట్లు చేయ నువిద గడఁగె
నిట్లయేని కూర్తు రింతులు మా కని
విశ్వసించువారు వెడఁగు లెందు. 163

ఆ. సాధ్వి నాకుఁ గూర్చు సంతతి కలయది
చెలువ యిట్టు లేల చేయు నైన
నెఱుఁగవలయు నేని నే బుతుపర్ణుతోఁ
బోదు నని నలుండు బుద్ధిఁ దలఁచి. 164

వ. తొల్లి వార్ష్ణేయుండు దెచ్చిన తన రథంబునందు హయంబుల నాలక్ష్యమాణశుభలక్షణంబులు వాయువేగంబులు నయిన వానిఁ బూన్చి కొనివచ్చిన బుతుపర్ణుం డారథం బెక్కు నప్పుడు హయంబులు మ్రొగ్గినం జూచి యివ్వేదగుఱ్ఱంబు లతి దూరం బెట్టు పోవనోపు నొండుగుఱ్ఱంబులం బూన్పు మనిన బాహుకుం డి ట్లనియె. 165

క. అవనీశ యీహయంబులు
పవనగతిం బఱచుఁ బ్రొద్దు వడకుండఁగ నే
డ విదర్భకు నవుడు విని
కువలయపతి మెచ్చి బాహుకున కి ట్లనియెన్. 166

వ. అ ట్లయిన నీహయతత్త్వకౌశలం బెఱింగి నీకు నభిమతం బొనరింతు నని రథం బెక్కి బాహుకవార్ష్ణేయసహితుం డయి యరుగువాఁడు. 167

మధ్యాక్కర. ఎదురను దవ్వులఁ జూచినపాడవు లెల్లఁ దత్క్షణమ
కడియఁగా నవ్వి యొంతయును ద వ్వయి కనఁబడఁ బిఱుఁద
నిది దినేశ్వరురథమో యనూరుఁడో యితఁ డంచు నపుడు
హృదయమునను గడు విస్మయం బందె నిక్ష్వాకుకులుఁడు.

వ. వార్ష్ణేయుండును విస్మయంబు నొంది తన మనంబున. 169

క. ఈతండు శాలిహోత్రుఁడో
మాతలియో నలుఁడొ యొరులు మానవులు జవో

వేతముగ నిట్లు రథహాయ
నీతి యెఱుంగుదు రె ధారుణీవలయమునన్. 170

వ. వయోవిద్యావైభవంబుల నితండు నలుంబోలెడి వికృతిరూప. ధరుం డైన కారణం బేమియో మహాపురుషులు దేవయుక్తులై ప్రచ్ఛన్నవృత్తి నుండుదురు వారి నెఱుంగం బోలునే: అనుచుఁ జనునప్పుడు ఋతుపర్ణుండు దన యుత్తరీయంబు. జాఱి భూతలంబునం బడిన మరలి చూచి బాహుకా. వార్ష్ణేయుండు పోయి యుత్తరీయంబుఁ దెచ్చునంతకుఁ రథ: గమనం బించుక మందంబు సేయు మనిన బాహుకుండు నగి. నీ యుత్తరీయంబు వడినయెడ యిచ్చోటికి నొక్క యోజ. నంబు గలదు వార్ష్ణేయుం డెట్లు దేనేర్చు నని రథగమన. వేగమాహాత్మ్యంబు సెప్పుచు ననేక దేశంబులు గడచి చన నొక్కయెడ నగణ్యపర్ణఫలశాఖాలంకృతం బైన విభీతక. వృక్షంబుఁ గని ఋతుపర్ణుండు బాహుకున కిట్లనియె. 171

ఆ. ఎల్లవారు నెఱుఁగ రెల్లవానిని భిన్న
విషయు లెల్లవారు విద్యలందుఁ
దొలఁగ కే నెఱుంగుదును దృష్టిమాత్రన
సకల మైనవస్తుచయముసంఖ్య. 172

వ. ఇవ్విభీతకంబున ఫలపర్ణసముదాయసంఖ్య జెప్పెద వినుము. ఈ రెండు శాఖలం గల పర్ణఫలంబులు పదివేలునొక్కండును తక్కిన శాఖలం గల యవి రెండువేలుం దొంబదేను అనిన బాహుకుండు విని వీని నెన్ని కాని నిశ్చయింపనేర నని. రథంబు నిల్పి యా వృక్షం బా క్షణంబ యురులం ద్రోచి.

యశ్శైల్యాన్య మనము, బంధులు నెన్నిన బుతుపర్ణుఁడు
సెప్పిన యన్నియ మైన నచ్చెరువడి యశ్వవిద్య నా కుపదేశింప
వలయు నని యడిగిన బుతుపర్ణుం డి ట్లనియె. 173

క. ఇది యక్షహృదయ మనఁగా
విదితం బగువిద్య దీని విధ్యుక్తముగా
మది నెఱుఁగునరుఁడు సంఖ్యా
విదుఁ డగు దుష్కృతకళంకవిషముక్తుఁ డగున్. 174

చ. సకలగుణప్రసిద్ధుఁ డగుసర్వహితుం డగుఁ జూవె యంచు బా
హుకునకుఁ బ్రీతితోడ విధియుక్తముగా నుపదేశ మిచ్చె న
త్యకుటిలబుద్ధి నక్షహృదయంబు కరంబు రయంబుతో విద
ర్భకుఁ జను వేడ్కఁ జేసి బుతుపర్ణుఁడు పూర్ణమనఃప్రసన్నుఁడై.

వ. ఇట్లు నలుండు బుతుపర్ణుచేత నక్షహృదయంబుఁ బడసి
సంతుష్టుం డయి నీకు నశ్వహృదయం బిచ్చెదఁ బరిగ్రహిం
పుము అనిన బుతుపర్ణుం డట్ల చేసెద నది అంతకు నీయంద
యుండనిమ్ము అని నా వలచినప్పుడ చేకొనియెద ననియె
అంత నయ్యక్షహృదయసామర్థ్యంబున నప్పుడ. 176

క. నలుఁ దొల్లి యాక్రమించిన
కలి కర్కోటకవిషంబుఁ గ్రక్కుచు నోడలన్
వెలువడి నలునకు విహితాం
జలి యై తన్నెఱుఁగఁ జెప్పెఁ జంచలుఁ డగుచున్. 177

ఆ. వానిఁ జూచి నలుఁడు దా నల్గి శాప మీ
నున్నఁ గలి యొఱంగి నిన్నుఁ బొంది
యహితవిషంబుచేత ననయంబు దగ్ధుండ
నైతి నిన్ను నాకు ననఘు సైఁపు. 178

వ. నిన్నుఁ గీర్తించిన జనులు నా వలని భయంబుఁ బొందరు. నాకుం గరుణింపుము అనిన నలుండు కోపం బుడిగెఁ గలియు నవ్విభీతకవృక్షంబు నాశ్రయించె. అది మొదలుగా విభీతకం బప్రశస్తం బయ్యె. అట్లు నలుండు విశ్రుతరూపమాత్రంబు దక్క దక్కిన దుష్కృతంబులవలన విముక్తుం డయి రథం బెక్కి యతివేగంబున ఋతుపర్ణవార్ష్ణేయసహితుండై విదర్భకుం జనియె. అంత సాయాహ్నంబున. 179

క. మానుగ ఋతుపర్ణుఁడు భీ
మానుజ్ఞాతుఁ డయి చొచ్చె నా ప్రోలు రథ
ధ్వానంబు మ్రోయుచుండఁగ
నానాదిఙ్ముఖములను ఘనధ్వనివోలెన్. 180

సీ. దమయంతి యారథధ్వని విని యిది నలు
రథఘోష మని యనురాగ మొంది
నలు నిషధేశుఁ బుణ్యశ్లోకు లోకోప
కారకుఁ జూడంగఁ గంటి ననుచు
ఘనభుజుఁ జూడంగఁ గాననినాఁడు త
ద్భుజపరిరంభణమునను సుఖము
బడయనినాఁడును బ్రాణముల్ విడుతు నే
నని తలంచుచుఁ గమలాయతాక్షి

ఆ. యారథాధినాథుఁ డై వచ్చు ఋతుపర్ణుఁ
జూచి యప్పు డధికశోకతప్త
యగుచు నుండె నంత నా ఋతుపర్ణుండు
భీముఁ గానవచ్చెఁ బ్రియముతోడ 181

వ. భీముండును వానిం బూజించి యొక్క [illegible]

విడియించిన ఋతుపర్ణుం డప్పురంబున స్వయంవరం బను శబ్దంబు వినం గానక యాత్మగతంబున. 182

క. ధరణిఁ గలరాజు లిం దె
వ్వరు వచ్చినవారు లేరు వైదర్భి యొరుఁ
వరియింప నంత ధర్మే
తరచరితయె యనుచు నుండెఁ దద్దయు లజ్జన్. 183

వ. బాహుకుండును రథశాల రథాశ్వంబుల బంధించి రథ సమీపంబున విశ్రమించియుండునంత దమయంతి బాహుక వార్ష్ణేయులతోడ వచ్చిన ఋతుపర్ణుం జూచి విఫలమనోరథ యై యుండనోపక కేశిని యనుదానిం బిలిచి ఋతుపర్ణు నయోధ్యాపతిం గా వార్ష్ణేయు సూతపుత్రుం గా నెఱింగితి బాహుకుం డనువాఁ డెవ్వండో వానియందు నా హృదయంబు కరంబు ముదితం బగుచున్నయది మన పర్ణాదునకుఁ బ్రతివచనం బిచ్చినవాఁడు వాఁడ కావలయు వానికడకుం బోయి యెఱింగి రమ్మని పంపిన నదివోయి బాహుకుం గని దమయంతి నీ కుశలం బడుగఁ బుత్తెంచె నిందుల కేమి కారణంబున వచ్చితిరి అనిన దానికి బాహుకుం డి ట్లనియె. 184

క. ప్రియమున దమయంతి పున
స్స్వయంవరము సేయఁ గడఁగి సకలక్షత్ర
న్వయవీరుల రావించిన
నయనిధి ఋతుపర్ణుఁ డొక్కనాఁటన వేడ్కన్. 185

క. వినవె శతయోజనంబులు
చనుదెంచె నయోధ్యనుండి సరి నిందుల కా

తని సారథి నై యిట నే
నును వచ్చితి వానితో మనోవేగమునన్. 186

వ. నావుడు మూఁడవవాఁ డెవ్వఁ డని యడిగిన నక్కేశినికి
బాహుకుం డి ట్లనియె. 187

క. నలు రథచోదకుఁ డతఁ డ
త్యలఘుఁడు వార్ష్ణేయనాముఁ డనవుడు వాఁ డ
న్నలభూపాలకుపోయిన
వల నిది యని యెఱుఁగునో యన వాఁ డి ట్లనియెన్. 188

వ. వార్ష్ణేయుండును నలుపుత్త్రుల విదర్భేశ్వరునొద్దం బెట్టిపోయి
నలురాజ్యభ్రంశంబు విని ఋతుపర్ణుఁ గొలిచి యుండె.
అతండును నలు వెఱుంగఁడు. 189

క. నలుతో నొక్కఁడ నరిగిన
నలినాయతనేత్త్ర భీమనందన యొండెన్
నలుఁ డొండెఁ గాక యెఱుఁగరు
నలు నొరులకు నెఱుఁగఁ గారణము గలదె మహిన్. 190

వ అనిన విని కేశిని యి ట్లనియె. 191

సీ. అడవిలో వస్త్రార్ధహారి యై దయలేక
ప్రాణేశ్వరుఁడు దన్నుఁ బాసి చనిన
నాఁటివ వస్త్రార్ధంబు నలినాక్షి యిప్పుడు
పరిధానముగఁ బాంసుపటలమలిన
మగుచున్నతనువుతో ననయంబు జడగొన్న
యలకావలులతోడ నవనితలము
శయనంబుగా ధర్మచారిణి దమయంతి
యనఘవ్రతంబుల నాచరించు

ఆ. చున్న దనిన నవిరళోద్గతబాష్పపూ
ర్ణంబు లైనలోచనంబు లెఱుక
పడక యుండ వదనపద్మంబు వాంచి తా
నొండువలను చూచుచుండె నలుఁడు. 192

వ. కేశినియును బాహుకు పలుకులు నాకారంబును దమయంతి కెఱింగించిన నది యాతని నలుంగా శంకించి యింకను వాని కడ కేఁగుము వాఁడు ఋతుపర్ణువంటలవాఁ డఁట పచన సమయంబున వాని చరితం బిమ్ముగా నెఱింగి రమ్ము అని పంచిన నప్పుడ చని కేశిని బాహుకునం దున్న దైవమా నుష నిమిత్తాద్భుతక్రియలు చూచి వచ్చి దమయంతి కిట్లనియె. 193

క. అతనిచరితంబు సెప్పఁగ
నతిమానుష మపగతప్రయాస మదృష్ట
శ్రుతపూర్వము పరమార్థమ
యతనిని దైవమనవలయు నంబుజనేత్రా. 194

సీ. వినవమ్మ తృణముష్టిఁ గొని వాఁడు వీచిన
నం దగ్ని యుదయించి యందు వంట
లమరు నంతకు నింధనము లపేక్షింపక
యుడుగక మండుచు నుండు మఱియుఁ
గడఁకతో నంజుళ్లు గడుగంగ సమకట్టి
జల మపేక్షించుడు సంభవిల్లి
కుంభముల్ నిండి దివ్యాంభఃప్రవాహ మ
క్షయ మగుచుండు నాక్షణము చూడ

ఆ. నతనికరతలద్వయావమర్దితములై
కందియును మహాసుగంధకుసుమ
తతులు తొంటియట్ల తమకంపు విడువక
యుండు నతని తేజ మున్నతంబు. 195

వ. అనిన విని దమయంతి వెండియుఁ గేశినిం బిలిచి బాహుకు
వండిన నంజుళ్లు దెప్పించి యాస్వాదించి బాహుకునందు నలు
లక్షణంబులు గలుగు టెఱింగియు నూఱడ నోపక వాని
పాలికిఁ గొడుకును గూఁతును గేశినితోడఁ బంచిన
నక్కుమారునిఁ గూఁతుం జూచి. 196

ఆ. వశముగాక బాష్పవారి యొల్కుచు నుండి
గొడుకుఁ గూఁతు నెత్తికొని నలుండు
హర్షపులకితాంగుఁడై నిజాంకతలంబు
నందు వారి నునిచి యాదరమున. 197

వ. అక్కేశినిం జూచి యక్కుమారు లిద్దఱు నాకొడుకును
గూఁతునుం బోలిన వీరి నెత్తికొని దుఃఖించితి నని త
న్నేర్పడకుండం బలికి దాని కి ట్లనియె. 198

క. నీ విటఁ బలుమఱు వచ్చుచుఁ
బోవుచు నునికిఁ గని చిత్తముల నొండుగ సం
భావింతు రితరజనములు
కావున రావలన దింకఁ గార్యార్థిని వై. 199

వ. ఏము దేశాంతరంబుననుండి వచ్చిన యతిథులము నీకు మా
తోడిదేమి. అనినఁ గేశినియుఁ గ్రమ్మఱవచ్చి బాహుకు
మార్గం బంతయు దమయంతికిం జెప్పిన నది సంతసించి నిజ
జనని కి ట్లనియె. 200

ఉ. పంక్తియ మేల సర్వగుణసంపదఁ జూడఁగ బాహుకుండు భూ
వందితుఁ డైన నైషధుఁ డవశ్యము దా నగు నామనంబు నా
నందముఁ బొందుచున్నది ఘనంబుగ వాఁ డిటవచ్చువాఁడొ యే
నందుల కేఁగుదాననొ నయంబుగ నానతియిమ్ము నావుడున్.

వ. అని యప్పుడ భీము ననుమతంబున దమయంతియొద్దకు
బాహుకు రావించిన. 202

క. చనుదెంచి యందు దీనా
నన నారళపంకమలిననతగాత్రఁ దప
స్విని నతికృశ దమయంతిం
గనియె నలుం డుదిత బాష్పకణకలితముఖున్. 203

క. దమయంతి నలుని వికృతాం
గముఁ జూచియు నతని నన్యుఁగా వగవక నె
య్యమునను లజ్జను భయసం
భ్రమమున వివశాత్మ యగుచుఁ బలి కె ట్లనియెన్. 204

వ. విజనం బైన విపినంబున నలసి నిద్రవోయిన యబల నతిసాధ్వి
ననువ్రత నగ్నిసన్నిధిం బాణిగ్రహణవిధిలబ్ధ యైనదానిం
బాసి నలునట్లు నిర్దయు లై యరిగినవారలొరు లెవ్వరు లేరు.

క. సురవరులను మెచ్చక తను
వరియించిన నసుఁ బుత్రవతి నేలకొ చె
చ్చెర విడిచె నాతనికి ని
ష్కారణున కే నేమి యొగ్గు గావించితినో. 206

వ. ప్రాణసమాన వైన నిన్ను విడువ నోడ కుండు మనిన యప్ప
లుకు లేల మఱచెనో యని శోకతప్తం బైన తన హృద
యంబుఁ దడుపుచున్నదియుఁ బోలె బాష్పధారల నుర

స్థ్నలంబుఁ దడుపుచున్న దమయంతిం జూచి దుఃఖాకులుం
డై నలుం డి ట్లనియె. 207

తే. కలిసమావిష్టమతి నయి కష్టవృత్తి
నట్టియిడుమను బడితి నే నది మదీయ
తపముబలమున దుష్కర్మదహనమునను
నష్టమై పోయె నిప్పుడు నన్ను విడిచి. 208

వ. ఏ నిందులకు నీకతదర్థంబు వచ్చితి నది య ట్లుండె, నన్ను
ననురక్తు ననువ్రతుఁ దలంపక యన్యాసక్తంబైన స్వయం
వరంబు రచించు టది కులస్త్రీధర్మంబు గాదు రాజులనెల్ల నీ
స్వయంవరంబునకు రావించుటం జేసి కాదె ఋతుపర్ణుండు
వచ్చె. అనిన వెఱచి కృతాంజలియై దమయంతి యి ట్లనియె.

తే. నిన్ను రోయంగ విప్రులు నెమ్మి నరిగి
పలికి రెల్లచో నాచేతఁ బలుకఁబడియ
యందుఁ బర్ణాదుఁ డనువిప్రుఁ డయ్యయోధ్య
కేఁగి ప్రతివచనంబున నెఱిఁగె నిన్ను. 210

వ. ఆపర్ణాదువలన నెఱింగినదాననై ని న్నిట రావించు నుపా
యంబుఁ దలంచి యెల్లి దమయంతిద్వితీయస్వయంవరం బగు
నని ఋతుపర్ణుకడం బ్రకాశింప సుదేవుం డను బ్రాహ్మణుం
బుత్తెంచితి. 211

క. నరవ[illegible] నలుండు కా కె
వ్వరు [illegible] యోజనము లొక్కవాసరమున వ
త్తు [illegible] ని దీనిం
[illegible] పంచితి నధి[illegible]. 212

ఉ. ఏ వత[illegible] ఋవ వెగ్గునలంపఁ [illegible] కొండుగా

నానతవైరి నీయడుగు లంటఁగ నోపుదు నట్లరైన న
న్నీనలినాప్తుఁ డీయనలుఁ డీమృగలాంఛనుఁ డీసురోత్తముల్
జానువడంగ నాక్షణమ చంపరె కోపపరీతచిత్తులై. 213

వ. అనుచున్న యవసరంబున నఖిలభూతాంతర్గతుం డైనవాయు
భట్టారకుం డెల్లవారును విన నాకాశంబున నుండి నలున
కిట్లనియె. 214

చ. అమలచరిత్ర నిట్లు దమయంతిఁ బతివ్రతఁ బల్కుడే నృపో
త్తమ విను దీనియందు విదితంబగుశీలనిధిన్ సుధాంశుఁడున్
గమలహితుండు నేను దగఁగాచితి మొక్కటమూఁడువర్షముల్
గొమరుగ దీనిఁ జేకొనుము కోమలి నీ కనురక్త నావుడున్.

క. కురిసె మరుద్వచనానం
తరమున సురపుష్పవృష్టి తడయక మ్రోసెన్
సురదుందుభినాదంబులు
గరము ప్రశస్తముగ వీచె గంధవహుండున్. 216

ఆ. ఇట్లెల్లవారికి నాశ్చర్యంబుగా వాయుదేవుండు తన్నెఱింగించి
దమయంతీపతివ్రతాగుణంబులును బతియందలి యకృ
త్రిమానురాగంబును జెప్పిన విని నలుండు పరమప్రమోద
పరిపూర్ణహృదయుం డై తత్క్షణంబ కర్కోటకుం దలంచి
వానియిచ్చినపుట్టంబు పైఁ బెట్టికొని నిజరూపంబుఁ దాల్చిన.

ఉ. ఆయతబాహుఁ దప్తకనకాంచితవర్ణు మనోజరూపు నింద్రా
యితు సూర్యతేజు నిషధప్రభు నన్నలుఁ జూచి పద్మప
త్త్రాయతచారునేత్ర దమయంతి కరంబు ముదంబునొంది ల
క్ష్మీయుత యయ్యె బంధులకు మిత్త్రులకున్ హృదయ
ప్రియంబుగన్. 218

వ. ఇట్లు సంగతు లైన యయ్యిరువురకు విరహాపరితాపంబుతోడ శరీరమలినత్వంబు వాసె. పరస్పరానురాగంబుతోన విభూషణవిశేషంబులు విలసిల్లె. అంత నంతయు విని భీముండు జాతసస్య యైన వసుధ తోయసంప్రాప్తి నాప్యాయిత యైనట్లు అజ్ఞాతచర్యుం డయినపతిం బడసి పరమసంతుష్టహృదయయై చంద్రుతోఁగూడిన రాత్రియుంబోలె నొప్పుచున్న దమయంతిం జూచి సంతసిల్లి తన పురంబునం దృష్టశోభనంబులు దేవగృహంబులయందు విశేషపూజలు సేయించె. అట్టి మహోత్సవం బెఱింగి ఋతుపర్ణుండు నలునొద్దకు వచ్చి నీవు నిఖిలలోకపూజ్యుండ వయ్యును నాయొద్ద బాహుకుం డనం బ్రచ్ఛన్నవృత్తి నున్న ని న్నెఱుంగక నీచకర్మంబులయందు నియోగించితి దీని క్షమియింపుము. అని నలుచేత సత్కృతుం డై యశ్వహృదయం బుపదేశంబుగొని యయోధ్యకుం జనియె. అట నలుండును విదర్భాపురంబున నొక్క మాసంబు నివాసంబుచేసి విదర్భేశ్వరు వీడ్కొని దమయంతి నందయునిచి యొక్క రథంబును పదునాఱేనుఁగులును నేఁబది గుఱ్ఱంబులు నాలునూఱుకాల్బలంబును దనకుఁ దోడుగా నిషధపురంబున కరిగి పుష్కరుం గని యి ట్లనియె. 219

క. దమయంతి రోయిగా జూ
దము నీతో నాడ గడఁగెదను ధరణీరా
జ్యము నీవు నాకు రోయిడు
మమరఁగ జూదంబు నీకు నభిమత మేనిన్. 220

మ త్తకోకిల. వీరభోజ్యము సుమ్ము రాజ్యము వింటె నీవును నేను దు
ర్వారవృత్తి రథంబు లెక్కి యవంధ్యవిక్రమ మేర్పడన్

భూరివీరరణం బౌన ర్తము పోర నోర్చినవాఁడ యి
ద్ధారుణీతలరాజ్యసంపదఁ దాల్చు వీరగుణోన్నతిన్. 221

వ. ఈ రెంటిలో నీ కెయ్యది యిష్టంబు దానికిం గడంగుము. అనిన బుష్కరుండు రణంబునఁ బరాజితుండ నగుదు నలుం దొల్లియు జూదంబున నోడించినవాఁడను కావున నింకను నోడించి దమయంతిం జేకొని కృతార్థుండ నగుదు నని సంత సిల్లి యే నోటువడితి నేని నిఖిలమహీరాజ్యంబు నీయది యగు నీ వోటువడితేని దమయంతి నాయది అని పలికి యొడ్డి నలుతో జూదమాడి యోటువడిన. 222

క. ఘనముగ జంబూద్వీపం
బునఁ గలవారెల్ల నెఱుఁగఁ బుష్కరుచేతం
గొనియెఁ బునర్ద్యూతంబున
ననఘుఁడు నలుఁ డఖిలరాజ్య మత్యున్నతితోన్. 223

వ. ఇట్లు జూదంబునఁ బుష్కరు నోడిచి సకలమహీరాజ్యంబును జేకొని నలుండు వాని కి ట్లనియె. 224

క. కలిసంప్రాప్తుఁడ నై కడు
బల మఱి నీచేతఁ దొల్లి బలవద్ద్యూతా
కులచిత్తుఁ డయితి నది నీ
బల మని గర్వింపఁ జనునె బలవంతుఁడ వై. 225

వ. నీవు నాపితృవ్యపుత్త్రుండవు. ఎద్దియుం జేయనోప. పొమ్మని పుష్కరు విడిచిపుచ్చి పుష్కలం బైన రాజ్యంబుతో నలుం డున్నంత. 226

క. భీమప్రస్థాపిత యై
కోమలి దమయంతి పుత్త్రకులు దానును ల

శ్రీమహిమ వెలుఁగుచుండఁగఁ
దామరసదళాక్షి వచ్చెఁ దనపతికడకున్. 227

వ. అట్లు తన హృదయేశ్వరి యైన దమయంతిం గూడి నలుండు విధివిహితానేకశతమఖుం డై శతమఖు విలాసంబుతో సకల రత్నయుతం బైన రత్నగర్భాధిరాజ్యంబు సేసె. కావున నక్షజితుండ నైతి నని వగవ కుండుము. నీవును దైవమానుష సంపన్నుండ వై శత్రువుల జయించి సకలమహీరాజ్యంబు వడయుదు వని బృహదశ్వుండు ధర్మరాజునకు నక్షహృదయం బుపదేశించి. 228

సీ. ఇన్నలోపాఖ్యాన మెప్పుడు దత్తావ
ధానులై వినువారుఁ దవిలి భక్తిఁ
జదివెడువారును జగతీశ కలిదోష
నిర్ముక్తు లగుదురు నిఖిలపుణ్య
ఫలభాగు లగుదురు బహుపుత్రపౌత్రాయు
రారోగ్యధనయుక్తు లగుదు రెల్ల
విషములకును దుష్టవిషయంబులకు దూరు
లగుదురు ధర్మాత్ము లగుదు రుర్విఁ
ఆ. గడుఁ బ్రసిద్ధ మిదియుఁ గర్కోటకుని దమ
యంతిఁ బుణ్యమూర్తి యైననలుని
సుచరిత్రుఁ డైనఋతుపర్ణుఁ గీర్తింపఁ
గలిభయంబు లెల్లఁ దొలఁగు నధిప. 229

శ్లో. కర్కోటకస్య నాగస్య దమయంత్యా నలస్య చ,
ఋతుపర్ణస్య రాజర్షేః కీర్తనం కలినాశనమ్.

శ్రీ ర స్తు

న లో పా ఖ్యా న ము

టి ప్ప ణ ము

1. శ్రీరమ్య = రాజ్యలక్ష్మిచే నొప్పినవాఁడా, ధర్మ...విభాసి-ధర్మ = స్వకృత్యములయొక్క, నిత్య = ఎడతెగని, ప్రారంభ = చేయుంటలచేత, విభాసి=ప్రకాశించువాఁడా, ఘోర...హస్తా - ఘోర = భయంకరములైన, అరి=శత్రువు లనెడు, మదకుంభి=మదపుటేనుఁగులయొక్క, కుంభ = గండస్థలములయొక్క (ను), విదారణ = చీల్చునట్టి, దారుణ = భయంకరమయిన, కృపాణ = ఖడ్గము, దక్షిణహస్తా = కుడిచేతియందుఁగలవాఁడా, రాజపరమేశ్వర = ఓరాజరాజనరేంద్రుఁడా, (అని కృతికర్త యగునన్నయభట్టు కృతినాయకుఁ డయిన రాజరాజనరేంద్రునిఁ దనకథ వినుటకై సంబోధన చేయుచున్నాఁడు.)

వ్యా. "కృపాణదక్షిణహస్తా" అనుచోట సప్తమ్యుత్తరపదవ్యధికరణ బహువ్రీహిసమాసము. మదకుంభి=మదముతోఁ గూడిన కుంభులు అని విగ్రహము. మధ్యమపదలోపి కర్మధారయము. కుంభులు (= గండములు) గలది కుంభి, ధర్మ = స్వకృత్యము అనుట మంచిది. ఘోరపదమును అరిపదముతో నైనను, అరిమద కుంభపదముతో నైనను అన్వయింపవచ్చును. ఒకపక్షమున భయంకరు లైనశత్రు లని యర్థము. రెండవపక్షమున "భయంకరములైన శత్రువుల యేనుఁగులు" అని యర్థము.

2. ఆకథకుఁడు=ఆకథలు సెప్పెడి సూతమహాముని, శౌనక ఆదిమునులకు=శౌనకమహాముని మొదలగు ఋషులకు చెప్పెను. అట్లు (పూర్వా

శ్వాసంబునఁ జెప్పఁబడిన తెఱఁగున), శాంతవచనంబులన్ = తిన్ననిమాటల చేత, భీమసేనునకున్ = భీమునికి, కోప ఆటోప ఉపశమనంబు = కోపాధిక్యము తగ్గించుటను, చేయుచున్న ధర్మరాజునొద్దకున్, బృహదశ్వుండు; అను మహా మునిః, వచ్చి, విధిదృష్టవిధానంబున్ = శాస్త్రములందుఁ జెప్పఁబడినప్రకారము న, పూజితుండై = మర్యాదచేయఁబడినవాఁడై, విశ్రమించియున్నన్ = బడలిక తీర్చుకొనుచుండఁగా, ఆమునివరునకున్ = ఆమునిశ్రేష్ఠునికి, ధర్మతనయుఁడు, అధర్మపరులు = అన్యాయమే ముఖ్యకార్యముగాఁ గలవారు, అగు, పరులచేతన్ = శత్రువులవలన, తమపడిన వికారప్రకారంబు = తా మనుభవించిన యపకారరీతి, అంతయున్, ఎఱింగించి, ఇట్లు, అనియెన్.

3. పరమమునీంద్రా = గొప్పమునిశ్రేష్ఠా, పుడమియున్ = భూమియును, రాజ్యమును, బంధులన్ = చుట్టాలను, విడిచి, మృగవళులన్ = మృగముల గుంపులతో, కలసి, విపినంబులలోన్ = అడవులందు; కడుకొని = మిక్కిలి, మ యట్లు = మావలె, ఇడుమలన్ = కష్టములను, పడినవరులు = అనుభవించిన వరులు; ఒరులు, కలరే.

4. అనిన్, అయ్యుధిష్ఠిరునకున్, బృహదశ్వుఁడు ఇట్లు, అనియెన్.

5. ధరణీవల్లభ = ఓపుడమిఱేఁడా, నీవు, ధర్మనిష్ఠితబుద్ధిన్ = ధర్మమునందుంపఁబడిన తలంపుతోడ, దేవసములు = దేవతాసమానులు, అయిన, అనుజులతోన్ = తమ్ములతోను, విప్రులతోన్ = బ్రాహ్మణులతోను, రథ ఆళితోన్ = రథసమూహముతోను, అరణ్య ఆవాసము చేసెదు = అడవిలోఁ గాఁపుర మున్నావు.

6. తొల్లి = పూర్వము, నరనుతుఁడు = జనులచేఁ బొగడఁబడిన, నలుఁడు, అను, ధరణిఈశుఁడు = భూపాలుఁడు, రాజు, జూదము ఆడి, తన విభవము = తనకలిమిని, పుష్కరుచేతన్ = పుష్కరునివలన, ఓటువడి = ఓడి పోయి, ఒక్కరుండ = ఒక్కఁడె. కాననసీమన్ = అడవులయందు. కరంబు = మిక్కిలి, ఇడుమపడఁడె = శ్రమపడలేదా?

శ్రీ ర స్తు

న లో పా ఖ్యా న ము

టి ప్ప ణ ము

1. శ్రీరమ్య = రాజ్యలక్ష్మిచే నొప్పినవాఁడా, ధర్మ...విభాసి-ధర్మ= స్వకృత్యములయొక్క, నిత్య = ఎడతెగని, ప్రారంభ = చేయుంటలచేత, విభాసి=ప్రకాశించువాఁడా, ఘోర...హస్తా - ఘోర = భయంకరములైన, అరి=శత్రువు లనెడు, మదకుంభి=మదపుటేనుఁగులయొక్క, కుంభ = గండస్థలములయొక్క (ను), విదారణ = చీల్చునట్టి, దారుణ = భయంకరమయిన, కృపాణ = ఖడ్గము, దక్షిణహస్తా = కుడిచేతియందుఁగలవాఁడా, రాజపరమేశ్వర = ఓరాజరాజనరేంద్రుఁడా, (అని కృతికర్త యగునన్నయభట్టు కృతినాయకుఁ డయిన రాజరాజనరేంద్రునిఁ దనకథ వినుటకై సంబోధన చేయుచున్నాఁడు.)

వ్యా. "కృపాణదక్షిణహస్తా" అనుచోట సప్తమ్యుత్తరపదవ్యధికరణ బహువ్రీహిసమాసము. మదకుంభి=మదముతోఁ గూడిన కుంభులు అని విగ్రహము. మధ్యమపదలోపి కర్మధారయము. కుంభులు (= గండములు) గలది కుంభి, ధర్మ = స్వకృత్యము అనుట మంచిది. ఘోరపదమును అరిపదముతోనైనను, అరిమద కుంభపదముతోనైనను అన్వయింపవచ్చును. ఒకపక్షమున భయంకరు లైనశత్రు లని యర్థము. రెండవపక్షమున "భయంకరములైన శత్రువుల యేనుఁగులు" అని యర్థము.

2. అకథకుఁడు=అకథలు సెప్పెడి సూతమహాముని, శౌనక ఆదిమునులకున్=శౌనకమహాముని మొదలగు ఋషులకు చెప్పెను. అట్లు (పూర్వా

శ్వాసంబునఁ జెప్పఁబడిన తెఱఁగున), శాంతవచనంబులన్ = తిన్ననిమాటల చేత, భీమసేనునకున్ = భీమునికి, కోప ఆటోప ఉపశమనంబు=కోపాధిక్యము తగ్గించుటను, చేయుచున్న ధర్మరాజునొద్దకున్, బృహదశ్వుండు; అను మహాముని, వచ్చి, విధిదృష్టవిధానంబున్ = శాస్త్రములందుఁ జెప్పఁబడిన ప్రకారమున, పూజితుండై = మర్యాదచేయఁబడినవాఁడై, విశ్రమించియున్నన్ = బడలిక తీర్చుకొనుచుండఁగా, ఆమునివరునకున్ = ఆమునిశ్రేష్ఠునికి, ధర్మతనయుఁడు, అధర్మకరులు=అన్యాయమే ముఖ్యకార్యముగాఁ గలవారు, అగు, వైరులచేతన్ = శత్రువులవలన, తనపడిన వికారప్రకారంబు=తా ననుభవించిన యపకారరీతి, అంతయున్; ఎఱింగించి, ఇట్లు, అనియెన్.

3. పరమమునీంద్రా=గొప్పమునిశ్రేష్ఠా, పుడమియున్=భూమియును, రాజ్యమును, బంధులన్=చుట్టాలను, విడిచి, మృగావళులన్=మృగముల గుంపులతో, కలసి, విపినంబులలోన్=అడవులందు; కడుకొని=మిక్కిలి, మా యట్లు=మావలె, ఇడుమలన్=కష్టములను, పడిన నరులు=అనుభవించిన నరులు, ఒరులు, కలరే.

4. అనినన్, అయ్యుధిష్ఠిరునకున్, బృహదశ్వుఁడు ఇట్లు, అనియెన్.

5. ధరణీవల్లభ = ఓపుడమిఱేఁడా, నీవు, ధర్మనిష్ఠితబుద్ధిన్ = ధర్మమునం దుంపఁబడిన తలంపుతోడ, దేవసములు = దేవతాసమానులు, అయిన, అనుజులతోన్ = తమ్ములతోను, విప్రులతోన్ = బ్రాహ్మణులతోను, రథ ఆళితోన్=రథసమూహముతోను, అరణ్య ఆవాసము చేసెదు = అడవిలోఁ గాఁపుర మున్నావు.

6. తొల్లి = పూర్వము, నరనుతుఁడు = జనులచే బొగడఁబడిన, నలుఁడు, అను, ధరణీశుఁడు = భూపాలుఁడు, రాజు, జూదము ఆడి, తన విభవము=తనకలిమిని, పుష్కరుచేతన్ = పుష్కరునివలన, ఓటువడి = ఓడిపోయి, ఒక్కరుండ = ఒక్కఁడై. కాననసీమన్=అడవులయందు. కరంబు= మిక్కిలి, ఇడుమపడఁడె = శ్రమపడలేదా ?

7. అనినన్, అది, ఎట్లు, అని, ధర్మనందనుండు, అడిగినన్, అతనికిన్, బృహదశ్వుఁడు, ఇట్లు, అనియెన్, నిషధ ఈశ్వరుఁడు=నిషధదేశపు రాజు, ఐన, వీరసేనునికొడుకు, నలుండు అనువాఁడు, అనేక యక్షౌహిణీపతి= పెక్కు అక్షౌహిణులసేనలకు రాజు, అనవరత అక్ష ప్రియుండు=ఎల్లప్పుడును జూదమం దిష్టముగలవాఁడు, అజేయుండు=(శత్రువులచే) జయింపనలవికాని, తన తేజంబునన్=తన వెలుఁగుచేత, ఎల్లరాజులన్, జయించి, బ్రహ్మణ్యుండు ఐ = బ్రాహ్మణభక్తిగలవాఁడై; బ్రహ్మ ఉత్తరంబుగాన్ = వేదములే ప్రమాణముగా, ప్రజాపాలనంబు చేయుచున్నంతన్ = జనులను పాలించుచుండఁగా.

8. అటన్=అక్కడ, (మఱొక్క దేశమున) విశ్రుతగుణ ఆఢ్యుఁడు= ప్రసిద్ధములైనసుగుణములతోఁ గూడినవాఁడగు, విదర్భ అధిపుఁడు=విదర్భ దేశపురాజు, ఐన, భీముండు, అనువాఁడు, అనపత్యుఁడు ఐ=సంతతిలేనివాఁడై, వ్రతములు=నోములు - ఒక్క ప్రొద్దులు, ఓలిన్=క్రమముగా, సల్పుచున్, దమనుఁడు అను, సన్మునిన్ = మునీంద్రుని, పత్నియున్ = భార్యయు, తానును, ఉపాసించి=కొలిచి, తత్ వరమునన్=ఆదమనముని యనుగ్రహము వలన, దమయంతి, అను కూఁతును = పుత్రికను, దమ దాంత దమనులు, అన్ సుతులన్=కొడుకులను, పడసెను. అందున్ = ఆబిడ్డలలో, కన్యారత్నము = కన్యకలలో శ్రేష్ఠురాలు, అగుదమయంతి, తాను అత్యంత...సమృద్ధిన్ - అత్యంత=మేరలేని, కాంతి=చక్కఁదనము, రూప=ఆకారము, అభిజాత్య = గొప్పవంశమునందుఁ బుట్టుటయును, విమలగుణ = నిర్మలములగు సుగుణముల యొక్క, సమృద్ధిన్ = కలిమిచేత, వెలుఁగుచున్ = ప్రకాశించుచు, సురసిద్ధ సాధ్యకన్యలట్టి సఖులు = దేవతలు మొదలగువారిబిడ్డలంబోలునట్టి చెలులు, బలసి=చుట్టుకొని, తన్నున్, కొలుచుచుండన్, అధిక విభవయుక్తితోడన్ = ఎక్కువ కలిమితోడి కూడికతో (మిగుల వైభవముతో), మహిన్ = భూమి యందు, ఒప్పుచుండెన్ = ప్రకాశించుచుండెను.

9. నలుగుణములు, దమయంతికిన్, నలునకున్, దమయంతి గుణగణంబులు = దమయంతియొక్క యన్ని మంచిగుణములరాసులును, జనులు,

ఇమ్ములన్ = బాగుగా, పొగడుటన్, ఇరువురకున్, ఎదలన్ = మనస్సులలో, కలి మనోభవవికారవిభ్రమము = మన్మథవికారచేష్ట, వెలసెన్ = కలిగెను.

10. ఒక్కనాఁడు, నలుఁడు, దమయంతీగుణబద్ధచేతస్కుఁడై = దమయంతియొక్క సుగుణములనెడి త్రాళ్లచేతఁ గట్టఁబడిన మనస్సుగలవాఁడై, మదన అనలంబు = మన్మథతాపంబును, సహింపన్, ఓపక = ఓర్వఁజాలక, ప్రమదావనంబునన్ = ఉద్యానవనమునందు, ఉండునంతన్ = ఉండఁగా, అంతరిక్ష శ్రీ కాంతాహారావళియున్ పోలెన్ = ఆకాశలక్ష్మి యనెడు స్త్రీయొక్క ముత్యాలదండలవరుసయో అనునట్లు, హంస ఆవళి = హంసలగుంపు, అవనీతలంబునకున్ = పుడమికి, అవతరించినన్ = దిగఁగా.

11. వీరుండు = మొనగాఁడయిన, వీరసేనసుతుఁడు = వీరసేనమహారాజు కొమరుఁడగు నలమహారాజు, హంసలనడబెడంగున్ = రాజహంసలయొక్క నడకసొంపును, చూచి, నగుచున్ = ఆశ్చర్యపడుచు, వానిన్, ఎగిచి ఎగిచి = తఱిమితఱిమి, అందున్ = ఆరాయంచలలో, (ఒక హంస) ఎగయక ఉండఁగన్ = ఎగిరి పోక యుండఁగా, అతిరయమునన్ = కడువడితో, ఒక్క హంసన్ = ఆ రాజహంసను, పట్టుకొనియెన్.

12. వానిన్ = ఆహంసను, విడిచిపోవఁగా, ఓపక = ఇష్టపడక, అఱచుచున్, అంతరిక్షమునను, హంసలు ఎల్లన్ = రాజహంసలన్నియు, శారద...ముఁబోలెన్ - శారద = శరత్కాలమందుఁబుట్టిన, అభ్ర = మేఘముల, శకల = తునుకలయొక్క, చయమున్ పోలెన్ = రాశివలె పిండుకట్టి = గుంపుగూడి, తిరుగుచుండెను

13. అదియున్ = ఆకట్టువడినహంసయు, తనకున్, అమ్మనుజేశ్వరుండు = ఆనృపాలుఁడు, అపాయంబు = కీడు, చేయును అకా = చేయునుగదా అని, తలఁచి, వెఱచి = భయపడి, మనుష్యవాక్యములన్ = మానవభాషతో, ఇట్లు, అనియెన్, అయ్యా, ఏను, నీకున్, ప్రియంబు = ఇష్టమును, చేసెదను, నీహృదయఈశ్వరి = నీప్రాణవల్లభ, ఐనదమయంతిపాలికిన్ = ఐనదమయంతి యొద్దకు, పోయి, నీగుణంబులు, దానికిన్ వర్ణించి, చెప్పి, ఆకన్య = ఆ

చుచు, అయ్యలన్, అపేక్షింపక, నీయందున్ = నీయందే, బద్ధఅనురాగ = ఉంచఁబడిన ప్రేమగలది (ప్రేమ నుంచునది యనుట.), అగునట్లు చేసెనన్.

14. అనినన్, విని, హంసవచనము, తనహృదయంబునకున్ = తన మనస్సునకు, అమృతధారాపాతంబునం బోలెన్ = అమృతధార కాఱినట్లు, ఐనన్ = కాఁగా, నృపనందనుఁడు, అనురక్తుఁడు ఐ = ప్రేమగలవాఁడై, దానిని, తడయక = ఆలస్యము చేయక, విడిచెను.

15. హంసపిండుతోన్ = హంసగుంపుతో, అదియును, విదర్భాపురికిన్, పఱచి = ఎగిరిపోయి, అందున్, ఉపవనంబునన్ = తోఁటలో, సఖీజనపరివృత ఐ = చెలికత్తియలతోఁ గూడినదయి, ఉన్నదమయంతి పాలికిన్, పోయి, విహరించుచుండెన్, అంతన్ = తర్వాత, ఆహంసలన్, చూచి, పరమకౌతుకంబునన్ = ఎక్కువ సంతోషముతో, వైపద్యముతో నన్వయము.

16. ఒండొరులన్ = ఒకరినొక్కరు, కడవన్ కన్ = దాఁటునట్లు, ఆ ఉవిదలు ఎల్లన్ = ఆ స్త్రీలందఱు, పఱచి, ఒక్కొక్క కలహంసన్, పట్టుకొనినన్, అందున్ = ఆహంసలలోపల, నలుచేతన్, విడువంగఁబడినహంస, చెలువముగన్ = తిన్నగా, దమయంతిచేతన్ = దమయంతి చేతిలో, పట్టువడియెన్ = చిక్కెను.

17. దమయంతికిన్, నలునకున్, సంగమకారణదూత = చేరికకు హేతువయినట్టి దూత, అయినకలహంస, మనోజ్ఞ మనుష్యవాక్యములన్ = ఇంపయినమానవుల పలుకులతో, ఆదమయంతికిన్, హర్షము = సంతోషము, ఎసఁగన్ = హెచ్చునట్లు, తాన్ = ఆహంస, ఇట్లు అనియెన్.

18. నీహృదయ ఈశ్వరుండు = నీమనోనాయకుఁడు, ఐన నలునొద్ద నుండి, వచ్చితిని, అపార...ముందున్ - అపార = అంతములేని, పారావార పర్యంత = సముద్రములవఱకునుండు, మహీతలంబునన్ = భూమియందు, నా చూడని రాజులు = నేను చూడని నృపాలురు, లేరు. సర్వగుణసౌందర్యంబులందున్ = అన్నిసుగుణములందును, అందమునందును, ఎవ్వరు, నలున్ పోలరు = నలునితో సాటిగారు.

19. నీవు, నలునకుఁ, పేర్మితోఁ = మక్కువతో, దేవివి=పట్టపురాణివి, ఐనఁ గాక = అయిననే కాని, నీ...వళులు - అవి, నీ నీయొక్క, సముజ్జ్వల=వెలుఁగునట్టి, రూప=ఆకారము, కాంతి=అందము, విభవ=కలిమి, నిత్య=ఎడతెగని, సౌభాగ్యభాగ్య = అదృష్టము, అభిజాత్య=గొప్పవంశమునందుఁ బుట్టుక, భద్రలక్షణ=శుభలక్షణములు అను వీనియొక్క, ఆవళులు = సమూహములు, సఫలంబులు=సార్థకములు, అగునె ? (కావు అనుట.)

20. నీవు, నారీరత్నంబవు = స్త్రీలలో నుత్తమురాలవు, అతండు, పురుషశ్రేష్ఠుఁడు, మీయిద్దఱ సమాగమంబు = మీయిద్దఱికూడిక, అన్యోన్యశోభాకరంబు=ఒండొరులకుఁ గాంతిని గలిగించునది, అగును, అనినఁ, విని, సంతృప్తహృదయ యై = మనస్సునందు సంతోషమందిన దయి, దమయంతి, దానికిఁ, ఇట్లు, అనియెఁ.

21. ఆరాజుగుణములు, నాకుఁ, ఎఱింగించినట్టుల = తెల్పినట్లే, నన్నుఁ (నాగుణములను), ఆరాజునకుఁ, ఎఱిఁగించి, ఆరంగఁ=నిజముగా, కరుణ=దయ, నాయందుఁ, కావింపుము. అనవుడుఁ, నిషధదేశమునకుఁ, అరిగి, హంస, వీరసేనజునకుఁ = నలునకు, దానిగుణరూపవిభవముల్=ఆస్త్రీయొక్క మంచిగుణములు చక్కనిరూపము వీనియొక్క యతిశయత్వమును, చెప్పెను.

22. అంతఁ (అట్లు చెప్పినతర్వాత).

23. నలదమయంతులు, ఇద్దఱు, మనసిప్రభవ అనలబాధ్యమానులై= మన్మథసంతాప మనెడి వేఁడిమిచేత మాడినవారలై, విలసత్ నవ నందనంబులఁ=అందములైయుండు క్రొత్తయుద్యానవనంబులయందును, నళినదళంబులఁ=తామరతూండ్లచేతను, ఘనసారపాంసులఁ=కర్పూరపుధూళులచేతను, చందనచారుచర్చలఁ = మనోహరమైన గంధపుఁ బూఁతలచేతను, దీర్ఘవాసరనిశల్=నిడివియైన రేలుం బగళ్లను, సలిపిరి=చేసిరి. (తామరపువ్వులు గంధపుఁ బూఁతలు మొదలగునవి తాపము నణఁచునవి గనుక నీయుపచారములచే రేలుంబగళ్లొకరి నొకరు స్మరించుచునే యుండిరి యని భావము.)

24. ఇట్లు. ఇద్దఱు అన్యోన్యరూపగుణశ్రవణసంజాతప్రీతులై = ఒండొరులగుణముల యాలకింపులచేఁ బుట్టిన యనురాగము గలవారయి, ఉండునంతన్=ఉన్నప్పుడు, అంతః...వదన-అంతఃకరణ = మనస్సునందు, సంతత=చక్కఁగా వ్యాపించియుండు, మనోజాత=మన్మథవికారమువలనఁ గలిగిన, సంతాప=వేఁడిమిచేత, వివర్ణ=కాంతిలేని, వదన=మోముగలది, అయిన, ఆదమయంతిన్, చూచి, భయ...దయలు, భయ=వెఱపుచేతను, సంభ్రమ = తొత్తరపాటుచేతను, ఆక్రాన్త = చుట్టుకొనఁబడిన, హృదయలు = మనస్సుగలవారు, అగుచున్, సఖీజనంబులు, ఎల్లన్=చెలికత్తెలందఱు, ఆకోమలివృత్తాంతంబు, అంతయున్, భీమునకున్ =దమయంతి తండ్రికి, ఎఱిఁగించి, ఇట్లు, అనిరి.

25. ధరఅధినాథ = ఓపుడమిఱేఁడా, లతాంగి = తీఁగవంటి మేను గలది (దమయంతి), కలహంస, పలికిన పలుకులు, గణియించున్ = ఎంచును. వడిన్, దానిపోయినవలను = ఆహంస ఏఁగినతట్టునకే, చూచున్, సఖులతోన్=చెలికత్తెలతో, పలుకదు, తాను, అనుదినంబు=ప్రతిదినమును, చారువిభూషణ ఆహారవిహారశయ్యా-ఆసనభోగంబులందున్=సొగసైన సొమ్ములు దాల్చుట, మంచిభోజనము చేయుట, వేడుకయిన ఆటలాడుట, మెత్తని పాన్పులందుఁ బరుండుట యనుసౌఖ్యము లనుభవించుటయందు, విముఖి=ఆసలేనిదై, రేయుఁబగలున్, నిద్రయున్, ఎప్పుడును, ఎఱుఁగక, దమయంతి, నలుఁడు, అను, ధరణినాథునందున్=రాజునందే, బుద్ధి, నిల్పి, కందర్పబాధిత = మదనివేదనచే నొచ్చినది, అగుచున్, ఉన్నయది, ఉరుగుణఆఢ్యులన్=గొప్పసుగుణములచే నిండినవారగు, ఒరులన్=ఇతరులైన, ధరణిపతులన్ = రాజులను, (వారు) ఎంత విభవయుక్తులు ఐనన్ = ఎంతసంపద గలవారైనను, వినన్, ఒల్లదు=ఇష్టపడదు.

26. అనినన్, విని, భీముండు, ఏమి, చేయుదును. ఎవ్విధంబునన్= ఏరీతిగా, ఆమ్మహీపతిన్=ఆనలమహారాజును, ఇటకున్, రావింపన్ అగునో=

రప్పింపవచ్చునో (ఓ సందేహార్థకము), అని చింతించుచున్ = వగచుచు, సంప్రాప్తయౌవన=వయస్సువచ్చినది, ఐన, కూఁతున్=దమయంతిని, చూచి, అప్పుడు.

27. ఆవైదర్భుఁడు = ఆవిదర్భదేశపురాజు, నిఖిలధరావలయము లోనన్=సకలభూమండలమునందు, కలుగు=ఉన్న, రాజన్యులన్=రాజులను, నానావిషయఅధీశులన్ = అన్నిదేశములరాజులను, తత్ స్వయంవరవ్యాజమునన్=ఆదమయంతియొక్క స్వయంవర మనెడి నెపముచేత, రావించెను = పిలిపించెను.

28. మనుజ ఈశ్వరులు - ఎల్లన్ = రాజులందఱును, సైన్యస్యందన ఘట్టనన్=సేనలయొక్కయు, రథములయొక్కయు త్రొక్కుడుచేత, అవనితలము = భూమి, తల్లడపడన్=అదరునట్లు బోరనన్ = వేగముగా, దమయంతీస్వయంవరము నకున్, ఒప్పన్ = బాగుగా, చనుదెంచిరి = వచ్చిరి.

29. తత్సమయంబునన్ = రాజులు దమయంతీస్వయంవరమునకు వచ్చునపుడు, పర్వతనారదులు = పర్వతుఁడు నారదుఁడు అను, పురాణమునులు=పూర్వులగు మహర్షులు. భూలోకంబు ఎల్లన్, భ్రమరి=తిరిగి, ఇంద్రలోకంబునకున్, పోయినన్ = పోఁగా, ఇంద్రుఁడు, వారిన్, పూజించి, భూలోకంబునన్, కుశలవార్త=క్షేమసమాచారము, ఇది, ఎట్లు=దీని కేమి కారణము? ధర్మపరిపాలనపరులై=క్షత్రియధర్మము గాపాడఁగోరికగలవారై, వీరులు ఐ=శూరులై, రణనిహతులు ఐ=పోర సీల్గిన, రాజులు, అతిశయలోక సుఖంబులు=శాశ్వతములైనస్వర్గాదిలోకంబులం దనుభవింపఁదగిన సౌఖ్యములను, అనుభవింపన్, అతిథులై = విందులుగా వచ్చినవారై, ఇందులకున్= ఇచ్చటికి, ఎంతకాలంబు, అయ్యెను. దానికారణంబు, ఏమి, అనినన్, అయ్యింద్రునకున్, నారదుండు, ఇట్లనియె.

30. నర...కన్యకలకంటెన్ = మనుష్యులు సిద్ధులు, సాధ్యులు, విద్యాధరులు, వేల్పులు మొదలగువారి కన్యకలకంటె, దమయంతి అ, సుందరి=అందకత్తె. ఇప్డు, మహిన్=భూమియందు, దానిసుస్వయంవరము = ఆ

దమయంతియొక్క చక్కని స్వయంవరము, అరుదై=వింతయై, వర్తిల్లుచున్న యది = నడుచుచున్నది.

31. అందులకున్=ఆస్వయంవరమునకై, ధరణిన్ = భూమియందు, కలనృపనందనులు ఎల్లను = ఉన్నట్టిరాజపుత్రులందఱును, ముదంబునన్ = సంతోషముతో, పోయెడు వేడ్కన్ = పోవునట్టి యుత్సాహముతో, తమలోన్=వారిలో, కడున్ నెయ్యమునన్ = ఎక్కువ చెలిమిచేత, కయ్యములు=యుద్ధములు, క్రందుగన్=తఱచుగా, లేకున్న వారు=చేయకున్నారు.

32. అనినన్, విని, ఇంద్రుఁడును, లోకపాలవరులును = లోకపాలకులలో శ్రేష్ఠులగు యమ వరుణ కుబేరులును, తత్ ఆలోకనకౌతుకంబునన్= ఆదమయంతియొక్క (ని) చూచుటయందలి యపేక్షతో, కనక...ధులై- కనక=బంగారుతోఁజేయఁబడి, రత్న=రత్నములచేఁబొదుగఁబడినవై, రమ్య = అందములైన, విమాన = ఆకాశయానములను, ఆరూఢులు ఐ = ఎక్కినవారలయి, భూలోకంబునకున్, వచ్చి, దమయంతీస్వయంవరమునకున్, పోయెడు వానిన్=పోవువానిని, ఆదిత్యులలోనన్=పన్నిద్దఱు (12) సూర్యులలోపల, విష్ణుండునుంబోలెన్=విష్ణువనువానివలె, తేజస్ అధికుండయినవానిని=ఎక్కువగాఁ బ్రకాశించువానిని, అనన్య...విభవంబునన్-అనన్యసాధారణ = ఇతరులకులేనట్టి, రూపవిభవంబునన్ = సౌందర్యాతిశయముచేత, రెండవమన్మథుండునుంబోనివానిన్=రెండవమన్మథుఁడో యనఁదగినవానిని, నలున్, కని= చూచి, అంతరిక్షంబునన్ = ఆకసమున, విమానంబులు, నిలిపి, భూతలంబునకున్, వచ్చి, వానికిన్ = వానితో, ఇట్లు, అనిరి.

33. నిత్యసత్యవ్రత=ఎడతెగక నిజముపల్కుట యనునియమముగల, నిషధేశ=ఓనిషధదేశాధిపా, నీవు, మాకున్,అమరంగన్=చక్కఁగా, దూతవు ఐ, అభిమతంబు చేయుము=ఇష్టము నెఱవేర్పుము. నావుడున్=అని యడుగఁగా, చెచ్చెరన్ = వేగిరముగా, అట్లులచేసెదను. మఱి=అయిన, నాకున్, చెపుడు అ = చెప్పుడీ. మీరలు, ఎవ్వారలు = ఎవరు, ఏను, మీకున్, ఇమ్మంబుగాన్, దూతను ఐ, ఏమి, చేయుదును. అనినన్, అతనికిన్, అమరేశ్వ

రుఁడు=ఇంద్రుఁడు, ఇట్టులు. అనియెన్, నేను, ఇంద్రుండను. వీరు, దిక్పాలురు = దిక్కులేలువారు, విదితయశులు = ప్రసిద్ధికెక్కిన కీర్తి గలవారు, ధరణిన్, ఒప్పుచున్న = జరుగుచున్న, దమయంతి సుస్వయంవరమున్, చూచువేడ్కన్, వచ్చియున్నవారము. ఈవు, మమ్మున్, నామధేయకీర్తనములన్ = పేరులుపెట్టి పిలుచుటచేత, ఎఱిఁగింపుము = తెలుపుము.

34. అట్లుఐనన్=నీ వట్లుచేసితివేని, ఆకోమలి = ఆదమయంతి, మాయందున్, తనవలచువానిన్ = తాను గోరినవానిని, వరించున్ = కోరును. ఇంద్రునకున్, నలుఁడు, కృతాంజలి ఐ=చేతులు జోడించుకొన్నవాఁడై, ఇట్లు, అనియెన్.

35. నన్నున్, ఏకార్థసమవేతున్ = అదేపనితో వచ్చినవానిని గా, ఎఱిఁగిఎఱిఁగి=తెలిసితెలిసి, ఇట్టిపనికిన్, పనుపన్=పంపుట, పాడిఅయ్యె = న్యాయమటయ్యా. అనినన్, ఉత్సుకుండవై = వేడ్కతోఁగూడినవాఁడవై, ఏల, చేసెదను, అంటివి, నీకున్, చేయక ఉండన్ = చేయకయుండుట, అగునే = యుక్తమగునా.

36. నిన్ను, నిత్యసత్యనిరతున్-కాన్=ఎడతెగక సత్యము పలుకుటయందే యాసక్తునిఁగా, ఎఱిఁగి, ఇక్కార్యంబునకున్, వలను=ఉపాయము, కలుగుట=ఉండుట, ఎఱిఁగి, దూతభావము = దూతకృత్యము, అపేక్షించి = కోరి, పనుపవలసెన్ = పంపవలసివచ్చెను. దేవహితమున్=దేవతలకుఁ గావలసిన, దీనిన్=ఈపనిని, తీర్పవలయున్ = నెఱవేర్పవలయును.

37. ఆయుధీయసురక్షితంబు = ఆయుధములను ధరించిన భటులచేఁ జక్కఁగాఁ గాపాడఁబడినది, ఐన, రాజగృహంబు = రాజునంతఃపురంబును, ఎట్లు, చొఱనగున్=ప్రవేశింపవచ్చును, అని, శంకింపవలదు = సందేహపడవలదు. దమయంతీనివేశంబున్ = దమయంతియొక్కయింట (ప్రవేశించునపుడు) నిన్ను, ఎవ్వరు, వారింపన్=అడ్డగించుటకు, ఓడుదురు = చాలరు. అనిన, శక్రవచనంబులన్=ఇంద్రునిమాటలచేత, అశంకితుండై=భయములేని

వాఁడై నలుఁడు, ఒక్కరుండ=ఒక్కఁడే, విదర్భాపురంబునకున్, పోయి, దమయంతిగృహంబు చొచ్చి = దమయంతి యంతఃపురంబునఁ బ్రవేశించి.

38. హంసచేన్=హంసవలన, తనవినినంతకంటెన్=తానువిన్నదాని కంటె, రూపవిభవ అతిశయములన్=సౌందర్యసంపదల హెచ్చుతో, వెలయు దానిని = ప్రకాశించునదియు, సురకన్యకలయట్టి=దేవతా స్త్రీలను బోలినట్టి, సురుచిరశతకన్యకాళి చేన్ = మిక్కిలి యందకత్తెలైన నూర్వురుపడుచు లగు చెలికత్తెలచే, పరివృత ఐనదానిని = చుట్టఁబడినదియు, హృదయేశుఁడు=తన మనోవల్లభుఁడు, ఐన, తన్నున్ (నలుని పేరును అనుట), ఎప్పుడున్ = ఎల్ల ప్పుడు, వినుచున్కిన్ = వినుచుండుట చేత, అలయక = శ్రమపడక, ఆశ్వాసిత ఐనదానిని = ఊఱటనొంది యుండునదియు నైన, దమయంతిని, చూచి, నలుండు, కందర్పశర ఆవిద్ధుఁడు = మన్మథబాణములచేఁ గొట్టఁబడినవాఁడు, అంతన్=తర్వాత, అతనిన్, చూచి, ఇతఁడు=ఈయగపడువాఁడు, అపూర్వ మనుజుఁడు = క్రొత్త మనుష్యుఁడు, ఎందుండి = ఎక్కడనుండి, వచ్చెనో, అనుచున్=అవరిపడి, అపుడు, లతాంగులుఎల్లన్=స్త్రీలందఱు, ఆసనంబులను= తమకూర్చున్నతావుల నుండి, డిగ్గి=దిగి, మనంబులందున్ = మనస్సులలో, హర్షము=సంతోషము, ఎసఁగన్ = హెచ్చఁగా, ప్రత్యుద్గతలు ఐరి = ఎదు ర్కొనిరి.

39. దమయంతి, మనోభవనిభున్=(రూపమున) మన్మథునితో సమా నుఁడును, అమర ఇంద్ర ప్రతిమున్=(పరాక్రమమున) దేవేంద్రునితోఁ దుల్యుఁ డును, దినకర ఆభున్ = (ప్రతాపమున) సూర్యునితో సాటియైనవాఁడును, సుధారుక్సమున్=(ఆహ్లాదము గలిగించుటయందు) చంద్రునితో సమానుఁ డును, వరుణసమున్ = (దయయందు) వరుణునిఁ బోలువాఁడును. ధనద ఉపమున్ = (భాగ్యమునందు) కుబేరుఁడే సాటిగాఁ గలవాఁడును, అశ్వి సమానున్=(చక్కఁదనమున) నశ్వినీదేవతలతో నీఁడగువాఁడును, ఐన, నిషధ పతిన్=నిషధదేశము నేలిక యగు, నలున్, చూచి, వైవద్యముతో నన్వయము.

40. వారిరుహనేత్ర=కమలములంబోలుకన్నులు గలదగు దమయంతి, మదన ప్రేరిత యై=మన్మథునిచేఁ బురికొల్పఁబడినదై, లజ్జ ఉడిగి=సిగ్గుమాలి, భీతిల్లక=భయపడక, బృందారకమూర్తికిన్ = దివ్యశరీరముగలవాఁడగు, రాజకుమారునకున్=నలునకు, మందమంద మృదు ఉక్తిన్ = మిక్కిలితిన్ననైన యింపుమాటలతో, ఇట్లు, అనియెన్.

41. నీవు, మహానుభావుఁడవు=ఎక్కువ మహిమ గలవాఁడవు, ఇందులకున్=ఇచ్చటికి, ఏమికారణంబునన్=ఏనిమిత్తముచేత, ఏకతంబు అ=ఒంటరిగా, వచ్చితివి, ఇది=ఈయంతఃపురము, అత్యుగ్రశాసనుఁడు=మిక్కిలి కఠినముగా దండించువాఁడు. ఐన మదీయజనకునిచేన్ = ఐన నాతండ్రిచేత. సురక్షితంబు అగుటన్ = పదిలముగాఁ గాపాడఁబడునదగుటచేత, ఎవ్వరికిన్, చొరన్ = లోపలికివచ్చుటకు, అశక్యంబు = వీలుగానిది. దీనిన్=ఈయంతిపురంబును, ఎవ్వరు, ఎఱుఁగకుండన్ = తెలియకుండునట్లుగను, చొచ్చితివి = ప్రవేశించితివి. నాకున్, మనోవేదనాపివర్ధనుండవు ఐన=మనస్సులోసంతాపమును పెంచువాఁడవు అయిన, నీ తెఱఁగు = నీవర్తమానము, ఎఱిఁగింపుము. అనినన్, దానికిన్, నలుఁడు, ఇట్లు, అనియెన్.

42-43. ఇంతి = ఓదమయంతీ. ఏను, దేవదూతను, నలుఁడు అను వాఁడను, ఇంద్ర ధనద వరుణ యములు=ఇంద్రుఁడు కుబేరుఁడు వరుణుఁడు యముఁడును, నీస్వయంవరమున్, నెమ్మితోన్ = ప్రీతితో, చూడంగన్ = చూచుటకు, అరుగుదెంచి = వచ్చి, అబల = ఓస్థైర్యము లేనిదానా, నన్ను, మున్ను = ముందుగా, నీయొద్దకున్, పుత్తెంచిరి=పంపిరి, మాయందున్=మా లోపల, ఒక్కరుని=ఒకనిని, ఇష్టమతిన్=అపేక్షగల బుద్ధితో, వరియింపన్= కోరుటకు, తోయజముఖిన్ = తామరపువ్వుంబోలు మొగము గల యోదమయంతిని, ప్రార్థింపుము. మా యందఱ ప్రియము = మాయందఱి కోరికను, సంప్రీతిన్ = ఇష్టముతో, ఒనర్పుము అ = చేయుము సుమీ.

44. అని, పంచినన్ = పంపఁగా, తత్ప్రభావంబునన్ = వారియను గ్రహమువలన, అలక్షితుండనై = ఇతరులకుఁ గనఁబడనివాఁడనై, వచ్చితిని,

ఇంద్రాదులకున్=ఇంద్రుఁడు మున్నగువారియొక్క, ప్రియంబు = ఇష్టమును చేయుము=నెఱవేర్పుము. అనినన్, దమయంతి, అవనత వదన ఐ=తలవంచుకొన్నదై, తొల్లి=మునుపు, హంసచేతన్=హంసమూలమున, నలున్-(నలుని గుణముల నుట) విని, వానియందున్ అ = ఆనలునియందే, బద్ధ అనురాగ అయి=ప్రేమను బంధించినదై, నవయుచున్నయది = చిక్కిపోవుచున్నట్టిది. అపుడు, అతనిని ఎఱిఁగి = నలుఁ డని తెలిసికొని, తద్వచనశ్రవణదుఃఖాయమానమానస అగుచున్-తత్=ఆనలుని, వచన=మాటలయొక్క, శ్రవణ=వినుటచే, దుఃఖాయమాన=దుఃఖము గలదగుచుండు, మానస అగుచున్=మనసు గలదై. ఇట్లు, అనియెన్.

45. ఏను, ఏడన్ = ఎచ్చట, ఇంద్రాదులు=ఇంద్రుఁడు మున్నగువారు, ఏడన్=ఎచ్చట, వారలకున్, ఎప్పుడున్, మ్రొక్కుదును, నేను. నీధనమ=నీయొక్క ధనంబయినదానను. భూనాథ=ఓరాజా, నీగుణంబులు = నీసుగుణములు, హంసచేతన్ = హంసవలన, మనంబునన్, నిల్పియున్నదానను = ఉంచుకొనియుండుదానను, భవన్నిమిత్తంబునన్ = నీరాకకై, ఇట్లు, అఖిలధారుణీనాథ సార్థంబు = రాజు లందఱియొక్క కూటమును, ఇప్పుడు, రావింపన్ కాన్ వలసెన్=రప్పింపవలసి వచ్చెను. లోకఖ్యాతకీర్తి=జగమెల్లఁ ప్రసిద్ధిచెందిన పేరుగల యోనలుఁడా, కరుణించి = దయతలఁచి, ఇందున్=ఈనాకు, పతిబుద్ధిన్ = మగం డనెడితలంపును, కావింపుము=ఉంచుము.

46. నీవు, దీనికిన్, ఒడంబడనినాఁడు = ఒప్పుకొననప్పుడు, రజ్జు... లంబులన్-రజ్జు = త్రాళ్లచేతనో (ఉరిపోసికొనియో), విష = గరళముచేతనో (విసము మ్రింగియో). అగ్ని = నిప్పుచేతనో (చిచ్చున నుఱికియో). జలంబులన్ = నీటిచేతనో (నూయి మొదలగువానియందుఁ బడియో), ప్రాణత్యాగంబు చేసికొందును = ప్రాణములను విడిచెదను. అనినన్, దానికిన్, నలుఁడు, ఇట్లు, అనియెన్.

47. భూరిసత్త్వులు = ఎక్కువ బలిమిగలవారు, సర్వలోకవిభుల్ = అన్నిలోకములకును ప్రభువులు, విభూతిసమృద్ధులు = ఐశ్వర్యము గలవారు, ఇద్ధ ఉరుకీర్తులు=ప్రసిద్ధికెక్కిన గొప్ప పేరుగలవారయిన, అమరఉత్తముల్ = దేవతాశ్రేష్ఠులు, నిన్ను, కోరుచున్నవారు, సురలు = వేల్పులు, నీకున్ - ప్రసన్నులై=నీయెడఁ బ్రేమగలవారయి, ఉండఁగాన్, వారి పాదరజంబున్ - పోలనివానిన్=వారియొక్క కాలిదుమ్ముతో సాటికానివానిని, మనుష్యున్ = మానవుని, సంసారిన్ = కుటుంబిని, కోరఁగన్=కోరుట, చన్నె=తగుం క్షమా !

48. తరుణీ=ఓజవ్వనీ, దేవతలకున్=వేల్పులకు, అప్రియంబులు = అనిష్టములు, కావించి = చేసి, మనుష్యులు, ఇలన్ = పుడమియందు, అధమగతులు = నీచగతి గలవారు, అగుదురు. కావునన్ వారికిన్ = ఆవేల్పులకు, ఇష్టము, కావింపుము = చేయుము. నన్నున్, ప్రీతిన్=సంతసముతో, కావుము = రక్షింపుము.

49. అనినన్, దమయంతి, నయన అంతర్గళిత బాష్పధారాకలిత కపోలయుగళ-నయన = కన్నులయొక్క, అంతః = లోపలినుండి, గళిత = కాఱిన, బాష్ప=కన్నీటియొక్క, ధారా=ధారలచే, ఆకలిత=అంతటనిండిన, కపోల = చెక్కిళ్లయొక్క, యుగళ = జంటకలది, అగుచున్; పెద్దయున్, ప్రొద్దు = చాలసేపు, చింతించి = ఆలోచించి, నీయభిప్రాయంబునకున్ = నీతలంపునకు, నిరపాయంబు = చెఱుపులేనియట్టి, ఉపాయంబున్ = తంత్రమును, కంటిని = కనుఁగొంటిని, ఇంద్రాదులు, స్వయంవరంబునకున్, వచ్చెదరేని = వచ్చునెడల, వారిసన్నిధిని అ=వారియెదుటనే, నిన్నున్, వరియించెదను = కోరెదను. అట్లయినన్, నిర్దోషంబు = దోషములేమి, అగును. అనినన్, నలుండు, లోకపాలుర పాలికిన్ = లోకపాలురవద్దకు, చని, దమయంతి, పలికినవిధంబున్=చెప్పినరీతిని, చెప్పెను. అంతన్ = తరువాత, పుణ్యతిథినక్షత్ర ముహూర్తమునన్ = శుభకరమైన తిథినక్షత్రములతోఁ గూడిన శుభముహూర్తమున, దమయంతీస్వయంవరంబు, ప్రవర్తిల్లినన్ = జరుగఁగా.

50. నళినదళనేత్ర=తామరరేకులంబోలుకన్నులుగల యాదమయంతి, నలుని అ కాని=నలునినే తప్ప, (ఒరులను) వరియింపదు-అంట = వరియింప దంట, చూతము. అనుచున్, అమరవరులు=వేల్పులలో మేటులు, నలువురును, కడఁగి=ప్రయత్నముతో, నలరూపములన్=నలునివేషములతో (కూడి), అతి మదమునన్=ఎక్కువ సంతసముతో, ఆ స్వయంవరమునకున్, వచ్చిరి.

51. అంతన్ = ఇట్లు ఇంద్రాదులు రాఁగా.

52. అంబుజ అక్షి=కమలంబులంబోలు కన్నులుగలదగు, దమయంతి, సిత...హస్త ఐ - సిత = తెల్లనైన, పుష్పదామ = పువ్వులసరములచేత, అభిశోభిత=చక్కఁగ నలంకరింపఁజేయఁబడిన, హస్త ఐ=కరముగలదై (చేతియందుఁ దెల్లనిపూవులు గ్రుచ్చినసరములు పట్టుకొన్నదై)ఁ చనుదెంచి = వచ్చి, అమ్మహో...నివహంబున్-అమ్మహోత్సవ=ఆస్వయంవరం బను వేడుకయొక్క, దర్శన=చూచుటకై, ఆగత=వచ్చిన, రాజన్య=రాజులయొక్క, నివహంబున్= సమూహమును, నెమ్మితోడన్ = ప్రేమతో, ఈక్షించి = చూచి, నలువురు వేల్పులు=ఇంద్ర యమ వరుణ కుబేరు లనెడి నలువురు దిక్పాలురును, నలున్, తోట్రి=పోలి (నలునివలె.) అప్పుడు, ఏక ఆకారులు ఐ = ఒకటే యాకారము గలవారై, ఉన్నన్, అందున్ = వారిలో, నలునిన్, ఏర్పరింపఁగన్=కనుఁగొనుటకు, నేరక = చాలక, ఇంద్రాదులను = ఇంద్రుఁడు మొదలగువారిని, నలున్, ఎఱుంగు, ఉపాయము, ఇంకన్, ఎద్దియొక్కొ = ఏదో, అనుచున్, సంశయ ఆకుల ఆత్మ ఐ=సంశయముచేఁ గలవరపడిన మనస్సుగలదై, సురలార = ఓ దేవతలారా, నలున్, ఎఱుంగువిధము, నాకున్, చేకూఁడదు = తెలియఁ జెప్పుఁడు. ఆత్మరూపధరులరు=నిజరూపమును దాల్చినవారలు, అగుఁడు, అని తన మనములోనన్, పరిదేవనంబు చేసెను, చింతించెను=వగచెను.

53. దేవతలు, దానిపరిదేవనంబు=ఆదమయంతియొక్క చింతను, విని, కరుణించి=దయతలఁచి, అనిమిషలోచనంబులు - అనిమిష = ఱెప్పపాటులేని, లోచనంబులు = కన్నులును, అస్వేదగాత్రంబులును = చెమటగాఱని మేను

లును, ఒప్పన్=ప్రకాశింపఁగా, అవనీతలంబున్=భూమిని, ముట్టక=తాఁకక, ఆసన్నులై=సమీపించి, నిలిచిరి. అంత, లోకపాలురును, భూలోకంబునన్, కల=ఉండు, రాజలోకంబును=రాజులసమూహమును, ఆలోకించుచుండఁగ్ = చూచుచుండఁగా, పుణ్యశ్లోకుండు = పావనకీర్తిగలవాఁడు. అయిన, నలున్, ధర్మవిధానంబునన్ = శాస్త్రపద్ధతిని, వరియించి = కోరి, దమయంతి, తదీయ స్కంధంబునన్ = ఆనలుని భుజమున, సుగంధికుసుమదామకంబు పెట్టెన్ = కమ్మనితావి గల పూవులసరంబు వేయఁగా.

54. దేవకలసాధువాదముతో = వేల్పులయొక్క బాఁగుబాఁగను ధ్వనులతో, విప్ర ఆశీరవంబుతోన్ = బ్రాహ్మణుల యాశీర్వాదధ్వనులతో, బహుతూర్య ఆరావంబులు = పెక్కువాద్యముల మ్రోఁతలు, పారావార రవంబున్ పోలెన్ = సముద్రముయొక్క మ్రోఁతవలె, అనివార్యంబు ఐ = అడ్డులేక, చెలఁగెను = రేఁగెను; అతిశయించెను.

55. ఇట్లు, అపూర్వస్వయంవరలబ్ధ = క్రొత్తగావచ్చిన (సాటిలేని) స్వయంవరమునందుఁ బొందఁబడినది. అయిన దమయంతిన్, అత్యంతవిలాసంబుతోన్=ఎక్కువవేడ్కతో, వివాహంబు అయిన ఆనలునకున్, మెచ్చి, వాని యజ్ఞంబులందున్ = ఆనలమహారాజుచేయు యజ్ఞంబులందు; నిజరూపంబుతోన్=స్వస్వరూపంబుతో, (దేవతలగ్నిముఖులై యాగంబులందు హవిర్భాగములను గొనుచుందురు. ఇంద్రుఁడు స్వస్వరూపముతోనే వచ్చి హవిర్భాగంబు గొనునట్లు నలునకు వరంబొసంగుట విశేష మని యెఱుఁగవలయును.) హవిర్భాగమును=హవిస్సును, కొనను = తీసికొనుటకును, అగ్నియు, వరుణుండును, వాని వలచినచోటన్ అ=అతఁడు కోరినస్థానమునందే, అనల ఉదకంబులు=నిప్పును నీటిని, ఉత్పాదింపను=కలిగించుటకును, (అగ్ని నిప్పుపుట్టించుటకును, వరుణుండు నీటి నుత్పాదించుటకు నని క్రమాన్వయము.) ధర్మ-డు= యముఁడు, వానిచిత్తంబు=ఆనలుని మనస్సు. ధర్మువునందున్ అ=ధర్మమునందే, వర్తిల్లను=చొచ్చుటకును, ధనదుండు=కుబేరుఁడు, ధనసంచయంబులు=ద్రవ్య

రాసులు, అక్షయంబులు=తఱుగనివి, అగునట్లుగాన్, వరంబులు, ఇచ్చి, దేవలోకంబునకున్ = స్వర్గమునకు, అరుగువారు = పోవుచుండువారు (పోవుచుండఁగా నడుట), ఎదురన్=ఎదుట, ద్వాపరంబుతోన్ = ద్వాపరపురుషునితోకూడ, వచ్చుకలిన్ = వచ్చునట్టి కలిపురుషుని, కని, శక్రుండు=దేవేంద్రుఁడు, ఇది ఏమి = ఈవచ్చుటకుఁ గారణ మేమి? ఎందులకున్ = ఎచ్చటికి, పోయెదవు; అని, అడిగినన్, ఆ ఇంద్రునకున్, కలి, ఇట్లు, అనియెన్.

56. అవనిలోన్=భూలోకంబున, దమయంతీ స్వయంవరంబు, విస్తరిల్లుట = విశేషవైభవముతో నడుచుట, విని, కడు వేడ్కతోడన్=ఎక్కువ యాతురముతో, నేను, దమయంతిచేన్, వరియింపఁబడుదును, అని, ఆసన్ చేసి=కోరికపడి, తదర్థమై=ఆ స్వయంవరమునిమిత్తము, అరిగెదను.

57. అనిన్, అందఱున్=దిక్పాలురందఱు, నగి=నవ్వి, నీవు, అందులకున్, ఏల, పోయెదవు, ముందఱ=మునుపే, (అది) నివృత్తంబు అయ్యెన్ = జరిగిపోయెను. ఆకోమలి=ఆయువతి, ఒరులన్=ఇతరులను, ఎవ్వరిన్, మెచ్చక, నలుఁడు అనువానిన్, వరించెను = కోరెను. అనినన్, కలి, కరంబు=మిక్కిలి, ఆసలుసనన్, దమయంతికిన్, రాజ్యపరిత్యాగంబును = రాజ్యభ్రంశమును, పరస్పరవియోగక్లేశంబును = ఒండొరుల యెడఁబాయుటవలని త్రిప్పటలను, చేసెదను = కలిగించెదను. అని నిశ్చయించి, వానిన్, అక్షరతున్ కాన్ = పాచికలాటయందు ఆసక్తిగలవానినిగా, ఎఱిఁగి, అక్షంబులన్ = పాచికలందు, చొచ్చియుండన్=ప్రవేశించియుండుటకు, ద్వాపరంబున్, పనిచి = ఉత్తరువుచేసి, నలుఁడు, చేయుచున్న, అశ్వ...లయం-అశ్వమేధఆదిక=అశ్వమేధయాగము మొదలైన, అనేక=విస్తారమైన, భూరి=అపారమైన, దక్షిణ = దక్షిణలుగల, మహాక్రతువులయం=గొప్పయాగములయొక్కయు, జపహోమదాన ఆది ? విధపుణ్యకార్యంబులయం =జపములు హోమములు దానములు మొదలగు నానావిధములైన పుణ్యకార్యములయొక్కయు, కారణంబునన్ = నిమిత్తముచేత, చొరన్=నలునందుఁ బ్రవేశించుటకు, అవసరంబు. కానక = పడుగానక, అంతరంబు = సందు, అన్వేషించుచున్ = వెదకుచు, పెద్ద

కాలంబు=చాలదినములు, ఉండి, ఒక్కనాఁడు, అతఁడు, అశుచియై = అపరిశుద్ధుఁడై. మఱచి = జ్ఞప్తితప్పి, సంధ్యోపాసనంబు = సంధ్యావందనంబు, చేసినన్ = చేయఁగా, ఉపలబ్ధఅవసరుండు ఐ=సందుగనిపెట్టినవాఁడై, కలి, నలునందున్, ప్రవేశించి, పుష్కరుండు, అనువానిపాలికిన్, పోయి, తన్నున్-ఎఱింగించి=తాను కలిపురుషుఁ డని తెలిపికొని, నీవు, నలునితోన్, జూదంబు, ఆడి, వాని రాజ్యంబు, సర్వంబున్ = అంతయును, ఒడిచికొమ్ము=లాగికొనుము. అని, చెప్పి, తానును, వానికిన్ = ఆపుష్కరునికి, విప్రవేషంబునన్ = బ్రాహ్మణవేషముతో, సహాయుఁడై = తోడ్పడి, అక్షంబులు = పాచికలు, కొని = తీసికొని, పుష్కరునితోన్, ఒక్కటన్, కూడ, చని, నలున్, కాంచి, నీవు, మారాజుతో, జూదంబు, ఆడుము, అనినన్.

58. ద్యూతార్థము=జూదమునిమిత్తము, తత్కృతవ ఆహూతుఁడను=ఆజూదరియగు పుష్కరునిచేఁ బిలువఁబడినవాఁడను, ఐ=అయి, జూదము ఆడకుండుట, ధర్మఅపేతంబు = న్యాయము తప్పినది, అని, అభిముఖుఁడై=ఒప్పుకొన్నవాఁడై, అతనితోన్ = ఆపుష్కరునితో, నలుఁడు, జూదము, ఆడన్, కడంగెన్ = పూనెను.

59. నలుఁడు, కలిప్రేరణంబునను=కలిపురుషుని ప్రోత్సాహముచేత, హతమతి ఐ=బుద్ధికలఁగినవాఁడై, నిజఆప్తులు = తన మేలుకోరెడివారు, వారించినన్=అడ్డగించినను, ఉడుగక = వదలక, కలధనములు ఎల్లన్ = తన కున్న యావదాస్తియు, ఒడ్డుచున్=పందెముగాఁబెట్టుచు, అలయక=విసుగుచెందక, జూదమునన్, పరాజితుండు ఆగుచుండెన్ = ఓడిపోవుచుండెను.

60. ఇట్లు, అనేకమాసంబులు=పెక్కునెలలు, దుర్వ్యసనఆసక్తుఁడయి=చెడ్డవ్యసనమగు జూదమునం దపేక్షగలవాఁడై, ఆనలుఁడు, వివిధవస్తువాహననివహంబులు = అన్నితెఱఁగు లైనపదార్థములయు గుఱ్ఱము లేనుఁగులు మొదలగువానియు సమూహంబును, ఒడ్డి = పందెముపెట్టి, పుష్కరునకున్, ఓటువడన్-పోవఁగన్ = ఓడుచురాఁగా, పౌరబ్రాహ్మణప్రధానులు-పౌర = పురజనులు, బ్రాహ్మణ=ద్విజులు, ప్రధానులు=మంత్రులు, దమయంతీ పురస్కృతులు

ఐ=దమయంతిని మున్ను డుకొన్నవారై, వచ్చి. వారించి=ఆటంక పెట్టియు, కలి సమావేశపరవశుఁడు ఐన=కలిపురుషునియొక్క చొచ్చుటచే నొడలుమఱచిన వాఁడయిన, అన్నలు చేతన్, ప్రతిహతులై=ఆపఁబడినవారయి పలుకకుండిరి. అంతన్=అప్పుడు, దమయంతి, చింతాక్రాంతచిత్త ఐ=దుఃఖముచే నావరింపఁబడిన మనస్సుకలదై (మనోదుఃఖముతో నిండినదై)

61. ఎంత=ఎంతదూరము, ఓటువడినన్=ఓడిపోయిన, అంతియ = అంతమాత్రమె, జూదమునందున్, తగులు=ఆశయు, చలము=పట్టుదలయు, అతిశయిల్లున్=హెచ్చును. ఏమిచేయుదానను=నే నేమి చేయఁగలను. ఇది= ఈజూదము, ఎగ్గునకున్, కీడునకు, మూలము=కారణము, అని, లతాంగి=దమయంతి, దుఃఖితాత్మ అగుచున్ = మనస్సున దుఃఖము నొందినదియై

62. అక్షములన్=పాచికలు, పుష్కరునందున్=పుష్కరునికి, (షష్ఠ్యర్థంబున సప్తమి), వశ్యంబులు ఐ-అధీనములై, ఉనికియున్ = ఉండుటయు, నలునియందున్=నలునకు, (ఇదియు షష్ఠ్యర్థమున సప్తమి.) ఒండువిధములు అగుటయున్=వేఱు తీరుగలవిగ నుండుటయు, ఎఱిఁగి, నిజ అధీశ్వరునకున్ = తనమగనికి, అపజయము కా=ఓటమియే అగునట్లు, లక్షించి=ఊహించి. సరసిజ ఆక్షి=తమ్మిఱేకులవంటి లకన్నులుగలదగు దమయంతి, మున్=ముందుగా, భర్తయనుజ=పెనిమిటి యనుజ్ఞను, పడసి = పొంది, వార్ష్ణేయుఁడు, అనుసారథిన్, పిలిచి. ఈస్యందనమునన్=ఈరథంబునందు, ఇంద్రసేనుఁడు అను ఇక్ష్వాకుమారకున్=ఇంద్రసేనుఁ డనెడి యీచిన్నికొడుకును, ఇంద్రసేన అనుకూఁతున్= కుమారికను, చెచ్చెరన్ ఆ=వేగమే, తోడుకొని, విదర్భకున్ = విదర్భాపురికి అరిగి, గుఱుకొని=యత్నించి, మత్-బంధుజనులయొద్దన్ = నాచుట్టములకడ, పెట్టి=విడిచి, సరఁగన్ = వేగముగా, రమ్ము. అటంచున్ = అని చెప్పుచు, పంచి = ఆనతిచ్చి, ఆప్తపురోహితమంత్రిబాంధవ అభిమతమున్=ఇష్టులయు పురోహితులయు మంత్రులయు బంధువులయు నభిప్రాయమును, పొంది (సారథిన్). పుచ్చెను = పంపెను.

63. నలుఁడును, ధరణీరాజ్యముఁ = పుడమియు రాజ్యమును, తలఁగఁగ = పోఁగా, సర్వంబును = యావత్తును, అపహృతంబు ఐనఁ = దోఁచుకొనిపోఁబడఁగా, కడుఁ = మిక్కిలి, తలరి = భయపడి (చింతించి), అశేషరాజ్యవిభవచ్యుతుఁడు ఐ = రాజ్యమంతయుఁ బోఁగొట్టుకొన్నవాఁడై, దమయంతిఁ, తోడ్కొని, వెలువడియెఁ = పట్టణము విడిచి వెట్టెను.

64. పురము వెలిఁ = పట్టణమునకు వెలుపట, మూఁడు అహోరాత్రములు = మూఁడుదినములు, వసించియున్న, నలు పాలికిఁ = ఆనలమహారాజునొద్దకు, జనవిభుఁడు-ఐన-పుష్కరుశాసనమునఁ = రాజగు పుష్కరుని యానతివలనను, కలికృ...మునఁ-కలి=కలిపురుషునిచేత, కృత=చేయఁబడిన, ద్యూత=జూదమువలని, విద్వేషకారణమునఁ = విరోధము కారణమువలనను, ఎవ్వరును = ఒకరుఁడైనను, అరుగఁ = పోవుటకు, ఓడిరి = భయపడిరి.

65. ఇట్లు, సర్వజనసత్కార అర్హుఁడు అయ్యుఁ = జనులందఱి యొక్క మర్యాదలకుఁ దగినవాఁడయినను, నలుఁడు, విధివశంబునఁ = దైవవశమువలన, ఎవరివలనఁ, సత్కారము = మర్యాద, కానక, జలంబు = నీళ్లే, ఆహారము కాఁ = ఆహారము కాఁగా, తత్పురసమీపంబుఁ = ఆపట్టణము చేరువ, దమయంతీ ద్వితీయుండై = దమయంతియే రెండవది గాఁ గలవాఁడై, ఉండి, క్షుధాపీడఁ = ఆఁకలిబాధను, సహింపక ఓపక = ఓర్వఁజాలక, హిరణ్యపక్షంబులతోఁ = బంగారు ఱెక్కలతో, తనముందటఁ = తనయెదుట తిరుగుచున్న, పక్షులఁ, కని, అవి = అపక్షులు, భక్ష్యములు అగును అని = తినఁదగినవని, ఆపక్షులఁ, పట్టికొనఁ = పట్టుటకు, సమకట్టి = పూని, తనకట్టిన పుట్టంబు = తాను తాల్చినవస్త్రము, వానిపైఁ = ఆపక్షులమీఁద, వైచినఁ = వేయఁగా, అవి. పుట్టంబుతోఁ అ = వస్త్రముతోనే, గగనంబునకుఁ = ఆకాశమునకు, ఎగసి = ఎగిరి, నగుచుఁ = నవ్వుచు, విగతవస్త్రుఁడు ఐన = కట్టబట్ట లేనివాఁడగు, నలునికి, ఇట్లనియె.

66. పార్థివేంద్రా = ఓరాజాధిరాజా, నీధనంబును, రాజ్యంబును, నికృతిఁ = కపటముతో కొన్న, అక్షములము = పాచికలము, ఏము, నీవస్త్రము,

అపహరింపన్, పక్షిరూపులము ఐ వచ్చి అపహరించితిమి, అని, చెప్పి, చద లన్ = ఆకాశమందు, అరిగెన్ = పోయెను.

67. నలుండును, వానిన్ = ఆపక్షులను, చూచి, విస్మయము = ఆశ్చర్యము, అంది, ఈయక్షంబుల దోషంబునన్ కాక = ఈపాచికలద్రోహమువలననే తప్పు, ఏమి, నాకున్, ఇట్టిది, అయ్యెను. (ఈపాచికలవలననే నాకింత యనర్థము సంప్రాప్తమయ్యెను.) అనుచున్ దమయంతి, కట్టిన, పుట్టంబుచెఱంగు = కట్టుకొన్న చీరపైఁటకొంగును, కట్టికొనియెను. అట్లు, ఇరువురు = ఇద్దఱు, ఏకవస్త్రులు ఐ = ఒంటిబట్టకట్టినవారై, ఒండొరుల మొగంబులు, చూచి, దుఃఖించుచుండన్, నలుఁడు, దమయంతికిన్, ఇట్లనియెను.

68. ఇది, దక్షిణాపథంబునకున్ = దక్షిణదేశమునకు, ఇదియున్ = మఱియొక్కటి, విదర్భాపురంబునకున్, ఇది, కోసలకున్ = కోసలదేశమునకు, ఇది, ఉజ్జయినికిన్ = ఉజ్జయినీపట్టణమునకును, తెరువులు = మార్గములు, మదిన్ = మనసులో, ఇన్నిటిలోనన్ = ఈ దారులలోన, మనకున్ = మనము. ఎద్ది = ఏదారి, అరుగన్ అగున్ = పోవఁదగును.

69 ఇందుముఖీ = చంద్రబింబముఁ బోలుమోము గలదానా, అడవుల లోనన్, చాలన్, కడున్ ఇడుమలు = ఎక్కువశ్రమలు, పడన్ ఓపవు = అనుభవింపఁజాలవు. ఇప్పుడు, నీబంధుజనంబులకడకున్ = నీచుట్టాలదగ్గఱకు, అరుగుము. అనవుడున్ = అని చెప్పఁగా, తరుణి = (అగు) దమయంతి, శోకగద్గద = వ్యసనముచే దగ్గుత్తిక కలది, అగుచున్.

70. అతనికిన్, ఇట్టులు, అనియెన్, అవని ఈశ = పుడమిఱేఁడా, నీవును, నేనున్, చని, విదర్భన్ = విదర్భయందు, ఇష్టలీలన్ = ఇచ్ఛావిహారములతో, ఉండుదము. మృగా...వనంబులకున్ - మృగ = క్రూరజంతువుల చేత, ఆకుల = నిండిన, ఉగ్ర = భయంకరమైన, వనంబులకున్ = అడవులకు, అరుగన్ ఏల = పోవనేల, ఇడుమలు = ఆపదలు, అందన్ ఏల = పడుట ఎందుకు?

71. అనినన్, విని, నలుఁడు, అవనతఆననుఁడు ఐ=తలవంచుకొన్నవాఁడై, నీచెప్పినయట్లు = నీమాటప్రకారమె, విదర్భేశ్వరరాజ్యంబును = విదర్భరాజ్యమును, మనరాజ్యంబు అ = మనరాజ్యమే, ఏను. తొల్లి, అధిక ఐశ్వర్యయుతుఁడను ఐ = ఎక్కువకలిమితోఁ గూడినవాఁడనై, అందులకున్ = ఆవిదర్భకు, పోయి, బంధుజనులకున్ = చుట్టాలకు, హృదయ ఆనందము = మనస్సంతోషము, చేసి, ఇప్పుడు, ఇవ్విధంబునన్, సర్వహీనుండను ఐ = అంతయుఁ బోఁగొట్టుకొని, ఎట్లు, పోవనేర్తును = పోవఁగలను. అనినన్, దమయంతి, ఇట్లు అనియెను.

72. ఎందున్=ఎచ్చటను, అఖిలదుఃఖరోగ ఆర్తునకున్=సకలములైన వ్యసనములను వ్యాధులచేత పీడింపఁబడినవానికి, ఔషధంబు=మందు, భార్య అ చూవె=పెండ్లామె సుమా. ఒనరన్=చక్కఁగా, భార్యాసమేతుఁడు ఐ=పెండ్లముతోఁ గూడినవాఁడై, ఉన్నవానికిన్, ఎంతలు ఆపదలు=ఎంత శ్రమములు, అయ్యెను = కలిగినను, ఎఱుకపడవు = తెలియరావు.

73. ధరణీతలనాథ = ఓపుడమిఱేఁడా, అలయునెడన్=పనిచేయుటచే నలపుచెందునపుడును, డయ్యునెడన్=దారినడక మొదలగువానిచే శ్రమపడునపుడును, ఆఁకలియును, తృషయున్=దప్పియు, ఐనయెడన్=కలిగినప్పుడును, కనుఁగొని=కనిపెట్టి, భార్యయు, పురుషునకున్=మగనికి, చిత్తమునన్=మనస్సునందు, దుఃఖంబుల్=వ్యసనములు, ఇమ్ములన్=చక్కఁగా, పాచున్=తొలఁగించును.

74. కావున, ఇది=ఈదమయంతి, మత్-అధీనజీవిత=నాకు లోఁబడిన ప్రాణముగలది, అనియున్, అనువ్రత=నావంటి నియమముగలది, అనుసరించినది అనియు, అనుకంపనీయ=దయచూపఁదగినది, అనియున్, నన్నున్, విడువక, నా అనుగమనంబునకున్=నేను వెంబడివచ్చుటకు, అనుమతుఁడవు కమ్ము=అంగీకరింపుము. అనినన్, అట్లు అ = అట్లాగునే చేసెదను, ప్రాణసమానవు = నాప్రాణములకు సమానురాలవు, అయిన్. నిన్నున్, ఏల, విడుతును,

ఓడక ఉండుము=వ్యసనపడకుండుము. అని నలుఁడు, దమయంతిన్, ఆశ్వాసించుచున్=ఊఱడించుచు, ఒక్కటన్=కూడ, చనిచని=పోయిపోయి, విజనంబు = ఏకాంతము ఐన, విపినంబునన్=అడవియందు, ఒక్క సభన్=ఒక రచ్చకొట్టమును, కని, అందున్ = దానియందు, విశ్రమించి = దిగి, పరుషధూళిధూసరస్థలంబునన్-పరుష=కఱకైన, ధూళి=దుమ్ముచే, ధూసరిత=పొగవర్ణము గలదిగా చేయఁబడిన, స్థలంబునన్=తావునందు, శయనించి, మార్గశ్రమనిమీలిత నయనుండు ఐ-మార్గశ్రమ=దారినడకవలని యలసటచే, నిమీలిత=మూసికొన్న, నయనుండు అయి=కన్నులుగలవాఁడై, దుఃఖంబునన్ = వ్యసనముచేత, కన్నుమొగుడకున్నన్=నేత్రములు మూఁతపడకయుండఁగా-నిద్ర రాకయుండఁగా, లేచి=కూర్చుండి, తన పాదముల అంతికంబునన్=తన కాళ్లవద్ద, అతిక్లేశపరవశ అయి = ఎక్కువదాఁబడలికచే సొక్కినదై, నిద్రపోయెడు దమయంతిన్, చూచి.

75. ధరణిరాజ్యంబుతోన్ = భూమిపరిపాలనముతోఁకూడ, ధనము ఎల్లన్=ద్రవ్యమంతయును, పరులచేన్=శత్రువులచేత, అపహృతంబు, అగుటయున్=అపహరింపఁబడుటయు, ఆప్త...జనంబులున్-ఆప్త=హితము దెలుపువారు, మిత్ర=చెలికాండ్రు, బంధుజనంబులున్=చుట్టములును, ప్రకృతిజనంబులున్=మంత్రులును, విడుచుటయును = విడిచిపెట్టుటయు, మహావిపినభూమిన్=కాఱడవియందు, పత్నితోన్=భార్యతో, తన పరిభ్రమియించుటయున్=తాను దిరుగుటయు, అప్డు, తలఁచి, శోకించి=దుఃఖించి, ఆతరుణి=ఆజవ్వని, తొల్లి, మృదుశయనంబునన్ = మెత్తనిపాన్పునందు, మెలఁతలు=చెలికత్తెలు, మెలపుతోన్ = జాగ్రత్తతో, అడుగులు ఒత్తన్ = కాళ్లు పిసుకఁగా, నిద్ర అనుభవించు=నిద్రపోవునట్టి, కోమల అంగి=మృదుశరీరముగలది, ఇపుడు, గుఱుకొని=శ్రమపడి, పాంసుస్థలమునందున్=దుమ్ముతో నిండిన తావునందు, నిద్రన్ తగిలినదియున్ =నిద్ర చెందునదియు, పంకజాక్షి=తామరఱేకులంబోలు కన్నులు గలది యగు, ఈచాన, నాకున్, భార్య, ఐ, దైవఘటనన్ చేసి=గ్రహచారమువలన, ఇంత దుఃఖంబున్, పొందెను.

76. ఏను, దీనిదుఃఖంబుఁ, చూడనోపను = చూడఁజాలను. ఎటకేనియుఁ=ఎచ్చటికేనియు, పోయెదను. ఇది, నన్నుఁ, కానక, తనబంధుల యొద్దకుఁ, పోయి, దుఃఖపడక, ఉండును అని,విచారించి=తలపోసి, పోవఁ, సమకట్టి=పూని, ఆకోమలి మేలుకొనకుండఁ, మెల్లన=తిన్నఁగా,దానివస్త్రంబునందుఁ, అర్ధంబు=సగము, చించి, తనకుఁ, పరిధానంబు=కట్టుబట్టగా, చేసికొని, వెలువడి=బయలుదేఱి, కొండొకనేలపోయి=కొంతదూరంబు చని, దమయంతియందుఁ, తన నెయ్యంబు అను తీఁగఁ=తన ప్రేమ యనెడితీఁగను, త్రెంపఁ, నేరక=చాలక, క్రమ్మఱఁ=మరల, అచ్చోటికిఁ, వచ్చె.

77. కలి=కలిపురుషుఁడు, దమయంతిఁ, పాపఁ=విడిపించిపోవునట్లు చేయుటకు, సమకట్టుఁ=పూనును. సతిఁ=పతివ్రతయైన, అలలనను=ఆసుందరిని, అన్నలుఁడు, దీర్ఘసౌహృదబలంబునఁ=విస్తారమైన చెలిమియొక్క శక్తిచేత, పాయఁ ఓపఁడు=విడిచిపోవఁజాలఁడు. ఇట్టులు=ఇవ్విధంబున, రెంటఁ చేసి=కలిబలప్రేమబలమువలన, విమోహరజ్జులఁ = మోహ మనెడి త్రాళ్లయందు, పెనఁగి=మెలివడి, గత ఆగతకారి=వచ్చుటపోవుటలను చేయునట్టి, ఐన=అయిన, ఉయ్యేలయుఁ పోలెఁ=ఊయాలవలె, ఊఱడక = నిలుకడనొందక, ఎంతయుఁ ప్రొద్దు=దీర్ఘకాలమునకు, వినిశ్చితాత్ముఁడై=మనమున నిర్ణయము చేసికొన్నవాఁడై. (పై పద్య. అన్వ.)

78. బాలఁ = ధైర్యములేనిదియగు నీ దమయంతిని, ఒక్కర్తుఁ=ఒంటరిగా, ఇక్కానపాలు చేసి = ఈయడవిపాలు చేసి, నిష్ఠురుఁడను ఐ=దయమాలినవాఁడనై, ఏను, ఎట్లు, పోవఁ నేర్తును=పోవఁజాలుదును. అనక=అని తలఁపక, కలిచేతఁ, ఆకృష్టుఁడు=ఈడ్వఁబడినవాఁడు, ఐన నలుఁడు, విగతకరుణుఁడు ఐ = దయమాలినవాఁడై, దమయంతిని, విడిచి, చనియెఁ, వెళ్లిపోయెను.

79. అంతఁ=తర్వాత, దమయంతి, మేలుకని=నిద్రలేచి, తనపతిఁ, కానక=చూడక, తనవస్త్రఅర్ధనికర్తనంబునుఁ = తనచీరలో సగము చింపఁ

బడియుండుటను, చూచి, లేచి, నలుగడలును=నాలుగుదిక్కులును, పరికించి= వెదకి, భయశోకవ్యాకులచిత్త ఐ = భీతిచేతను దుఃఖముచేతను గలవరపడిన మనస్సుగలదై.

80. హా మహారాజ=ఓరాజేంద్రుఁడా, మహా...రాతి-మహాత్ = గొప్పదైన - విశాలమైన, మహీ=భూమియొక్క, రక్షణ=పాలించుటయందు, దక్ష=నేర్పుగలదైన, దక్షిణబాహా = కుడిచేతిచేత, దండిత=శిక్షింపఁబడిన, అరాతి=శత్రువులు గల, నిషధరాజాగ్రణి = మేటియైన యోనిషధదేశాధినాథా, నన్ను, ఇట్లు, నిర్దయుండవై =దయలేనివాఁడవై, విడిచిపోవన్=విడిచిపెట్టి పోవుట, తగును ఎ=యుక్తమా. నీవు, ఎన్నఁడున్, ధర్మువున్=న్యాయమును, తప్పనివాఁడవు. సూనృతవ్రతరతుండవు = నిక్కము పలుకుటయే ప్రధానవ్రతముగాఁ గలవాఁడవు, ఓడకుము=భయపడకుము. అని, నన్నున్, ఊఱడన్=నిమ్మళించునట్లు. పలికినపలుకు=చెప్పినమాట, మఱవన్ కన్=మఱచుట, పాడి అయ్యె=న్యాయమటయ్యా, పొదలలోనన్=తీఁగలగుంపులందు, దాఁగి, పొడసూపక = కనఁబడక, ఇట్లు, ఏల=ఎందుకు, ఉన్నవాఁడవు. ఇట్టి ఉగ్రభావము=ఈలాటి కఠినతనము, ఏల=ఎందుకు, నీకున్, అయ్యెన్=కలిగెను. ఎటన్ = ఎచ్చటికి, పోదును. ఇంకను, ఉగ్రకాననమునన్ = భయంకరారణ్యమునందు, నిన్నున్, ఎట్లు, కాంతును=చూడఁగలను.

81. వగవన్ కన్=యోచింపఁగా, సాంగ ఉపాంగములు=ఆఱంగములు ఆఱు ఉపాంగములు కూడిన, నాలుగువేదములయు=నాలుగువేదముల యొక్కయు, అధ్యయనము = చదువుట, పోల్పగాన్=సరిగా, ఒక సత్యము తోన్ = సత్యమైనమాటను నెఱవేర్చుటతో, ఎన అగునే = సాటియగునా. ఎవ్వియున్=ఎట్టిసత్కార్యములును, సత్యంబున్ = నిక్కము మాటాడుటను, పోలవు అఁటె = తూఁగవఁట. సత్యవాక్యము నెఱవేర్పుతో నేమియు సమానములు గావు.

82. ప్రాణసమానవు=ప్రాణములతో సాటివి, అయిన నిన్నున్, అవశ్యంబును=తప్పకను, విడువను, అని, పలికితివి. సత్యప్రతిపాలనంబు=ఆడినమాట

జాలిపేర్చుటను, చేయుము. అని ప్రలాపించుచున్ = ఏడ్చుచు, తనపితాలి త్వంబునకున్ = ఒంటరితనమునకు, అబలభావంబునకున్ = తనయాఁడుతన మునకు, ప్రతిపద...భయంబునకున్ - ప్రతిపదన్యాస = ఒక్కొక్క యడుగెత్తిపెట్టు నప్పుడును, జాయమాన=పుట్టుచుండు, కంటక=ముండ్లు, మృగ = మృగములు, పన్నగ = పాములు, వీనివలని, భయంబునకున్ = వెఱపునకు, వగవక=చింతింపక, నిజనాథు ననహాయత్వంబునకున్=తన పెనిమిటి తోడు లేమికి, దుస్సహా...త్వంబునకున్ - దుస్సహా = ఓర్వరాని, క్షుత్=ఆఁకలి, పిపాసా=దప్పి, వీనివలనఁ గలిగిన, శ్రమ = బడలిక చేతనైన, ఆకులత్వంబు నన్=కలవరపాటునకు, వగచుచున్=చింతించుచు. (పై పద్య. అన్వ.)

83\. అలయుచున్ = బడలిక చెందుచు, పులుఁగుల యెలుఁగులకున్ = పక్షులకూఁతలకు, ఉలుకుచున్ = భయపడుచు, ఉగ్ర ఆతపమునకున్ = తీక్ష్ణమైన యెండకు, ఓపక=ఓర్వఁజాలక, వృక్షంబులనీడలన్=చెట్లనీడలయందు, నిలుచుచున్, ఎలుఁగులన్ = ఎలుఁగుబంట్లను, పులులను, చూచి, భయమంన్ కొని=వెఱచి, వగవగచున్ = చింతించును.

84\. లతాంగి=తీఁగవంటి మేనుగల దమయంతి, ఏచినపొదలన్ = క్రిక్కిఱిసి యున్నపొదలను, పడల్పడన్=ప్రోగులుపడునట్లు. త్రోచుచున్, ముండ్లకునన్, అల్ల=మెల్లఁగా, దూరముగా, తొలఁగుచున్, దిక్కులుజనలు వైపులు. చూచుచున్, తొడరుచున్=తొట్రుపడుచు, త్రెళ్లుచున్=క్రిందఁబడుచు, లేచుచు, సంచలించుచున్=వణఁకుచు, అరిగెన్=పోయెను.

85\. ఇట్లు, అరుగుచున్న దమయంతి, అంతికన్యస్తచరణ అయినన్ = సమీపమునందుంపఁబడిన పాదములు గలదికాఁగా, సమీపమున పాదము లెత్తిపెట్టఁగా, దానిన్ = అదమయంతిని. ఆహార అర్థి ఐ=ఆహారముకు గోరినదై, ఒక్క పన్నగంబు=ఒక పాము, పట్టికొనినన్=పట్టఁగా, ఆకోమలి=ఆమెత్తని మేనుగల దమయంతి, మెదల నేరక = కదలఁజాలక.

86. ఇంకన్ ఐనన్=ఇఁకమీఁదనైనను, నన్నున్ = నామొఱను, ఏల, ఆలకింపవు=వినవు. నాథ=నాప్రాణరక్షకా, నాకున్, శరణము అగుము= రక్షకుఁడవగుము. అనుచున్, అఱచుచున్నన్ = కూయుచు డఁగా, దాని ఆక్రందనధ్వని=దానియార్పు చప్పుడును, వినుచున్, ఒక్క ఎఱుకు = ఒక ఎఱుకువాఁడు, వేగ = త్వరగా, వచ్చి.

87. తనపట్టిన సురియన్=తాను ధరించిన కత్తిచేత, ఆ పెనుఁబాము వదనంబు = ఆకొండచిలువయొక్క నోటిని, వ్రయ్యన్=చీలునట్లు, తఱిగి నన్=నఱుకఁగా, రాహుముక్త అయిన చంద్రరేఖయున్ పోలెన్=రాహువు నోటినుండి విడువఁబడిన చంద్రరేఖవలె, అజగరముఖంబువలనన్ = కొండ చిలువయొక్క నోటినుండి, వెలువడిన=విడిపించికొనివచ్చిన, దమయంతిన్, ఆశ్వాసించి=ఊఱడించి, తత్ సమీప...స్నాతను - తత్=ఆప్రదేశమునకు, సమీప = దాపున నున్న, సరోవర = దివ్యమైనకొలనియందు, స్నాతను = స్నానముచేసినదానిని, వన్య...హారను గాన్ - వన్య = అడవియందు దొరకెడి, స్వాదు=తియ్యని, ఫల = పండ్లు, ఆహారముగాన్ = ఆహారముగాఁగల దానినిఁగా చేసి, సేదతీర్చి=శ్రమపాపి, నీవు, ఎవ్వరిదానవు = ఎవ్వరికి సంబంధించినదానవు, ఏకతంబ=ఒంటరిగా, ఇవ్వనంబునకున్, ఏల వచ్చితివి, అని, అడిగి మృదుభాషిణి=తిన్నగా మాటాడునది. ఐన ఆకోమలివలనన్, అంత వృత్తాంతంబు=సంగతియంతయు, ఎఱింగి=తెలిసికొని.

88. రజనికర ఆననన్ = చంద్రునివంటిముఖము కలదియు, మేచక కుంతలరాజితన్=నల్లనికురులచేఁ బ్రకాశించునదియు, విలసద్గజపతిగామినిన్= గొప్ప యేనుఁగువలెఁ దిన్నఁగా నడుచునదియు, చందనగంధిన్=శ్రీచందనము వంటి మేనితావిగలదియు, ప్రకాశితకాంతిసమన్వితన్=వెలిఁగెడి కాంతితోఁ గూడినదియు, పంకజదళలోచనన్=తామరరేకులంబోలిన కన్నులుగలదియు నైన, రాజసుతన్ = రాజపుత్రికయగు దమయంతిని, చూచి, కిరాతుఁడు= ఎఱుకువాఁడు, కామ...హతుఁడై - కామ = మన్మథునియొక్క, నిశాత =

వాఁడయ్యెను, శర = అమ్ములచేత, ఆహతుఁడై = బాగుగా కొట్టఁబడినవాఁడై, అనింద్యచరిత్రకున్=పొగడఁదగిన నడవడిగల, లతాంగికిన్ = దమయంతికి, వేడుకతోన్=అపేక్షతో, నిజహృదయంబు = తనమనస్సులోని యభిప్రాయమును, ఎఱిఁగించెన్ = తెలిపెను.

89. అగ్నిశిఖయుంబోలెన్ = నిప్పుమంటవలె, అంటుట = తాఁకుటకును, డాయుట=దగ్గరకువచ్చుటకును, చూడన్=చూచుటకును, రానియట్టి = వలనుపడని దగు, శుభచరిత్రన్=పావనంబైన నడవడిగల యాదమయంతిని, ఎఱుక=జ్ఞానము, లేనిపుట్టికఱకు ఎఱుకు = లేనట్టి క్రూరుఁడైన బోయవాఁడు, కాదు అనక=పరస్త్రీనిఁ గోరుట తగదని యోచక. తనకున్. ఆయువు=జీవితకాలము, అల్పము ఐనన్=తక్కువపడఁగా, అపేక్షించెన్=కోరెను.

90. దమయంతియున్, వానిన్=ఆ యెఱుకువానిని, అలిగి చూచి=కోపముతోఁ జూచి, ఏను, పతివ్రతను. ఐతిని, ఏని, ఇద్దురాత్ముఁడు=చెడుతలంపుగలవాఁడు, ఐన కిరాతుండు. మృతుండు, అయ్యెడున్ అని = చచ్చునుగాక యని, శాపంబు, ఇచ్చినన్, వాఁడు, అప్పుడు అ = తత్క్షణమునసే, అగ్నిదగ్ధంబు ఐన వృక్షంబుచుంబోలెన్=నిప్పుచేఁ గాలినచెట్టువలె, విగతజీవుండు ఐ = ప్రాణము పాసినవాఁడయి, పడియెన్, క్రిందఁబడియెను. అట్లు, పరమపతివ్రతాత్వ ప్రభావంబునన్=ఎక్కువయైన పాతివ్రత్యమహిమచేత.

91' బాల=ముద్దియయగు దమయంతి, హృదయమునన్ = మనస్సునందు, నృపశార్దూలున్=రాజులలో శ్రేష్ఠుఁడైన, నిజాధీశున్ = తనభర్తను నిలిపి, దుష్ట...వళికిన్ - దుష్ట=చెడ్డ, ఉరగ = పాములు, శార్దూల=పులులు, అఖిల = క్రూరములైన, మృగ ఆవళికిన్ = మృగముల గుంపునకు, భయము, అందక, ఓలిన్ అ=క్రమముగానే, ఉగ్ర అటవిలోన్=భయంకరమైన యడవిలో, అరిగెన్=పోయెను.

92. మఱియున్ = ఇంకను.

93. సహకార=తియ్యమామిడిచెట్టా, మత్ప్రియసహకారున్=నాకు సొమ్యాపుఁజెలికానిని, పున్నాగ=సురపొన్నచెట్టా పున్నాగున్=పురుషులలో

నుత్తముని, తిలక = ఓతిలకవృక్షమా, భూభువనతిలకుఁడ్=భూలోకంబునకుఁ దిలకముమాడ్కిఁ బ్రకాశము గలిగించువానిని, చందన = ఓగందపుఁజెట్టా, బుధవారిచందనుఁడ్=పండితులకుఁ గల్పవృక్షమువంటివానిని, పుష్పితాశోక= పూచిన యశోకవృక్షమా, సుహృజ్జనశోకదమనుఁడ్ = ప్రేమించువారిదుఃఖమును బోఁగొట్టువానిని, వకుళ=పొగడచెట్టా, కుల ఏక దీపకుఁడ్ = కులమున కంతటికి ముఖ్యప్రకాశకుని, విభీతక = ఓతాండ్రచెట్టా, భయ...హారుఁడ్- భయ=వెఱపుచేత, భీత=దిగులుపడినవారియొక్క, ఆర్తి=బాధలను, హారుఁడ్= బోఁగొట్టువానిని. కాన=ఓయరణ్యమా, లోకోత్తరుఁడ్=జనులలో నుత్తముని, ప్రీతితోడన్=ప్రేమతో, కానరు ఏ కానరు ఏ=చూచితిరా చూచితిరా, అని, తోయజఅక్షి=కమలములంబోలు కన్నులుగలదమయంతి, మ్రాని మ్రానికిన్ = చెట్టుచెట్టునకు, అరిగి అరిగి=పోయి పోయి, అడుగును. అడుగులు=అఱకాళ్లు, ఎండవడిన్=ఎక్కువయెండకు, పురపురన్=పురపురమని, పొక్కన్=బొబ్బలు లేవఁగా, నిర్ఝర అంతరములన్ = సెలయేళ్లనడుమ, నిలుచున్=నిలఁబడును. తరులగిరుల యెడలన్ = చెట్లయొక్కయుం గొండలయొక్కయుం సందులందు, పొలుచున్=కనుపట్టును. ఉరుగుహాగృహములన్ = గొప్పవైన గుహ లనెడి గృహములయందు, తొంగితొంగి చూచున్.

94. ఇట్లు దమయంతి, నిజనాథున్ = తనమగనిని, అన్వేషించుచున్=వెదకుచు, భీషణ అరణ్యంబునన్ = భయంకరమైన యడవియందు, తిరుగునది=సంచరించుచు, ముందటన్=ఎదుట. (పై పద్య. అన్వ.)

95. అంభోరుహ అక్షి=తమ్మిఱేకులవంటి కన్నులు గలదియగు దమయంతి, వారిభక్షులు=నీళ్లే యన్నముగాఁగలవారును, పర్ణభక్షులు = ఆకులే యాహారముగాఁ గలవారును, వాయుభక్షులు = గాలియే యాహారముగాఁగలవారును, శాకనీవారభక్షులు=కూరగాయలను నివ్వరిధాన్యము నాహారముగాఁ గలవారును, వృక్ష...సక్తులు-వృక్షమూల=చెట్లమొదళ్లయందు, నివాస=ఉండుటయందు. సక్తులు=ఆసగలవారును. ఐ, తపఁబు=తపస్సు, అరన్=తృప్తిగా, చేయు, మహాముని ఇంద్రుల యాశ్రమంబు=మహర్షులతపోవనంబును, పురా

సమార్జిత పుణ్యకర్మఫలంబునన్ = తొలిమేన సంపాదింపఁబడిన పుణ్యకర్మల యొక్క ఫలములచేత, ఎడన్ = దవ్వునందు, కాంచెన్ = చూచెను.

96. ఇట్లు, మృగ...నిరంతరంబు - మృగ = జంతువులు, వ్యాళ = పాములు, తస్కర=దొంగలు, కిరాత=బోయలు, పర్వత=తిప్పలు వీనిచే, నిరంతరంబు=దట్టమైనది, అయిన కాంతారంబునన్ = అడవియందు, పుణ్యనదీ తీరంబునందున్=పరిశుద్ధమైన యేటిగట్టునందు, ఒక్కమునిపల్లెయందున్=ఒక ముని యాశ్రమంబున, వసిష్ఠ...సదృశులు ఐన=వసిష్ఠుఁడు, వామదేవుఁడు, వాలఖిల్యుఁడు, భృగువు, నారదుఁడు వీరితో సమానులైన, మహామునులన్ = గొప్పఋషులను, కని, నమస్కరించి, ఉన్నన్ = వారియెదుటను నిలువఁబడి యుండఁగా, ఆమునులు, దమయంతిన్ జూచి, అచ్చెరువడి=ఆశ్చర్యమునొంది, అవ్వా=అమ్మా! నీవు, ఎవ్వరిదానవు=ఎవని భార్యవు, ఈవన దేవతవే, దేవ భామి నివిపే=అచ్చరవే, దివ్యంబు=శ్రేష్ఠము, అయిన ఈతేజంబుతోన్, ఏల క్రుమ్మరెదవు=తిరిగెదవు, అనినన్, వారలకున్, దమయంతి, ఇట్లు, అనియెన్.

97. వినుఁడు, ఏన్, ధరిత్రిన్ = పుడమియందు, పుణ్యశ్లోకుఁడు, అనఁగన్ = అనునట్లును, సదా = విడువక, యజ్ఞనిరతుఁడు = యాగములు చేయుటయందు శ్రద్ధగలవాఁడు, అనఁగన్ = అనునట్లును, తనరిన = ఒప్పిన, నలుని భార్యను, సజ్జనునకన్=సత్పురుషులచేఁ గొనియాడఁబడుదానను, దమయంతి అనఁగన్ చాలినదానను = దమయంతి యను పేరుతో నొప్పుదానను.

98. విధికృతంబునన్ = దైవవశంబుచేత, నన్నున్, పాసి=వదలి, హృదయ ఈశ్వరుఁడు=నామనోనాయకుఁడు. ఎటకేనియున్ = ఎచ్చటికో, పోయినన్=పోఁగా, తత్...చిత్తను ఐ-తత్ = ఆనామనోవల్లభునియొక్క, అన్వేషణ=వెదకుటయందు, ఆసక్త=తగులుగలిగిన, చిత్తనై = మనస్సుగల దాననై, విపిన పరిభ్రమణంబు=అడవియందుఁ దిరుగుట, చేసెదను. ఈతపోవనంబునకున్ = ఈయాశ్రమమునకు వచ్చి, నలుఁడు, భవ...ర్థుండు అయి -

భవత్=తమయొక్క, పాద=కాళ్లకు, అభివందన = మ్రొక్కుటచేత, కృతార్థుఁడు ఆయి=ధన్యుఁడై, ఎక్కడకున్=ఏతట్టునకు, పోయెన్, అతని పోయిన వలను = అతఁడు పోయిన దిక్కు, ఎఱుఁగుదురేనిన్ = (మీరు) తెలిసికొని యుందురేని, ఆనతిండు = తెలుపుఁడు. కొన్నిదినములలోనన్ = స్వల్ప కాలములోపల, తద్దర్శనంబు = అతని పోఁబడి, దొరకనినాఁడు, దేహంబు విడుతును. అని, ఏడ్చుచున్నదానిన్, చూచి, కరుణించి = దయతలఁచి, మునులు = ఋషులు, ఇట్లు, అనిరి.

99. వనజ ఆయత అక్షీ=తామరరేకులమాడ్కి విశాలమైన కన్నులు గలదానా. తివిరి=ప్రయత్నపడి, భూజననుతున్=పుడమియందలి సకల జనులచేఁ గొనియాడఁబడువానిని, ఎప్పటియట్టుల = యథాప్రకారముగా, తన పురమునన్=తన పట్టణమునందు, తనరెడువానిన్=ఒప్పినవానిని, నలునిన్, కతిపయ దినంబులన్ = కొన్నిదినములలోపల, చూడంగన్, కాంతువు = చూడఁగలుగుదువు.

100. మేము, తపోదృష్టిన్=జ్ఞానదృష్టిచేత, చూచితిమి=కనుగొంటిమి. దుఃఖింపక ఉండుము. అని, తాపసులు, తమ యగ్నిహోత్రంబులతోన్, అపార...లతోన్-అపార=విస్తారమైన, ఫల=పండ్లచేతను, పుష్ప = పూలచేతను నిండిన, తరు=చెట్లతోఁగూడిన, నదీ=ఏళ్లచేత, రమ్య=అందమైన, తపోవనంబులతోన్, తారు = ఆమునులు, అదృశ్యులు ఐరన్=కనఁబడకపోఁగా, చూచి, దమయంతి, ఇది, కలయో, నిక్కువంబో=నిజమో అని, విస్మయంబు, అందుచున్=వింతపడుచు, చని, ముందటన్ = ఎదుట, ఒక చనుపన్=పిక్కబిడారును, కని, దానిన్, చూచునపుడు, అందలి జనంబులు. (పైపద్యముతో నన్వయము.)

101. పాంసుజాలంబు=ఎక్కువ దుమ్ము, పైన్=మీఁద, ప్రాఁకినన్=క్రమ్మఁగా, కరము=మిక్కిలి, రూక్షములు=బిరుసులు, అయిన, ఊర్ధ్వ అలకముల వానిన్=పైకిరేఁగిన ముంగురులుగలదానిని, అతిమలినంబు = మిక్కిలి మాసినది, ఏనఅర్ధవస్త్రంబునన్=సగముకోకచేత, ఆవృతంబు = కప్పఁబడినది,

అగు, దేహయష్టిదానిన్=దండమువంటి దేహముగలదానిని, ఆఁకలి, తృష = దప్పి, నిద్ర, అనువానిన్, ఎఱుఁగక ఉన్మాదినియుఁ బోలెన్ = ఉన్మాదరోగము గలదానివలె, ఉన్నదానిని, దమయంతిన్, చూచి, అందున్ = వారిలో, పిశాచంబు = దయ్యము, అని, పఱచిరి = పరుగెత్తిరి కొందఱు, భయమున్, పొందిరి. కొందఱు, అధికహాసంబు చేసిరి = పకపక నవ్విరి. అడవిన్=అడవిలో, ఏమి రోసెదు = వెదకెదవు. (అని) కొందఱు, అనిరి. కొందఱు, నీవు, వేల్పవు=దేవతవు, ఔదువు, అని మొగిన్ = పూనికతోనే, కేలుమొగిచి=చేతులు ముడిచికొని, మ్రొక్కిరి. అంతన్=అటుతర్వాత.

102. దమయంతియుఁన్, సార్థవాహులన్ = బిడారుచు, చూచి, ఇమ్మహాగహనంబునన్ = ఈగొప్పయడవియందు, ఇట్టి జనసంకులంబు=జనులచే నిండినది, అయిన, సార్థంబు=బిడారు, కానంబడియెను. ఎట్టిపుణ్యంబో=ఏమి నాపుణ్యమో, అనుచున్, వారలకున్, ఇట్లు, అనియెన్.

103. ఏను, నలుభార్యను, పుణ్యవిహీనతన్=పాపముచేత (పుణ్యఫలంబు లేకపోవుటచేత), పతిన్=భర్తను, పాసి, నవసి=విసుగుపడి, ఏకాంతముగ=ఒంటరిగా, ఈ కానలన్=ఈయడవియందు, పరిభ్రమించెదను=తిరుగు లాడుచున్నాను. అమరసదృశున్ = వేల్పులతో సాటియైనవానిని, కరుణాత్మున్=దయాస్వభావంబుగలవానిని, నలున్, కానరె=చూడలేదా.

104. అనినన్, దమయంతికిన్, ఆసార్థవాహాధ్యక్షుఁడు=ఆబిడారు యొక్క యజమానుఁడు, శుచి అనువాఁడు, ఇట్లు, అనియెన్.

105. ఇవ్వనంబునన్, నలున్, కానము = (మేము) చూడలేము. ఎప్పుడును, ఉగ్రకరులన్=భయంకరములైన యేనుఁగులను, సింహంబులన్, ఋక్షంబులన్ = ఎలుఁగుబంటులను, కాంతుము ఇది = ఈయడవి, మర్త్యులకున్ = మానవులకు, అవిషయము = చొఱరానిది, దీనన్ = ఈయరణ్యమందు, ఆతపంబు = ఎండ, దూరదు = ప్రవేశింపదు.

106. అనినన్=అని చెప్పఁగా, ఇచ్చనుప = ఈబిడారు, ఎటన్, పోయెదున్, అని, అడిగినన్, ఇది ఈబిడారు, చేదిపతి = చేదిదేశపురాజు, అగుసుబాహుపురంబునకున్=సుబాహువుయొక్క పట్టణమునకు, పోయెదును, అని, చెప్పినన్, అట్లు ఏని=అలాగైనట్టయితే, ఏను, మీతోడన్, వచ్చెదను, అని, పరమపతివ్రత=మహాపతివ్రతయగు దమయంతి, పతిదర్శనలాలస ఐ = భర్తను జూచుటయం దాతురయై, మునులపలుకులు, తలంచుచున్, సార్థవాహ సమూహంబులతోడన్=బిడారుతోఁగూడ, అరిగినన్=వెళ్లఁగా.

107. ఆచనుప = ఆబిడారు, కడున్ = మిక్కిలి, ఎండ, ఎక్కు వంతకున్=ఎక్కువంతవఱకు, ఉడుగక=నిలువక, ఉగ్రాటవిలోన్=భయంకరమైన యడవియందు నడచి, బహుశీతజలములన్ = మిక్కిలి చల్లనినీటిచేత, బెడఁగు = రమ్యము, అగు, ఒకచెఱువు ఒద్దన్ = సొంపయిన యొక చెఱువు గట్టున, పెద్దయుఁన్, మిక్కిలి, దప్పిన్=దాహముచేతను, విడిసెన్=దిగెను.

108. అంతన్ = తరువాత.

109. అర్ధరాత్రమునప్పుడు=సగమురాత్రియందు, అందులకున్ = ఆచెఱువులోనికి, గజయూథములు = ఏనుఁగులగుంపులు. జలకాంక్షన్ చేసి = నీరువట్టుచేత, అంబుధివిమలజలంబులు=సముద్రమునందలి నిర్మలములైన నీళ్లు, ఆస్వాదింపన్=త్రాగుటకు, చనుదెంచు జలధరసమితి యట్లు=వచ్చునట్టి మేఘపంక్తియో యనునట్లు, ఏతెంచెను=వచ్చెను. ఈచనుపలోనన్=ఆబిడారులో, నిద్రాశవసక్తులు ఐ=నిద్రయందుఁ జిక్కినవారై, మైమఱచి నిద్రించువారై, ఉన్నవారు, ఉన్నతద్విపముల ఉగ్రపాదహతిన్ చేసి-ఉన్నత=ఎత్తైన, ద్విపముల=ఏనుఁగులయొక్క, ఉగ్ర=గొప్పవైన, పాద = కాళ్లయొక్క, హతిన్ చేసి=త్రొక్కుడువలన, భిన్నఅంగులు=చేతులు, కాళ్లు మొదలగునవి విఱిగినవారు, ఐరి. అందున్ = వారిలో, ఉక్కుఅడఁగి = ధైర్యముపీడి, కొందఱు, ఆఱచిఁపూఁతలుపెట్టి, ప్రాణభీతిన్ = ప్రాణములు పోవుననెడి భయముతో,

పఱచి = పరుగెత్తి, మహీజములు=చెట్లు, ఎక్కిరి, చనుప=బిడారు, పెనుప్రు అఱి = సంతోషముపీడి, అవినీతుసిరి అప్పోలెన్ = అడఁకువలేనివానిసంపద కైవడి, అడఁగి=తగ్గి, విరిసి=చిందరవందరయై, చనియెన్ = పోయెను.

110. అట్టి సంక్షోభంబునన్=అట్టి కలవరపాటునందు, మరణంబునకున్ తప్పి=చావునుండి తప్పించుకొని; దమయంతి, ఆత్మగతంబునన్=తన మనస్సులోపలనే. (పై పద్య. అన్వ.)

111. విధి=దైవము, జీవిత అర్థులు ఐన=బ్రతుకుటయందపేక్ష గలవారగు, జీవులన్ = ప్రాణులను, సుఖసుప్తులు ఐనవారిన్ = హాయిగా నిద్రించు వారిని, అణవన్ అణపన్ = (వారు) కూఁకలు పెట్టుచున్నను, చంపెను. మరణకాంక్షన్ = చావఁగోరికతో, ఉన్న, మగువన్ = స్త్రీయైన నన్నున్, చంపఁగన్=చంపుటకు, మఱచెను. (అది=ఆవిధి) కరంబు=మిక్కిలి, మందబుద్ధి = బుద్ధిలేనిది.

(విధి చావనున్నవారిని జంపక, బ్రతుకఁగోరువారిని జంపెను గనుక మూఢబుద్ధిగలవాఁ డని దమయంతి విసుగుచే దైవమును దూఱెను.)

112. ఈచన్వతోన్ = ఈబిడారుతోఁగూడ, చని = వెళ్లి, ఈవనక్లేశంబున్ = ఈయరణ్యవాసదుఃఖంబు, తలఁగుదును = పాయుదును అని, బుద్ధిన్=మనస్సునందు, తలఁచి, ఉన్నన్ = ఉండఁగా, ఉరుతరసార్థపయోరాశి-ఉరుతర=మిగుల గొప్పదైన, సార్థ=వర్తకుల బిడారసెడి, పయోరాశి= సముద్రము, హస్తియూథ అగస్త్యుచేన్=ఏనుఁగులగుంపనెడి యగస్త్యమహా మునిచేత, పీతము అయ్యెన్=త్రాగఁబడెను. (తొల్లి అగస్త్యమహాముని పుడిసిలితో త్రాగి, సముద్రమున బొట్టునీరుకూడ లేకుండఁ జేసెనఁట. అట్లె యా యేనుఁగుల గుంపు బిడారునంతయుఁ గాలిక్రింద వేసి త్రొక్కి చంపివేసెను. కనుక బిడారంతయు నిహత మాయె నని తా. రూపకాలంకారము.) అదియున్ =అట్లగుటయు, తొలుమేనన్=ముందటి జన్మమునందు, దుష్కృతశక్తియో= పాపబలమో, వగవంగన్ = యోచింపఁగా, నాస్వయంవరమునాఁడు =

నా పెండ్లియప్పుడు, సురవరులు=దేవతలలో మేటులగు ఇంద్రాదులు, అర్థులై = నన్నుఁ గోరినవారై, చూచుచున్, ఉండఁగన్, నలున్, వరియించిన నాఁటి యెగ్గు=కోరిననాఁటి తప్పిదమును, తలఁచి, వేల్పులు, ఇట్టి యాపదలు=ఇట్టికష్టములు, చేసిరి ఓ=కలిగించిరో, అమరకోపమునన్ అ=దేవతల యాగ్రహముచేతనే, కావియోగదుఃఖము=కాయెడఁబాటువలనివంత, నాకున్, కలిగెను. ఇంకన్, ఏమి, చేయుదును, అనుచున్, అంబుజాక్షి=తమ్మికంటి, వగచుచున్ ఉండెన్=దుఃఖించుచుండెను.

113. ఇట్లు దుఃఖించుచు, దమయంతి, ప్రభాతంబు ఐనన్=తెల్లవాఱఁగా, హతశేషులు అయినవారలతోన్=చావఁగా మిగిలినవారితో, అనవరతప్రయాణంబులన్=ఎడతెగనిదారినడకలచేత, చేదిపతిపురంబు=చేదిరాజు పట్టణంబును, చొచ్చి=ప్రవేశించి, జనసంకులంబు జనులచేఁ గ్రిక్కిఱిసినది, అయిన, రాజమార్గమున్ = రాచబాటను, తఱియన్=సమీపింపఁగా, వచ్చుచున్నదానిన్=వచ్చునదియు, దినకర...సరంబు-దినకర=సూర్యునియొక్క, ప్రభా=కాంతులయొక్క, పటల=సమూహముచేత, ధూసరంబు=తెల్పునల్పువన్నెకలసినది, అయిన, దివాతనచంద్రరేఖయున్ పోలెన్ = పగటిపూఁటనుండెడి చంద్రరేఖవలె, దీప్తివిహీనయై=కాంతిలేనిదై, డస్సియున్=అలసటనొందియు, రమ్య ఆకృతి ఐనదానిని = చక్కనిరూపంబుగలదియునైన యా దమయంతిని, ప్రాసాదతలగత = మేడమీఁదనున్నది, ఐన, రాజమాత=రాజుతల్లి, ఆదమయంతిన్, దవ్వులన్ = దూరమునందె, కని, తనదాదికిన్ = తన దాదితో, ఇట్లు, అనియెన్.

114. ధూళిధూసర అలకములు=దుమ్ముచే నిండినముంగురులు, తూఱుచుండన్=రేఁగియుండఁగా, జీర్ణమై=చినిఁగినదై, కడున్=మిక్కిలి, మాసిన చీరన్, కట్టి, అబల=ఒకానొకపడుచు, ఉన్మత్తవేషిణి=పిచ్చివేషము ధరించినది, ఐన లచ్చియున్ పోలెన్ = లక్ష్మీదేవివలె, ఇటన్ = ఇచ్చటికి, వచ్చుచున్నది. దానిన్, కంటె=కంటివి+ఎ = కంటివి ఎ = చూచితివా.

115. అక్కోమలియందున్ = ఆచిన్నదానియందు, నాకున్, అతిస్నేహంబు=ఎక్కువప్రేమ, అయినయది=కలిగినది. దానిన్, తోడ్కొని=పిల్చుకొని, రమ్ము, అనినన్, అదియున్=ఆదాదియు, దమయంతిన్, తోడ్కొని=పిల్చుకొని, రాజమాతయొద్దకున్=రాజుగారితల్లియొద్దకు, చనినన్ = పోఁగా, రాజమాతయున్, దానిన్, చూచి, నీవు, ఎవ్వరిదానవు = ఎవ్వనిభార్యవు. ఇట్లు, ఏల, దుఃఖ ఆవేశ వివశవు = దుఃఖముయొక్క పూనికచే, పరవశవు, అయి=ఉన్నదానవు, చెప్పుము. అనినన్. దమయంతి, ఇట్లు అనియెన్.

116. అవ్వ=ఓయమ్మా! జితవైరి = శత్రువుల గెల్చువాఁడయిన, మత్పతి=నామగఁడు, జూదము ఆడి, నిర్జితుఁడు ఐ=ఓడినవాఁడై, చనినన్ = (అడవులకు) రాఁగా, పతితోడన్ = మగనితోడ, నీడయున్ పోలెన్=నీడవలె, నేను, పాయక=విడువక, అరిగి, అతిబుభుక్షా ఆతురుండు = ఎక్కువ యాఁకలిచే డస్సినవాఁడు, ఐనపతిచేతన్, దైవ అనుమతిన్ చేసి = దైవము ప్రోత్సాహమువలన, వంచితనైతిని = మోసపుచ్చఁబడితిని. ఒక్కచోన్, మఱచి, నిద్రించి. (పై క. అ.)

117. అంతనుండియున్=అది మొదలుకొని, ఆమ్మహానుభావున్=ఆ మహాసమర్థుని, ఏకవస్త్రున్ = ఒంటిబట్ట గట్టినవానిని, అతిమనోహరున్ = మిగులనందమైనవానిని, అన్వేషించుచున్=వెదకుచు, సైరంధ్రీవ్రతంబున్ = పనికత్తెవలె నలంకారములు మొదలగునవి లేకుండుట యనునియమమును, చేకొని=పూని, వియోగఅనలంబునన్=పతివిరహ మనెడి యగ్నితాఁకుడుచేత, కంది=మాడి, కందమూలఫలంబులు అ = గడ్డలు, దుంపలు, పండ్లుమాత్రమే, ఆహారంబు గాన్=ఆహారముకాఁగా. ప్రొద్దుపడినచోటు అ = అస్తమయమైన తావే, నివాసంబుగాన్ = ఉనికిపట్టుకాఁగా, మృగంబులు అ = అడవిజంతువులే, సహాయంబుకాన్=తోడుకాఁగా, వనంబునన్=అడవియందు, పరిభ్రమించెదను = తిరిగెదను. అని, బాష్పజలంబులన్ = కన్నీళ్లచేత, ఉరస్స్థలపరాగంబు = రొమ్మునందుఁ బడినదుమ్ము, పంకంబుచేయుచున్ = బురద

యగునట్లు చేయుచు, ఘుంకక, ఉన్నన్, ఆదమయంతికిన్, రాజమాత, ఇట్లు, అనియెన్.

118. ఇందీవరదళనేత్ర=నల్లగలువలం బోలు కన్నులు గలదానా, నీవు, నాకడన్, ఉండుము, (నేను) నీపతిని, రోయంగన్ = వెదకుటకు, భూదేవ ఉత్తములన్ = బ్రాహ్మణశ్రేష్ఠులను, పనిచెదను = పంపెదను, నావుడున్ = అని చెప్పఁగా, భీమునందన = దమయంతి, నెమ్మిన్ = ప్రేమతో, అనియెన్.

119. ఏను, సైరంధ్రీవ్రతంబు, చేకొని యుండెదను=పూనియుండెదను. ఉచ్ఛిష్టంబు = ఎంగిలి, భుజియింపను=తినను. పదధావనంబుచేయను = (పరపురుషుల) కాళ్లు కడుగను, పరపురుషులతోన్, పలుకనోపను = మాటలాడఁజాలను. పతిన్ = భర్తను, అన్వేషించుపొంటెన్ = వెదకునిమిత్తమై, అరిగెడు బ్రాహ్మణులతోన్, పలుకుదును. అట్లు ఐనన్=నీవు ఈప్రతిజ్ఞల కొప్పుకొంటివేని, నీయొద్దన్, ఉండుదును. ఒండువిధంబు ఐనన్ = వేఱువిధముగా నున్నను, ఉండనేరను=(నీకడ)ఉండఁజాలను. అనినన్, రాజమాత, సంతసిల్లి, నీకున్, ఇష్టంబు ఐనవిధంబునన్ అ=ఇచ్ఛచొప్పుననే, నాయొద్దన్ అ=నావద్దనే ఉండుము. అని, దానిన్=ఆదమయంతిని, అతిగౌరవంబునన్=ఎక్కువమర్యాదతో, చేకొనియుండన్ = ఉంచుకొనుటకు, తనకూఁతున్, సునంద యనుదానిన్=సునంద యను పేరుగల తనకూఁతును, సమర్పించినన్ = సహాయముగా నియ్యఁగా.

120. నలుదేవి=నలునిపట్టపుదేవి యగుదమయంతి, చైద్యేశుపురిన్ = సుబాహుని పట్టణంబునందు, ఎదన్ = మనస్సునందు, పతిన్ = భర్తను, తలఁచుచున్, దుస్స...ర్దిత ఐ-దుస్సహ=ఓర్వరాని, వియోగ=ఎడఁబాటనెడి, తాప=వేఁడిమిచేత, అర్దిత ఐ=కమలినదై, అలయక = శ్రమచెందక, పుణ్యవ్రతములు=మేలుగావించెడినోములు, సలుపుచున్ = చేయుచు, సైరంధ్రి అనఁగన్ = సైరంధ్రి యనుపేరుతో, ఉండెను.

121. అటన్ = అడవిలో, నలుఁడు, దమయంతిని, పాసి, దారుణ అరణ్యములోన్ = భీకరమైన యడవిలో, అరుగువాఁడు = పోవుచు, ముందటన్ = ఎదుట. (పై ప. అ.)

122. దవదహనంబు = కాఱుచిచ్చు, అవిరళవిస్ఫులింగ నివహంబులన్ = దట్టములైన మిణుఁగుఱుల రాసులచేత, అభ్రపథంబున్ = ఆకాశమార్గమున, అంటుచున్ = తాఁకుచు, ఉదగ్రతరుదాహము చేయుచున్ ఉన్నన్ = ఎత్తైన చెట్లను గాల్చుచుండఁగా, మానవపతి = నలుఁడు, దాని యంతరమునన్ = ఆ మంటనడుమ, నరనాథ = ఓరాజా, నన్నున్, గారవమునన్ = ప్రేమతో, వేగ = త్వరగా, కావన్ = రక్షించుటకు, ఇటన్ = ఇచ్చటికి. రమ్ము, అను, ఆర్తమహానినాదమున్ = నొచ్చిన గొప్పధ్వనిని. (పై ప. అ.)

123. విని = ఆలకించి, శంకింపక = జంకక, చెచ్చెరన్ = వేగముగా, అనఘుఁడు = పాపరహితుఁడైన నలుఁడు, అతి ఉదగ్రదవానలమధ్యంబునకున్ - అతి = మిక్కిలి, ఉదగ్ర = హెచ్చిన, దవానల = కాఱుచిచ్చు యొక్క, మధ్యంబునకున్ = నడుమునకు, అరిగి, దీనఆననున్ = దేవురింపు మోముగలవానిని, కుండలిత అంగున్ = చుట్టచుట్టికొనిన మేనుగలవానిని, ఒక్కనాగకుమారున్ = ఒక్క చిన్నపామును, కనియెన్.

124. ఆనాగకుమారుఁడు = ఆపాఁపకూన, కృత ఆంజలి ఐ = చేతులు గట్టుకొన్నవాఁడై, ఏను, కర్కోటకుండు అనువాఁడను, కర్మవశంబునన్ = పాపకర్మవశముచేత, ఒక బ్రహ్మఋషిన్ = ఒక బ్రాహ్మణుఁడయి ఋషియైన వానిని, ఉల్లంఘించి = మీఱి, తత్ శాపంబునన్ = ఆమునిశాపంబువలన, ఎక్కడన్ = ఎచ్చోటికిని, కదలన్ - నేరక = కదలఁజాలక, ఉన్నవాఁడను.

125. నాలుగుదెసలన్ = నలువైపులను, దావజ్వాల ఆవళి = కాఱుచిచ్చుమంటలయొక్కగుమి, కవిసెను = చుట్టుకొనెను, మండి, చాన్ = చావను, ఓపన్ = చాలను, మహీపాలక = ఓరాజా, నన్నున్, ఒక సరసీకూలమునన్ = ఒక చెఱువు గట్టున, చేరంగన్ = చేరునట్లు, దయన్ = ప్రేమతో, ఎత్తికొనిపొమ్ము.

126. నన్నుఁ, రక్షించినఁ=కాపాడినట్టియిన, నీకుఁ, ప్రియంబు, చేయఁ నోపుదును=చేయఁగాలుదును. అనినఁ, వానిని=ఆకర్కోటకుని, ఎత్తికొనిపోవఁ, చులకనై=తేలికయై, అంగుష్ఠమాత్రశరీరుఁడు=బొట్టనవ్రేలంత శరీరము కలవాఁడై, ఉన్నఁ=ఉండఁగా, ఎత్తికొని, నలుఁడు, అతిత్వరితగతిఁ=మిక్కిలి వేగముగలనడకతో, అరిగి=పోయి, దావవర్జితము=కాఱుచిచ్చులేనిది, ఐన, ఒక్క, సరోవరసమీపంబునఁ = చక్కనికొలనియొద్ద, విడువఁ పోయినఁ=విడిచిపెట్టఁబోఁగా, ఇంకను, పది అడుగులు, అరుగుము. నీకుఁ, శ్రేయఃప్రాప్తిఁ, చేసెదను = మేలొనరించెదను. అనినఁ, అడుగులు, ఎన్నికొనుచుఁ=లెక్కపెట్టుచు, పోయి. పదియవ అడుగునఁ=పదవయడుగు పెట్టునప్పుడు, అహ్వానము చేతఁ, దష్టుండు ఐ=కఱవఁబడినవాఁడై, తనరూపంబు విడిచి, వికృతరూపంబుతోఁ=మాఱువేసముతో, ఉన్న అనలునకుఁ, కర్కోటకుండు, ఆత్మరూపంబు=తనస్వరూపము, చూపి, ఇట్లు, అనియెఁ. అయ్యా, ఓనలమహారాజా, నీవు, నాచేఁ, విషపీడితుండవు=విషముచే నొప్పింపబడినవాఁడవు, ఐతివి, అని, దుఃఖింపవలదు, నిన్నుఁ, ఒరులు = ఇతరులు, ఎఱింగినఁ=తెలిసికొనిరేని, ఎగ్గు=కీడు, అగుఁ, కావున, వికృతశరీరుఁ = మాఱినయాకారంబుగలవానినిఁగా, చేసితిని. ఎంత కాలంబు నీశరీరంబునఁ, నావిషంబు, ఉండును=ఉండునో, అంతకాలంబును = అంతవఱకును, నీకుఁ, విషో...భయంబు-విష ఉరగ=విషముగల పాములు, రాక్షసులు, పిశాచులు, శత్రువులు వీరివలని భయము, లేదు. సర్వసంగ్రామజయంబును=అన్నియుద్ధంబులయందు గెల్పును, భార్యాసంగమంబును=భార్యతోఁగూడికయు, ఎప్పటియట్లు అ = యథాప్రకారముగా, రాజ్యవిభవంబును = రాజ్యసంపదయును, అగును. నీకుఁ, ఎప్పుడేనిఁ = ఎప్పుడైనను, నిజరూపంబు = స్వకీయరూపమును, చేకొనఁ=కైకొనుటకు, ఇష్టంబు=కోరిక, అగుఁ=కలుగునో, అప్పుడు అ=అక్షణమే, నన్నుఁ, తలంపుము. ఈవస్త్రంబు, నీయొద్దకుఁ, వచ్చును. దీనిఁ, ధరియించుడుఁ = కట్టుకొనఁగా, నిజరూపప్రాప్తి = సొంతరూపము నొందుట, అగుఁ, అని, చెప్పి, వెండియుఁ, ఇట్లు, అనియెఁ.

127. ఇలన్=భూమియందు, ఇక్ష్వాకుకులజుఁడు = ఇక్ష్వాకువంశమునఁబుట్టినవాఁడు, ప్రసిద్ధుఁడు = కీర్తిచెందినవాఁడు, అగు, ఋతుపర్ణుఁడు, అనెడు మహీశుఁడు = రాజు, (కలఁడు, అతఁడు,) నీకున్ = నీచేత, సంసేవ్యుఁడు=చక్కఁగాఁ గొలువఁదగినవాఁడు, అగున్, అతనిన్=ఆఋతుపర్ణుని, కొలిచి, అందున్=అతనియొద్ద, అలయక=బడలిక నొందక, ఉండుము, ఈవు, అతనికిన్, అశ్వహృదయఆఖ్యము అగు విద్య=అశ్వహృదయ మను పేరు గల విద్యను, ఇచ్చి = ఉపదేశించి, అతనిచేన్ = అతనివలన, అక్షహృదయము అను విద్యన్, చేకొనుము = గ్రహింపుము.

128. మఱియు, బాహుకుండు అను, నామంబుతోన్ = పేరితో, సూతవృత్తిన్=సారథ్యముచేయు కొలువునందు, ఉండుము, అని, హిత, ఉపదేశంబుచేసి=మేలుపలుకులు చెప్పి, కర్కోటకుండు, అదృశ్యుఁడు ఐనన్=కనఁబడకపోఁగా, తత్ వచనంబునన్ = ఆకర్కోటకుని మాటచొప్పున, నలుండు అయోధ్యాపురంబునకున్, చని, ఋతుపర్ణున్, కని, ఏను, బాహుకుండు, అనువాఁడను. అశ్వశిక్షయందున్ = గుఱ్ఱములను చక్కఁజఱచుటయందు, కుశలుఁడను=నేర్పరిని. అన్నసంస్కారంబును = వంటచేయుటయు, శిల్పంబులు పెక్కులు = చేతిపనులు అనేకములు, రచియింపన్ - నేర్తున్= చేయఁగలను. భవత్ సేవ అర్థిని ఐ=మీవద్ద కొలువుఁ గోరినవాఁడనై, వచ్చితిని. అనినన్, వానికిన్, ఋతుపర్ణుండు, ఇట్లు అనియెన్.

129. నాయొద్దన్, ఉండెదు ఏని=ఉందువేని, మదీయ...ధృతి - మదీయ=నావైన, రథఅశ్వ = తేరిగుఱ్ఱములయొక్క, గమన=పోకలయందు, ధృతి=దిట్టతనమును, శీఘ్రముగాన్ = త్వరగా, చేయుము = కలిగింపుము. నావుడున్=చెప్పఁగా, అట్టులు అ = ఆ ప్రకారమే చేసెదను. అని, నలుఁడు, వానిన్ = ఆఋతుపర్ణుని, మదిన్ = అపేక్షతో - ఇష్టముతో, సేవింపన్= కొలిచెను.

130. ఇట్లు, ఋతుపర్ణునొద్దన్, అశ్వ అధ్యక్షుఁడై=గుఱ్ఱముల విచారణాధికారియై దుష్టాశ్వంబులన్ = చెడ్డగుఱ్ఱములను, వశగతంబులన్ చేయుంచున్=లోఁబఱచుకొనుచు, అశ్వవరంబులన్=మేటిగుఱ్ఱములను, ఆరోహణంబులన్=సవారులను, శిక్షించుచున్=నేర్పుచు, రసవంతంబుగన్=రుచిగలిగియుండునట్లు, అన్నసంస్కారంబు - చేయుచున్=వంటవార్పులు చేయుచు, ఋతుపర్ణునియుక్తుఁ=ఋతుపర్ణమహారాజుచే నేర్పఱుపఁబడినవారు, అయిన, వార్ష్ణేయజీవలులు=అను పేరుగలవారు, తనకున్, సహాయులు కాన్ = తోడైయుండఁగా, ప్రచ్ఛన్నుండై ఉండి = మఱుఁగువడియుండి, ఒక్కనాఁడు, ఏకాంతంబునన్ = ఏకతంబునందు, దమయంతిన్, తలపోసి=తలంచుకొని, తనరాకన్=తాను విడిచివచ్చుటను, తలఁచి = ఎంచుకొని. (పై ప. అ.)

131. ఇభరాజగమన=మేటియేనుఁగువంటి నడకగలదానా, నీవు. ఎందులకున్, అరిగితివి. ఉడురాజవదన=చంద్రబింబమువంటి ముఖముగలదానా, ఎందున్, ఉన్నదానవు. అబల=ఓచిక్కినదానా, అడవులలోన్ = అడవులయందు, ఎవ్వరిచేతన్, పట్టువడితి=చిక్కికొంటివి. అశనాపేక్షన్=ఎరమీఁది కోరికతో, పఱచుచున్న ఉగ్రమృగంబుల ఉదరంబులోన్=పరుగెత్తుచుండు భయంకరమృగంబుల కడుపులలోపల, ఉన్నదానవే = ఉన్నావా? నీ తల్లిదండ్రుల కడన్, ధృతిన్=ధైర్యముతో, ఉన్నదానవే. దేశాంతరంబులన్= ఇతరదేశములందు; ఉన్నదానవే = ఉన్నావా. అంచున్=అని చెప్పుచు, నలుఁడు, శోకము, ఉత్కటముగాన్=హెచ్చుఁగా, ఉదిత...త్ముఁడై-ఉదిత=హెచ్చిన, మదన=మన్మథబాధచేత, విమోహిత=మైమఱపు గలిగిన, ఆత్ముఁడై-మనస్సుగలవాఁడయి, హృదయ ఈశ్వరిన్ = దమయంతిని, తలఁచి, రాత్రియెల్లన్=రాత్రియంతయు, తాపమునను=మన్మథసంతాపముచే నిద్ర, లేక, వంది=వాడుపాఱి, నిట్టూర్పులు ఊర్చుచున్=విడుచుచు ఉండెను.

132. అతని ప్రలాపంబు = అతఁడు వదరుటను, విని, జీవలుండు, ఆత్మగతంబునన్ = తన మనస్సులోపల.

133. ఇతండు=ఈబాహుకుఁడు, అణఁపోఁడుక్=సగముగూనును, కుఱుచచేతులు = పొట్టిచేతులును, ఒఱపశరీరమును = వంకరమేనును, కలిగి ఒరులకున్ = ఇతరులకు, చూడన్ కొఱ కాక ఉండియున్ = చూచుట కసహ్యుఁడుగా నున్నను, యువతీప్రియుఁడు ఐ = వయసు చిన్నదాని కిష్టుఁడై, మన్మథునొప్పులన్=మన్మథబాధలయందు, పడియెడున్ = చిక్కియున్నాఁడు.

134. ఏం చేతన్, వరియింపఁబడియెడు వనిత = కోరఁబడు సుందరి, పిలిచెంటెన్, చెప్ప= దమయంతి, కాకఉన్నె=కాకుండునా, అనుచున్, బాహుకునొద్దకున్, వచ్చె. నితలఁచుచున్న భార్యకున్ = నీవు స్మరించెడి భార్యకును, నీకున్, ఏల, వియోగంబు = ఎడఁబాయుట; అయ్యెను=కలిగెను. అని, అడిగెన్. బాహుకుండు, ఇట్లు, అనియెన్.

135. సన్నుక్, చూచి, నగరు ఎ=(జనులు) నవ్వరా? నలినాక్షి= కమలనేత్రము గల సుందరి నాకున్, ఏల = ఎందుకు, విప్రయోగము = ఎడఁబాయుట, ఏల, వినవే. (వినుము-వే)=వినుమయ్యా, ఏలకో=ఎందుకో, నేను, ఎఱుఁగను, తొల్లి = మునుపు, మందప్రజ్ఞుఁడు (మూఢబుద్ధిగలవాఁడు) అను భటుండు=ఒక బంటు, తన లతాంగిన్=తన ప్రియురాలిని, పాసి.

136. దానిన్, అన్వేషించి=వెదకి, ఎందుకు = ఎచ్చటను, కానక, ప్రలాపించినన్=విలపింపఁగా, తత్ప్రకారంబు=ఆరీతిని, ఏను, అనుకరించితిని= నటించితిని. అని, చెప్పె; ఇట్లు, అయోధ్యాపురంబునన్=అయోధ్యాపట్టణము నందు, బాహుకనామంబుతోన్=బాహుకుం డనెడిపేరితో, ప్రచ్ఛన్నుఁడు ఐ=మఱఁగినవాఁడై, నలుఁడు, ఉండెను. అంతన్=తర్వాత, అటన్=అచ్చట, విదర్భఈశ్వరుఁడు = విదర్భరాజగు భీముఁడు, నలురాజ్యభ్రంశంబు=నలుని రాజ్యము కోల్పోకను, విని, కూఁతురును, అల్లుఁడును, ఎటన్ = ఎచ్చటికేఁ పోయిరో, ఎట్లు ఉన్నవారో, అని, శోకించి=విలపించి.

137. అపారబలుఁడు=మేరలేని బలముగలవాఁడు, (భీముఁడు) సదాచారులన్=చక్కని యాచారముకలవారిని, విద్వాంసులన్=అన్నిటిని దెలిసిన వారిని, ఇష్టులు ఐన బ్రాహ్మణులను = తనయందుఁ బ్రేమగల బ్రాహ్మణులను, సత్కారంబులన్=మర్యాదలచే, తనిపి=తృప్తినొందించి, వారిన్=బ్రాహ్మణులను, కడునెయ్యముతోన్ = ఎక్కువ యుత్సాహముతో, వారలన్=ఆ నల దమయంతులను, రోయఁగన్ = వెదకుటకై, పంచెన్ = పంపెను.

138. మఱియు, నల దమయంతులు, ఉన్నచోటు, ఎఱింగి, వచ్చిన వారికిన్, వేయిగద్యాణములు=వేయివరహాలు, ఇత్తును. అనియున్, వారలన్, తోడ్కొని=పిల్చుకొని, వచ్చువారికిన్, గోసహస్రంబులు = పెక్కు గోవులును, అగ్రహారంబులును = మంచి గ్రామములును, ఇత్తును అనియు, పలికి, పంచినన్ = పంపఁగా.

139. జగతీదేవవుత్తములు=బ్రాహ్మణశ్రేష్ఠులగువారు, నిఖిలదేశములకున్=అన్నిదేశములకును, వడిన్=వేగముగా, అరిగి, జగతీచక్రమునన్ = భూమండలమునందు, కల=ఉన్న. నగర...ణంబులు - నగర = పట్టణములు, మహాగ్రామ=గొప్ప యూళ్లు, పక్కణంబులు=పల్లెలు, కలయన్ = అంతటను, ఇమ్ముగన్ = చక్కఁగా, రోసిరి = వెదకిరి.

140. అందున్=వారిలో, సుదేవుఁడు, అను బ్రాహ్మణుండు, చేదిపతి=చేదిదేశపురాజు, ఐన సుబాహుపురంబునకున్, చని, పుణ్యాహవాచనంబు=ఇంటి యశుచిత్వము తొలఁగుటకై చేయు నొక కర్మవిశేషమును, చేయింపఁబోవు బ్రాహ్మణులతోన్, రాజగృహంబు = రాచనగరు, చొచ్చి, అంతఃపురంబునన్, సునందాసహిత ఐ=సునందతోఁగూడినదై, ఉన్నదానిన్ = ఉన్నదియు, ధూళిధూసర ఐ = దుమ్ముచేఁ గప్పఁబడినదై, ధూమ... బద్ధ ఐన - ధూమ = పొగలయొక్క, జాల = కూటముచేత, నిబద్ధ ఐన = క్రమ్మఁబడినదియగు, అగ్నిప్రభయుం బోలెన్=నిప్పుమంట వలెను, నీల... తంబు ఐన - నీల=నల్లని, అభ్ర = మేఘములచేత, సంవృతంబు అయిన =

కప్పఁబడినది యగు, చంద్రరేఖవలెను, బహు...నిమగ్న ఐన - బహు = విస్తారమైన, పంక=అడుసునందు, నిమగ్నఐన = మునిఁగిన, మృణాళియుంబోలెన్ = తామరతూఁడువలెను, ఏర్పడకఉన్నను = స్పష్టముగాఁ దెలియకున్నను, తదీయ...తంబు ఐన - తదీయ = దానివగు, భ్రూ = కనుబొమ్మల, యుగ=జంటయొక్క, మధ్య=నడుము, గతంబుఅయిన=ఉన్నట్టి, సూక్ష్మ లక్షణంబు=సన్నని మచ్చను, ఇమ్ముగాన్=బాగుగా, నిరీక్షించి, దమయంతికిన్ - ఎఱింగి, ఇది, పతివియుక్తయై = భర్తనుబాసి, శుష్క...ప్రవాహంబు ఐన=నీటిపాఱుదలలేని, నదియుంబోలెన్ = ఏటివలెను, శూన్య...కమలంబు = తామరపువ్వులులేని, నళినియుంబోలెన్ = తామరతీఁగవలెను, ఒప్పకుండియున్ = ప్రకాశింపకుండినను, తన పతివ్రతాత్వంబునన్=తన పాతివ్రత్యముచేత, ఒప్పుచున్నది = ప్రకాశించుచున్నది.

141. భామలకున్=స్త్రీలకు, పతిభక్తి అ=మగనియందుఁ బ్రేమయే, అనపహార్యంబు=శత్రువులచే దొంగిలింపరానిదియు, తేజోమయంబున్ = కాంతిస్వరూపమైనదియు, సర్వగుణంబులకున్=అన్నిసుగుణములకును, గురుతరంబు=మిక్కిలి ముఖ్యమైన, అలంకారంబు=సొమ్ము, పరమము ఐన=గొప్పదైన భూషణము, పెఱభూషణములు = తక్కిన సొమ్ములు, ఇట్టివే = ఈలాగుండునవియా. (కా వనుట.)

142. రోహిణికిన్ = రోహిణీదేవతకు, చంద్రసమాగమంబునుం బోలెన్=చంద్రునితో కూడికవలె, దీనికిన్, భర్తృసమాగమంబు=పెనిమిటితోడికూడిక, ఎన్నఁడు, అయ్యెడున్ ఓ=కలుగనున్నదో, తుల్య...జాత్యులు- తుల్య=సమానమైన, శీల = మంచినడవడి, వయః=ఈడు, రూప=ఆకారము, అభిజాత్యులు=సత్కులంబునఁ బుట్టుక యనునవి గలవారలు, ఐన నల దమయంతులు, ఒక్కటన్=ఒక్కచోట, ఉండన్ = ఉండఁగా, చూచి, విదర్భేశ్వరుఁడు = భీముఁడు, ఎన్నండు, కృతార్థుఁడు = కోరిన కోరికను పూర్తిచేసికొన్నవాఁడు, అయ్యెడున్ ఓ = కాఁగలఁడో, అంచున్ = అని యెంచుచు, అల్లన్ అ = మెల్లగా, ఇట్లు, అనియెన్.

143. అవ్వ=అమ్మా, నీ తల్లిదండ్రులకున్, ఆత్మజులకున్=బిడ్డలకు, బంధుజనులకున్=చుట్టములకును, కుశలంబు అ=క్షేమమే, భామ=ఓసుందరీ, వారు, నీదుకుశలము = నీక్షేమము, ఎఱుఁగునంతకున్ = తెలియువఱకు, వగన్ కూరి = విచారంబునొంది, వగచుచున్న వారు=దుఃఖపడుచున్నారు. ఇంకను, వారలవంత=వారిదుఃఖము, ఉడుగును=తీఱును.

144. దేవి = ఓరాణీ, ఏను, భవత్ భ్రాతృసఖుండను=నీయన్నకు స్నేహితుఁడను, సుదేవుండు, అను బ్రాహ్మణుండను. విదర్భఈశ్వరుండు=విదర్భరాజు (నీతండ్రి), నీయున్నచోటు=నీవున్నతావు, ఎఱుంగన్, పెక్కండ్రు=అనేకులను, బ్రాహ్మణులను, పుచ్చినన్ = పంపఁగా, నేను, ఇందులకున్ = ఈపురంబునకు, వచ్చి, నాపుణ్యంబునన్ = నాయదృష్టవశంబున, నిన్నున్, కంటిని, అనినన్, దమయంతి, వానిన్=ఆ సుదేవుని, ఎఱిఁగి=ఆనవాలుపట్టి, తన తలిదండ్రులన్, బాంధవులన్, ప్రత్యేకంబు అ = వెవ్వేఱుగా, (కుశలంబు=క్షేమము) అడిగి, అశ్రుజలంబులు = కన్నీరు, ఉరులన్=దొర్లునట్లు, ఏడ్చుచున్నన్, చూచి, ఏలకో (ఏలకున్ ఓ)=ఎందుకో, ఇప్పుడు, సైరంధ్రి, ఏడ్చుచున్న యది, అని, సునంద, రాజమాతకున్, చెప్పిపుచ్చినన్ = చెప్పి పంపఁగా.

145. వారిజదళలోచన = తామరఱేకులంబోలు కన్నులు గలదగు, రాజమాత=రాజుగారితల్లి, వనితానివహంబుతోడన్=స్త్రీలగుంపుతోఁగూడ, అంతిపురంబునన్ = అంతఃపురంబునందు, ఉన్న, నృపనందన అగు = రాజపుత్రియగు, దమయంతికడకున్, తద్దయున్ = మిక్కిలి, వేడ్కన్=ఉత్సాహముతో, చనుదెంచెను.

146. ఇట్లు వచ్చి, తమలోన్=వారి లోలోపల, మాటాడుచున్న బ్రాహ్మణునిన్, దమయంతిన్, చూచి, రాజమాత, ఇట్లు అనియెను. అయ్యా=ఓబ్రాహ్మణుఁడా, ఇది, ఎవ్వనికూఁతురు, ఎవ్వనిభార్య, ఏమికారణంబునన్=ఏ హేతువుచేత, తన భర్తను, బాంధవులను, పాసి, పుణ్యవ్రతంబులు=పుణ్య

ప్రదములైననోములు, సలుపుచున్నయది=చేయుచున్నది. దీనిని, నీవు, ఎట్లు, ఎఱింగితివి, ఈకోమలినామంబు=ఈచిన్నదానిపేరు. ఏమి, అని, అడిగినన్, సుదేవుండు, ఇట్లు, అనియెన్.

147. నలినఅక్షి=తామరఱేకులవంటికన్నులుగల యోరాజమాతా, ఇది, విదర్భఈశుతనయ = విదర్భరాజు కూఁతురు, పుణ్యశ్లోకుఁడు = పావనమైన కీర్తిగలవాఁడు, ఐన, నలుదేవి = నలునిరాణియగు, దమయంతి సుమ్ము= దమయంతి కదా. విధికారణంబునన్ = దైవముయొక్క యాగ్రహంబు వలన, నిజనాథుఁడు = తన పెనిమిటి, రాజ్యచలితుఁడు ఐ = రాజ్యమునుండి భ్రష్టుఁడయి, అరుగన్=పోవఁగా, తోడనే=వెంబడే, చనెను. అను, వార్త= వృత్తాంతము, వెలయంగన్ = బాగుగా, విని. భూవిభుఁడు = విదర్భరాజు, బ్రాహ్మణులను, వారిని, రోయన్=వెదకుటకై, పంపెను.

148. ఏను, ఇందులకున్ = ఇచ్చటికి, వచ్చి, మీచేతన్, సురక్షిత ఐ ఉన్న ఈ కోమలిన్ = చక్కఁగాఁ గాపాడఁబడుచున్న యీసుకుమారిని, చూచి, దీని భ్రూమధ్యంబునన్ = దీనియొక్క కనుబొమలనడుమ, పద్మనిభంబై = కమలంబుఁ బోలినదై, విభూతి అర్థంబుగాన్ = సంపదకొఱకు, విధాతృనిర్మితంబు = బ్రహ్మచేఁ జేయఁబడినది, ఐన పుణ్యలక్షణంబు = శుభచిహ్నము, పాంసుపటలచ్ఛన్నంబు ఐ ఉన్నన్ = దుమ్ముయొక్కరాశిచేఁ గప్పఁబడినది యై యుండఁగా, ఉపలక్షించి=చూచి, రాజపుత్రిన్ కాన్= దమయంతినిగా, ఎఱింగితిని, అనినన్, సునంద, శుద్ధఉదకములన్ = లేట నీటితో, దాని భ్రూమధ్యంబున్=దాని కనుబొమలు నడుమను, కడిగినన్= కడుగఁగా, అవి, విస్పష్టంబు అగుడున్ = స్పష్టముగాఁ దెలియఁగా, అందఱును, ఆశ్చర్యము నొందిరి. అంతన్=తర్వాత.

149. రాజమాత=రాజుగారితల్లి, ఆనందభరిత ఆత్మ ఐ = సంతోషముతో నిండిన మనస్సుతోఁ గూడినదై, ఆ కమలాక్షిన్ = ఆదమయంతిని, - ప్రీతితోన్ = గారాబముతో, కౌఁగిలించికొని, తల్లీ = ఓచిన్నదానా, నీవు, నాకూఁతురవు, ఏనున్, నీజననియుఁన్=నీతల్లియుఁ, పేర్మిన్, దశార్ణ మహా

రాజునకుఁ గుమార్తెలము. అదియుఁన్=నీతల్లియుం, విదర్భఈశుసతి = భీముని పట్టపుదేవి, అయ్యెను. నేను, వీరబాహునకున్, ఇంతిని, ఐతిని, అనినన్=అని చెప్పఁగా, ఆఅవ్వయున్ = ఆ రాజమాతకు, అతివినయంబుతోన్ = ఎక్కువ అడఁకువతో, నలుదేవి=దమయంతి, మ్రొక్కి, సునందను, ఎత్తికొని=కొంతసేపు తన యొడిలోఁ గూర్చుండఁ బెట్టుకొని, కరంబు=మిక్కిలి, నెమ్మిన్=ప్రీతితో, కొన్నిదినంబులు, అందున్ = ఆచేదీశునిపురంబున, ఉండి, ఒక్కనాఁడు, ఇట్టులు అనియెన్, దేవి=ఓతల్లీ, ఇదియున్=ఈపురంబును, అదియున్ = ఆ విదర్భపురంబును, ధృతిన్ = సంతోషకరంబులైన, నాకున్, పుట్టినయిండ్లు అ = పుట్టినిండ్లె. ఇందున్ అందున్ = ఇచ్చటను అచ్చటను, కడున్ = మిక్కిలి, సుఖంబు అ = సుఖమే, (కలదు.) ఎక్కడ నున్నను నొక్కటి యనియె యని తాత్పర్యము.

150. అయినను=అట్లొక్కటియైనను, తల్లిదండ్రులను, అనుజులన్ = తమ్ములను, ఆత్మజులన్ = బిడ్డలను, చూచెడువేడ్క = చూడఁగోరిక, ఉల్లంబునన్=మనసున, పుట్టినయది. విదర్భకు, పోయెదను. అనతిమ్ము = సెలవొసంగుము. అని, కృతఅంజలి = దోసిలి కట్టినది, అయిన దమయంతిన్, అతిస్నేహంబునన్ = ఎక్కువ చెలిమితో, సుతప్రేషితబలంబుతోన్ - సుత = కొడుకుచే, ప్రేషిత=పంపఁబడిన, బలంబుతోన్=సేనతో, స్వర్ణరత్నయానంబునన్ = బంగారుతోఁజేసిన రత్నములు చెక్కిన పల్లకియందు, ఉనిచి పుచ్చినన్ = కూర్చుండఁబెట్టి పంపఁగా.

151. భామ = దమయంతి, విదర్భకున్, ఏఁగి, తన బంధుజనంబుల యొద్దన్, ఉండియున్, కోమల దేహసౌఖ్యములకున్=సున్నితములైన శరీర సుఖములకు, వెలియై=దూరురాలై, మలిన అర్ధవస్త్రమున్ = మురికిగలదైన సగముబట్టయును, భూమిరజంబు = నేలదుమ్ము. అంగమునన్=శరీరమునందు, పొల్పగుచుండన్=అందము గల్గించుచుండఁగా, జీవితస్వామిన్=తన ప్రాణనాథుఁడయిన, నిజఈశున్=తన ప్రియుని, చూచుదివసంబులు=చూచుదినం

ఖులు, కోరుచున్ = (ఎన్నఁడు వచ్చునా యని) యెదురుచూచుచు, సువ్ర
తంబుతోన్ = మిక్కిలి నిష్ఠతో, ఉండెను.

152. ఇట్లు భర్తృవియోగ ఆతుర ఐన=పెనిమిటి యెడఁబాటుచే నొచ్చినదైన, దమయంతి, ప్రాణంబు, భరియింపన్ ఓపక=నిల్పుకొనఁజాలక, ఒక్కనాఁడు, ఏకాంతంబునన్, తన జననికిన్=తన తల్లికి, ఇట్లు, అనియెను.

153. శుభచరితున్ = మంచినడవడికగలవానిని, శోకఅపనోదిన్ = దుఃఖముపోఁగొట్టువానిని, పుణ్యశ్లోకున్=పావనమైనకీర్తిగలవానిని, నలునిన్, రోయన్=వెదకుటకు, పసుపుము = ఆఁకతిమ్ము తల్ ఆలోకనవిహీనను ఐ = ఆనలుని చూచుటలేనిదాన నై, లోకంబు ఎఱుఁగన్ = జనులకందఱికిని తెలియునట్లు, పరలోక కృత ఆవాసను=పరలోకంబున నివాసము చేర్పఱచుకొన్నదానను, అగుదును (ప్రాణములను బాసెదను. అని తా.)

154. అనినన్, అదియున్=ఆదమయంతియొక్క తల్లియు, కూఁతునభిప్రాయంబు=కుమార్తెయొక్క కోరికను, భీమునకున్=తనభర్తకు, ఎఱింగించినన్, ఆతఁడు, నలుమార్గణంబునన్=నలమహారాజును వెదకుటకై, బహుమార్గులు = చక్కని దారియందుఁ బోవువారు, ఐన బ్రాహ్మణులను, నియోగించినన్=ఉత్తరువుచేయఁగా, తనపతిన్, అన్వేషింపన్=వెదకుటకు, అరుగు బ్రాహ్మణులకున్, ఇట్లు, అనియెన్.

155. నైషధఈశ్వరుండు = నిషధదేశమునకురాజగు, నలుఁడు, ఇప్పుడు, అసమర్థుఁడు అగుటన్ చేసి = శక్తిచాలనివాఁడు గనుక, తన్నున్, ఇతరులు, ఎఱుంగక ఉండున్=తెలియరాకుండును. కానన్=కాఁబట్టి, మీరు, ఉరు సభాఅంతరములకున్ - ఉరు=గొప్పవైన, సభా=రాజుల కొలువుకూటములయొక్క, అంతరములకున్ = నడిమిప్రదేశములకు, అరిగి = పోయి, ఇట్టులు, అనుఁడు=చెప్పుఁడు.

156. నీవు, సత్యనిత్యుండవు = సత్యము పల్కుటయే నిత్యవ్రతంబుగాఁ గలవాఁడవు, సతిన్=పతివ్రతయగు, ఇంతిన్=భార్యను, వర్జించి=వదలిపెట్టి, దానివస్త్రఅర్ధంబున్ = దానియొక్క చీరలో సగముభాగము. తఱిగి=

-చించుకొని, పరిధానముగన్ = కట్టుబట్టగా, చేసి, పోవంగన్ = పోవుట, పాడియే=న్యాయమా, భార్య = కాపాడఁదగినది, భర్త = కాపాడువాఁడు. అను ధర్మము అది=అనుప్రసిద్ధమైన న్యాయము. నీయందున్=నీవిషయమున, మిథ్య=కల్ల, అయ్యెను. నీకున్, ఇట్టి, నిర్దయబుద్ధి = కనికరములేనితనము, చేకొనఁదగును ఏ = అవలంబించుటతగునా? అట్టిసాధ్వికిన్ = అట్టిపతివ్రతయందు, (సప్తమ్యర్థకషష్ఠి) కరుణాప్రసన్నుండవు = దయచే ననుగ్రహము పొందినవాఁడవు, అగుము. అని, ఎల్లచోన్=అన్నిచోట్లను, పలికినన్ = చెప్పినట్లైతే, ఎవ్వఁడు ఏని=ఏపురుషుఁడైనను, పలుకున్=మీరన్న మాటను, పడఁగన్ ఓడి = పడఁజాలక, ప్రతివచనంబు = బదులుమాటను, ఇచ్చునో, అతఁడ-నలుఁడు కాఁగన్=నలుఁడని యెఱింగి, నన్నున్, అతనికిన్, ఎఱింగించి, తోడ్కొని రండు = వెంటఁబెట్టుకొని రండు, రానినాఁడు=రానిపక్షమున, ఎఱిఁగి=(అతని సంగతి) తెలిసికొని రండు.

157. అని, పంచినన్ = పంపఁగా, పనిపూని = ప్రయత్నముతో, బ్రాహ్మణులు, దమయంతి, కఱపిన పలుకులు ఎల్లన్ = నేర్పినమాటలన్నింటిని, సకలదేశసభలన్ = అన్నిదేశముల రాజుల కొలువుకూటములందును, పలికి, ఎందుచున్=ఎచ్చటను, కానకవచ్చిరి = చూడకవచ్చిరి. అందున్=ఆవెదుకఁబోయిన బ్రాహ్మణులలో, పర్ణాదుఁడు అను బ్రాహ్మణుఁడు, దమయంతికిన్, ఇట్లు, అనియెను. నేను, అయోధ్యకున్, అరిగి, నీకఱపినపలుకులుఎల్లన్=నీవు నేర్పినమాటలన్నింటిని, ఋతుపర్ణసభన్=ఋతుపర్ణుని కొలువుకూటమునందు, పలికినన్=మాటలాడఁగా, ఒక పురుషుఁడు, కుఱుచ చేతులు కలవాఁడు=పొట్టి చేతులు కలవాఁడు, ఋతుపర్ణునొద్దన్, నూఱుగద్యాణంబుల జీవితంబువాఁడు = నూఱువరహాల జీతమునకు కొల్వుకొల్చువాఁడు, శీఘ్రయానకుశలుండు, శీఘ్ర=వడిగా, యాన=గుఱ్ఱములను నడపుటయందు, కుశలుండు = నేర్పరి, సూపక్రియా = వంటచేయుటయందు, నిపుణుఁడు=నేర్పరి. విరూప అంగుండు=రోఁతపడఁ దగినరూపంబు గలవాఁడు. బాహుకుఁడు అను అశ్వ

శిక్షకుఁడు=బాహుకుఁ డను పేరుగల గుఱ్ఱములకు నడకలను నేర్పువాఁడు, విని, నన్నున్, ఏకాంతంబునన్ = రహస్యస్థలంబునకు, పిలిచి, వెలవెలన్ అగుచున్ = ముఖమున కాంతి లేనివాఁ డగుచు, దీర్ఘనిశ్వాస పురస్సరంబుగాన్=పెద్దనిట్టూర్పుతోఁగూడ, ఇట్లు = అనియెన్.

158. పురుషునందున్=మగనియందు, దోషపుంజంబు=పెక్కుదోషములు, కలిగినన్=ఉన్నను, ఎఱిఁగి=తెలివిగలదై, భార్య=పెండ్లాము, ఎదన్=మనస్సునందు, సహించున్ ఏని=ఓర్చుకొన్నయెడల, పురుషులందున్, అభీష్ట భోగంబు=కోరినకోరికల ననుభవించుటయు, దేహాంతరంబునన్=దేహమువదలినప్పుడు, ధర్మరతియున్ = మోక్షాసక్తియు, వడయున్=పొందును.

159. అని ఒండు ఎద్దియున్=మఱేదియు, పలుకక, తన నివాసంబునకున్=తన యునికిపట్టునకు, పోయెను. అని, చెప్పినన్ = చెప్పఁగా, విని, పెద్దయుఁన్ ప్రొద్దు = చాలసేపు, చింతించి, నలుఁడు కానివాఁడు=నలుఁడు కాని పక్షమున, ప్రతివచనంబు=బదులుమాట, ఏల, ఇచ్చును. ఇంకను, వలను కల వారలన్=ఉపాయశాలురను, పుచ్చి=పంపి, ఆతనిన్ = అనలుని గూర్చి, ఇమ్ముగాన్ = బాగుగా, ఎఱుఁగన్ వలయును. అని, జననీజనకులయనుమతంబునన్=తల్లిదండ్రుల యంగీకారముమీఁద, సుదేవున్, రావించి=పిలిపించి, వానికిన్, ఇట్లు, అనియెన్.

160. నన్నున్, ఎఱిఁగి=గుర్తుపట్టి, తెచ్చినట్లు అ=తెచ్చినచందముననే, జగన్నుతున్ = లోకములచేఁ గొనియాడఁబడిన, నలున్, కౌశలంబునన్=నేర్పుతో, ఎఱిఁగి, తెమ్ము=తోడ్కొనిరమ్ము. విద్వన్నాథ = పండితులలో శ్రేష్ఠుఁడా, ఎందున్=ఎక్కడను, పరికింపఁగన్ = విచారింపఁగా, నీవు, అ=నీవే, సర్వగుణసంపన్నుండవు = అన్నిసుగుణములతోఁ గూడినవాఁడవు, (నీవు తప్ప వేఱొక్కరీపనిని జేయఁజాలరు)

161. దేశాంతరవిప్రుఁడవు ఐ=ఇక్కడనుండి వచ్చినవాఁడవని కాక (పొరుగూరి బ్రాహ్మణుఁడ ననువ్యాజముతో), అయోధ్యకున్, అరుగుము.

రవి ప్రతాపఉన్నతుఁ - రవి = సూర్యునియొక్క, ప్రతాప=వేఁడిమివంటి వేఁడిమిచేత, ఉన్నతుఁ=మీఱినవానిని, అనఘుఁ=దోషములు లేనివానిని, అమరసముఁ=వేల్పులతో సమానుని, ఉత్తరకోసలఈశుఁ=ఉత్తరకోసలదేశమునకు రాజగు వానిని, భాంగాసరినిఁ = భంగాసరునికుమారుని, ఋతుపర్ణునిఁ, కనుము = చూడుము.

162. మఱియు, విదర్భావిభుఁడుఅగు=విదర్భదేశపురాజగు భీముఁడు, నలుఁ; రోయఁ = వెదకుటకును, పంచి=ఆనతిచ్చి, ఎందును, కానక, దమయంతికిఁ, ద్వితీయస్వయంవరంబు=రెండవ స్వయంవరము, రచియింపఁ = చేయుటకు, పూనినఁ=ప్రయత్నపడఁగా, అందులకుఁ=ఆస్వయంవరమునకు, భూవలయంబునఁ=భూమండలమందు. కలరాజులు, ఎల్లను, పోయెదరు. అని, అతిత్వరితంబుగాఁ=మిగులఁ దొందరపాటుతో, చెప్పుము. అని పంచినఁ= ఆనతియ్యఁగా, సుదేవుఁడు, అయోధ్యాపురంబునకుఁ, పోయి, ఋతుపర్ణుఁ, కాంచి, విదర్భాపురంబునఁ = దమయంతీ ద్వితీయస్వయంవరంబు, ఎల్లి, రేపు, అయ్యెడుఁ = జరుగును. అని, చెప్పినఁ, విని, ఋతుపర్ణుఁడు, బాహుకుఁ, చూచి, నాకుఁ = నేను, దమయంతీ ద్వితీయస్వయంవరంబు, చూడఁ=చూచుటకు. ఒక్కనాఁడు అ=ఒక్క దినములోపలనే, విదర్భకుఁ, పోవలయును, నీ అశ్వనైపుణ్యంబు=నీగుఱ్ఱములను నడుపుటయందలి నేర్పును, ప్రకాశింపఁజేయుము=తెలియఁజేయుము. అనినఁ, అట్లు అ=అలాగే, చేయుదును. అని, నలుఁడు, తనమనంబునఁ, చింతించి=యోచించి.

163. అడవిఁ=అడవియందు, తన్ను, పాసి=వదలిపెట్టి, అరిగినఁ= పోవఁగా, అలిగి కాకున్న = కోపముచేత నేకదా, ఉవిద=ఈదమయంతి, ఇట్లు చేయఁ = ఈప్రకారము రెండవస్వయంవరము చేయుటకు, కడఁగెఁ = పూనెను. ఇట్లు అ ఏని=లోకమందిట్టివాడుక యుండునేని, ఇంతులు=స్త్రీలు, మాకుఁ కూర్తురు = మామీద నిష్టము గలిగియుందురు. అని, విశ్వసించువారు=నమ్మువారు, ఎందుఁ=ఏవిషయమునను, వెడఁగులు = మూర్ఖులు.

164. సాధ్వి=పతివ్రతయగు దమయంతి, నాకున్ = నాయందు, కూర్చుకు=ప్రేమగలిగి యుండును. సంతతి కలయది=బిడ్డలుగలది, చెలువ = దమయంతి, ఇట్టులు, ఏల, చేయును. ఐనన్, దీనికిన్=ఈసంగతిని, ఎఱుఁగ వలయును. నేను, ఋతుపర్ణునితోన్ = ఋతుపర్ణమహారాజుతోఁగూడ, పోదును. అని, నలుఁడు, బుద్ధిన్=తలఁపునందు, తలఁచి=ఎంచి.

165. తొల్లి=మునుపు, వార్ష్ణేయుఁడు, తెచ్చిన తన రథంబునందున్, అలక్ష్యమాణశుభలక్షణంబులు - అలక్ష్యమాణ=చూడఁబడుచుండు, శుభ = మేలైన, లక్షణంబులు=చిహ్నములు గలవియు, వాయువేగంబులును=వాయు వేగమువంటి వేగముగలవియు, ఐనవానిన్=ఐనట్టి, హయంబులన్ = గుఱ్ఱములను, పూన్చికొనివచ్చినన్ = కట్టుకొనిరాఁగా, ఋతుపర్ణుఁడు, ఆరథంబు ఎక్కినప్పుడు, హయంబులు = గుఱ్ఱములు, మ్రొగ్గినన్=మోఁకాళ్లు నేలకు ఆనునట్లు ముందుకువంగఁగా చూచి, ఇప్పేదగుఱ్ఱంబులు=ఈబక్కగుఱ్ఱములు, అతిదూరంబు = మిక్కిలిదవ్వు, ఎట్లు, పోవనోపున్ = పోఁజాలును. ఒండు గుఱ్ఱములన్=వేఱుగుఱ్ఱములను, పూన్పుము=కట్టుము, అనినన్=బాహుకుండు, ఇట్లనియె.

166. అవనీశ=రాజా, ఈహయంబు=ఈగుఱ్ఱములు, పవనగతిన్= వాయువేగమువంటి వేగముతో, ప్రొద్దు పడక ఉండకకన్=సూర్యుఁ డస్తమించులోపల, నేఁడు అ = ఈదినముననే, విదర్భకున్ = విదర్భాపురికి, కఱచున్=పరుగెత్తును. అనవుడున్=అని చెప్పఁగా, విని, కువలయపతి=భూమండలపతి యగు ఋతుపర్ణుఁడు, మెచ్చి, బాహుకునకున్, ఇట్లు, అనియెన్.

167. అట్లయినన్ = అలాగైనచో, నీహయతత్త్వకౌశలంబు = నీయశ్వహృదయమందలి నేర్పును, ఎఱిఁగి=తెలిసికొని, నీకున్, అభిమతంబు= నీకోరికను, ఒనరింతును = చేసెదను. అని, రథంబు, ఎక్కి, బాహుకవార్ష్ణేయ సమేతుఁడయి = బాహుకవార్ష్ణేయులతోఁ గూడినవాఁడయి, అరుగువాఁడు= పోవుచుండఁగా.

168. ఎదుటను=ఎదుట, దవ్వులన్=దూరములందు, చూచిన పాదపములు ఎల్లన్=చూచుచుట్టి విడివిడివస్తువులన్నియును. తత్క్షణము అ=వెంబడె, కదియంగాన్=సమీపించఁగా అవ్వి=అవియే, పిఱుఁదన్=వెనుక, ఎంతయున్ = మిక్కిలి, దవ్వగుచు=దూరమై కనఁబడన్ = అగుపడఁగా, ఇది, దినేశ్వరు రథమో = సూర్యుని తేరో ఇతఁడు, అనూరుఁడో = సూర్యుని సారథియో, అంచున్ = అనుచు, ఇక్ష్వాకుకులుండు = ఇక్ష్వాకువంశస్థుఁడైన ఋతుపర్ణ మహారాజు, హృదయమునన్=మనసునందు, కడున్=మిక్కిలి. విస్మయము= ఆశ్చర్యము, అందెను.

169. వార్ష్ణేయుండు, విస్మయంబు=ఆశ్చర్యము, అంది, తన మనంబునన్=తన మనస్సునందు. (పై. ప. అ.)

170. ఇతండు, శాలిహోత్రుఁడో = శాలిహోత్రుఁ డను ఋషియో, మాతలి ఓ=ఇంద్రుని సారథియో, నలుఁడు, ఓ, ధారుణీమండలమునన్=భూమండలమునందు, ఒరులు మానవులు=ఇతరమనుష్యులు, జవసమేతమునన్=వడితోఁ గూడుకొన్నగా, ఇట్లు, రథహయనీతి=రథాశ్వముల నడుపు శాస్త్రమును ఎఱుఁగుదురు ఎ=తెలిసికొందురా.

171. వయోవిద్యావైభవంబులన్=వయస్సు, చదువు, సామర్థ్యము అనువానియందు, ఇతండు = బాహుకుఁడు, నలున్ పోలెడిన్=నలుఁ డనితోఁచెడి,వికృతరూపధరుఁడు ఐనకారణంబు=మాఱురూపంబు దాల్చినవాఁడైనందులకు కారణము, ఏమియొ=ఏమిటో, మహాపురుషులు=గొప్పవారు, దేవయుక్తులుఐ=వేల్పులచేఁ బురికొల్పఁబడినవారయి, ప్రచ్ఛన్నవృత్తిన్=గూఢమైన నడవడితో, ఉండుదురు. వారిన్=అట్టివారిని, ఎఱుంగన్=తెలిసికొనుట, పోలునే=వీలగునే. అనుచున్, చనునప్పుడు = పోవునప్పుడు, ఋతుపర్ణుఁడు, తన ఉత్తరీయంబు జాఱి=తన యంగవస్త్రము జాఱి, భూతలంబునన్=నేలమీఁద, పడినన్=పడఁగా, మఱలి చూచి=తిరిగి చూచి, బాహుకా, వార్ష్ణేయుండు, పోయి=రథంబు దిగిపోయి, ఉత్తరీయంబు=అంగవస్త్రమును, తెచ్చునంతకున్ = తెచ్చువఱకును, రథగమనంబు = తేరిపోక, ఇంచుక=కొంచెము,

నందంబు సేయుము, అనినన్=తగ్గింపు మనఁగా, బాహుకుండు, నగి=నవ్వి, నీ ఉత్తరీయంబు=నీయంగవస్త్రము, పడినయెడ=పడినచోటు, ఇచ్చోటికిన్ = ఇక్కడికి, ఒక్క యోజనంబు, కలదు. వార్ష్ణేయుండు, ఎట్లు, తేనేర్చును = తేఁగలఁడు. అని. రథగమనవేగమాహాత్మ్యంబు-రథ = తేరియొక్క, గమన = నడకయందలి, వేగ = వడియొక్క. మాహాత్మ్యంబు = నేర్పు, చెప్పుచున్, అనేకదేశంబులు. కడచి చనన్ = దాఁటిపోఁగా, ఒక్కయెడన్ = ఒక్క చోట, అగణ్య...తంబు - అగణ్య = లెక్కపెట్ట నలవికాని, పర్ణ = ఆకుల తోఁను, శాఖా=కొమ్మలతోఁను. అలంకృతంబు = సింగారింపఁబడి యుండునది, ఐన విభీతకవృక్షంబున్ = తాండ్రచెట్టును. కని, ఋతుపర్ణుండు, బాహుకునకున్, ఇట్లు, అనియెన్.

172. ఎల్లవారును=అందఱును, ఎల్లవానిని = అన్నివిద్యలను, ఎఱుఁగరు=తెలిసికొనరు. విద్యలందున్=చదువులలో, ఎల్లవారును, భిన్నవిషయులు= వేఱుపడిన విషయముగలవారు; వేఱు వేఱువిషయముల నెఱిఁగినవా రనుట. నీవు, దృష్టిమాత్రన=చూచినతోడనె, సకలవస్తుచయముసంఖ్య-సకలవస్తు = అన్ని వస్తువులయొక్క, చయముసంఖ్య=గుంపుయొక్క లెక్క, తొలఁగక= తప్పకుండ, ఎఱుఁగుదువు = తెలిసికొందువు.

173. ఇవ్విభీతకంబునన్=ఈతాండ్రచెట్టునందు, ఫలపర్ణసముదాయసంఖ్యను = పండ్లయు ఆకులయు గుంపులయొక్క మొత్తమును, చెప్పెదను, వినుము. ఈరెండుశాఖలన్ = ఈరెండుకొమ్మలయందు, కల, పర్ణఫలంబులు= ఆకులు పండ్లు, పదివేలును ఒక్కండు = 10,001, తక్కినశాఖలన్, కలయవి = ఉండునవి, రెండువేలును దొంబదియేను = 2095, అనినన్, బాహుకుఁడు, విని, వీనిని, ఎన్నికాని = లెక్కపెట్టికాని, నిశ్చయింపన్ నేరను = నిర్ణయింపఁజాలను, అని, రథంబున్, నిల్పి. ఆవృక్షంబు=ఆచెట్టును, ఆక్షణంబు అ=ఆక్షణముననే, ఉరులన్ త్రోచి=పడఁద్రోసి, ఆద్వ్యేకశాఖల యాకులన్ = ఆయాకొమ్మలందలి యాకులును, పండులును = పండ్లను, ఎన్నినన్=లెక్కపెట్టఁగా, ఋతుపర్ణుఁడు, చెప్పినయన్నియు=చెప్పినన్నియే,

ఐనన్ = ఉండఁగా, అచ్చెరుపడి = ఆశ్చర్యమునొంది, ఇవ్విద్య, నాకున్, ఉపదేశింపవలయును, అని, అడిగినన్, ఋతుపర్ణుఁడు, ఇట్లనియె.

174. ఇది, అక్షహృదయంబు, అనఁగాన్, విదితంబు=పేర్కొనఁబడినది. అగు విద్య, దీనిన్ = ఈవిద్యను, విధిక్రమముగాన్ = శాస్త్రమందుఁ జెప్పఁబడిన తెఱఁగున, మదిన్=మనసున-బుద్ధియందు, ఎఱుఁగు నరుఁడు=తెలిసికొన్నవాఁడు - సంఖ్యలను జెప్పఁగలవాఁడు అగును. దుష్కృతకళంకవిషముక్తుఁడు = పాపమువలనను, నిందలవలనను, విషమువలనను విడువంబడినవాఁడు, అగును.

175. ఋతుపర్ణుఁడు, కరంబు=మిక్కిలి, రయంబుతోన్=వడితో, విదర్భకున్, చనువేడ్కన్ చేసి = పోవు నుత్సాహమువలన, పూర్ణమనఃప్రసన్నుఁడుఐ=నిండుమనస్సుచేత ననుగ్రహించినవాఁడై, సకలగుణప్రసిద్ధుఁడు = (నలుఁడు) అన్నిసుగుణములచేఁ బ్రఖ్యాతి చెందినవాఁడు, అగును. సర్వహితుండు=అందఱికి మేలుచేయువాఁడును, అగును. చూవె=సుమీ, అంచున్ = అనిచెప్పుచు, అతిఅకుటిలబుద్ధిన్=మిక్కిలి చక్కనైన తలంపుతో, బాహుకునకున్, ప్రీతితోడన్, విధియుక్తముగాన్=శాస్త్రవిధితోఁగూడి, అక్షహృదయంబు=అక్షయహృదయ మనెడి విద్యను,ఉపదేశము ఇచ్చెను=ఉపదేశించెను.

176. ఇట్లు, నలుఁడు ఋతుపర్ణుచేతన్, అక్షహృదయంబున్, వడసి, సంతుష్టుండు ఐ, నీకున్, అశ్వహృదయంబు = అశ్వహృదయ మనెడి విద్యను, ఇచ్చెదను. పరిగ్రహింపుము. అనినన్, ఋతుపర్ణుండు, అట్లు అ = అట్లె, చేసెదను. అంతకున్=నేను తీసుకొనునంతవఱకు, నీయందున్ అ = నీయందె, ఉండనిమ్ము. అది=దానిని, నావలచినప్పుడు అ = నాకుఁ గావలసినప్పుడే, చేకొనియెదను = గ్రహించెదను. అనియెను. అంతన్ = తర్వాత, ఆ అక్షహృదయసామర్థ్యంబునన్ = అక్షహృదయమందలి యానేర్పుచేత, అప్పుడు అ=అప్పుడే.

177. నలున్, తొల్లి=మునుపు, ఆక్రమించిన కలి=చుట్టుకొనియున్న కలిపురుషుఁడు, కర్కోటకవిషంబున్ = కర్కోటకునియొక్క విషమును, క్రక్కుచున్, విహితఅంజలి ఐ=చేతులుజోడించుకొన్నవాఁడై, చంచలుఁడు

అగుచున్ = (భయముచే) కదలుచు, తన్నున్, ఎఱుఁగక చెప్పెన్ = తాను ఫలానివాఁ డని యెఱిఁగించెను.

178. వానిన్=ఆకలిపురుషుని, చూచి, నలుఁడు, తాను, అల్గి=కోప పడి, శాపము ఈన్ ఉన్నన్=శపింపఁబోవుచుండఁగా, కలి, ఎఱింగి = (ఆ సంగతి) తెలిసికొని, నిన్నున్ పొంది = నీలోఁ బ్రవేశించి, అహివిషంబు చేతన్=పాముబిషముచేత, అనయంబు=సదా, దగ్ధుండను ఐతిని = మాడితిని. అనఘ=పాపము లేనివాఁడా, ఇంకన్, నాకున్ సైఁపు=నన్ను క్షమింపుము.

179. నిన్నున్, కీర్తించిన జనులు = పొగడిన జనులు, నావలని భయంబు=నాభీతిని, పొందరు=చెందరు. నాకున్=నాయెడ, కరుణింపుము = దయసేయుము. అనినన్, నలుఁడు, కోపంబు ఉడిగెన్=కోపము విడిచెను. కలి యుఁన్=కలిపురుషుఁడును, అవ్విభీతకంబున్=తాండ్ర చెట్టును, ఆశ్రయించెన్ =పొందెను. అదిమొదలుగాన్=అదిమొదలుకొని, అవ్విభీతకంబు=ఆతాండ్ర చెట్టు, అప్రశస్తంబు అయ్యెన్ = అప్రసిద్ధమయ్యెను. అట్లు, నలుఁడు వికృత రూప మాత్రంబుతక్క = మాఱురూపం బొక్కటితక్క, తక్కిన దుష్కృతంబువలనన్=తక్కిన పాపంబువలన, విముక్తుఁడు ఐ = విడువఁబడినవాఁడై, రథంబు ఎక్కి, అతివేగంబునన్ = మిగులవడితో, ఋతుపర్ణవార్ష్ణేయసమేతుఁడు ఐ = ఋతుపర్ణునితోను వార్ష్ణేయునితోను గూడినవాఁడై, విదర్భకున్, చనియెన్, అంతన్=తర్వాత, సాయాహ్నమునన్ = సాయంకాలమునందు.

180. ఋతుపర్ణుఁడు, రథధ్వానంబు=తేరిమ్రోఁత, ఘనధ్వనివోలెన్ = ఉఱుమువలె, నానాదిక్ ముఖములన్ = అన్నిదిక్కులయందు, మ్రోఁగుచుండన్=ధ్వనించుచుండఁగా, ఋతుపర్ణుండు, మానుగన్ = గౌరవముతో, భీమ అనుజ్ఞాతుండు ఐ=భీమరాజుచే నుత్తరువుపొందినవాఁడై, ఆప్రోలు=ఆ విదర్భాపురంబును, చొచ్చెను = ప్రవేశించెను.

181. దమయంతి, ఆరథధ్వని=తేరిచప్పుడు, విని, నలురథఘోషము= నలుని తేరుసద్దు, అని, అనురాగము=సంతోషము, ఒందె=పొంది,పుణ్యశ్లోకున్=

పుణ్యమునొసఁగు కీర్తిగలవానిని, లోక ఉపకారకుఁ=జనులకు మేలుచేయు వానిని, నిషధ ఈశుఁ = నిషధదేశపు రేలికయగువానిని, నలుఁ, చూడం గఁ కంటిని=చూడఁగలిగితిని. అనుచుఁ=చెప్పుచు, ఘనభుజుఁ = నిడుపు చేతులు గలవానిని, చూడంగఁ కాననినాఁడుఁ = చూడనోచుకొనని దినమునను, తత్ భుజపరిరంభణమునఁ - తత్ = ఆనలునియొక్క, భుజ = బాహువులయొక్క, పరిరంభణమునను=ఆలింగనముచేత, సుఖము=సౌఖ్యము, పడయనినాఁడుఁ = పొందనియెడలను, నేను, ప్రాణంబు, విడుతును, అని, తలంచుచుఁ, కమల ఆయత అక్షి = తామరపువ్వుల రేకులవలె నిడివియైన కన్నులుగల యాదమయంతి, ఆరథ అధిరూఢుఁడు ఐ=ఆరథము నెక్కినవాఁడై, వచ్చు, ఋతుపర్ణుఁ, చూచి, అప్పుడు, అధికశోకతప్త అగుచుఁ ఉండెఁ= ఎక్కువ దుఃఖమనెడి సెగచే మాడినదై యుండెను. అంతఁ = తర్వాత, ఆ ఋతుపర్ణుఁడు, ప్రియముతోడఁ = ప్రేమతో, భీముఁ = భీమరాజును, కానఁ వచ్చెను=చూడవచ్చెను.

182. భీముఁడును, వానిఁ=ఆఋతుపర్ణుని, పూజించి=మర్యాదచేసి, ఒక్క రమ్యహర్మ్యంబునఁ=ఒక యందమయిన మేడయందు,విడియించినఁ= విడియఁజేయఁగా, ఋతుపర్ణుండు, ఆపురంబునఁ = ఆపట్టణమందు, స్వయం వరంబు అనుశబ్దము = స్వయవరం బనెడి సందడి, వినఁ కానక=వినఁబడక, ఆత్మగతంబునఁ = తన మనస్సునందు.

183. ధరణిఁ=భూమియందు, కలరాజులు, ఇందుఁ, ఎవ్వరు, వచ్చినవారు, లేరు=కనంబడలేదు. వైదర్భి=దమయంతి, ఒరుఁ = ఇతరుని, వరియింపఁ - కోరుటకు=పెండ్లాడుటకు, అంత=మిక్కిలి, ధర్మ్య ఇతర చరి తయొ-ధర్మ్య=నీతి దప్పనిదానికంటె, ఇతర=వేఱగు-అన్యాయ్యమయిన, చరి తయొ=నడవడిగలదా, అనుచుఁ=ఎంచుచు, తద్దయుఁ = మిక్కిలి, లజ్జఁ= సిగ్గుతో, ఉండెను.

184. బాహుకుండును, రథశాలఁ=తేరి గుఱ్ఱములఁగట్టు లాయము నందు, రథఅశ్వంబులఁ = తేరిగుఱ్ఱములను, బంధించి = కట్టి, రథసమీ పంబునఁ = తేరిచేరువను, విశ్రమించి = అలఁతదీర్చుకొని, ఉండునంతఁ=

ఉండఁగా, దమయంతి బాహుకవార్ష్ణేయులతోడన్, వచ్చిన ఋతుపర్ణున్, చూచి, విఫలమనోరథ ఐ = నిష్ఫలమయిన కోరికగలది-ఆశ నిరాశ చేసికొన్నదియై, ఉండన్ ఓపక = ఉండఁజాలక, కేశిని అనుదానిన్=కేశిని అను పేరుగల చెలికత్తెను, పిలిచి, ఋతుపర్ణున్, అయోధ్యాపతిన్ కాన్=అయోధ్యకు రాజుగాను, వార్ష్ణేయున్ - సూతపుత్రునిన్ కాన్=సారథినిగాను, ఎఱింగితిని, బాహుకుండు, అనువాఁడు, ఎవ్వఁడు - ఓ, వానియందున్, నాహృదయంబు = నామనస్సు, కరంబు=మిక్కిలి, ముదితంబు = అనురాగంబు గలది, అగుచున్నయది. మనపర్ణాదునకున్, ప్రతివచనంబు = బదులుమాట, ఇచ్చిన వాఁడు, వాఁడు అ=అతఁడే, కావలయును = ఉండవలయును. వానికడకున్, పోయి, ఎఱింగి=సంగతి తెలిసికొని, రమ్ము. అని, పంచినన్ = ఆనతియ్యఁగా, అది, పోయి, బాహుకున్, కని, దమయంతి, నీకుశలంబు = నీక్షేమము, అడుగన్=విచారించుటకు, పుత్తెంచెను = పంపెను. ఇందులకున్ = ఇచ్చటికి, ఏమి కారణమునన్, వచ్చితి, అనినన్, దానికిన్ = ఆకేశినికి, బాహుకుండు, ఇట్లు అనియెను.

185-186. వినుము ఎ=ఆలకింపుమీ. దమయంతి, ప్రియమునన్= ప్రేమతో, పునఃస్వయంవరము = మరల స్వయంవరంబును, చేయన్ కడంగి= చేయఁబూని, సకలక్షత్త్ర అన్వయవీరులన్ = అన్ని రాజవంశపుకుమారులను, రావించినన్=పిలిపింపఁగా, నయనిధి = నీతిశాస్త్రమునకు స్థానభూతంబయిన ఋతుపర్ణుఁడు, ఒక్కనాఁటన్ అ = ఒక దినమునే, అయోధ్యనుండి = అయోధ్యాపురంబునుండి, ఇందులకున్ సరి=ఇక్కడికి సరిగా, శతయోజనంబులు=నూఱామడలదూరము, చనుదెంచెను=వచ్చెను. నేను, ఆతని సారథినై, ఇటన్=ఇచ్చటికి, వానితోన్=ఆఋతుపర్ణునితోఁగూడ, మనోవేగమునన్= మనస్సునకు గలవేగముం బోలువేగముతో, వచ్చితిని.

187. నావుడున్=అని చెప్పఁగా, మూఁడవవాఁడు, ఎవ్వఁడు, అని. అడిగినన్. ఆకేశినికిన్, బాహుకుండు, ఇట్లు అనియెను.

188. అతఁడు, నలరథచోదకుఁడు=నలునిరథంబు దోలువాఁడును, అతి అలఘుఁడు=మిక్కిలి పేర్మిగలవాఁడును, వార్ష్ణేయనాముఁడు=వార్ష్ణేయుఁడను పేరుగలవాఁడు, అనవుడున్ = (అని నలుఁడు) చెప్పఁగా, వాఁడు=ఆవార్ష్ణేయుఁడు, ఆనలభూపాలకుపోయినవలను = ఆనలమహారాజు పోయినతావు, ఇది అని=ఫలానిది యని, ఎఱుఁగును ఒకో=తెలియునా, అనన్=(అని కేశిని) అడుగఁగా, వాఁడు=ఆబాహుకుఁడు, ఇట్లనియెన్.

189. వార్ష్ణేయుండును, నలపుత్రులన్ = నలమహారాజు బిడ్డలను, విదర్భేశ్వరునొద్దన్=విదర్భరాజుదగ్గర, పెట్టిపోయి, విడిచిపోయి, నలురాజ్యభ్రంశంబు=నలుఁడు రాజ్యము పోఁగొట్టుకొన్న సంగతి, విని, ఋతుపర్ణున్, కొలిచియుండెన్=సేవచేయుచుండెను. అతఁడును=ఆవార్ష్ణేయుఁడును, నలున్, ఎఱుంగఁడు.

190. నలునితోన్, ఒక్కటన్=కూడ, అరిగిన నలినాయతనేత్ర=వెళ్లిన కమలలోచనయగు, భీమనందనయుండెన్=దమయంతిగాని, నలుఁడు ఉండెన్=నలుఁడుగాని, ఎఱుఁగును=తెలిసియుండును. ఒరులకున్=ఇతరులకు, నలున్, ఎఱుఁగన్=తెలిసికొనుటకు, మహిన్ = పుడమియందు, కారణము=నిమిత్తము, కలదే=ఉన్నదా ? (లేదనుట.)

191. అనినన్, విని, కేశిని, ఇట్లనియె.

192. అడవిలోన్, వస్త్రఅర్ధహారి ఐ=కోకలోని సగముచించుకొన్నవాఁడై, దయ=కనికరము, లేక ప్రాణ ఈశ్వరుఁడు=ప్రాణనాథుఁడు - భర్త, తన్నున్, పో=విడిచి, చనినన్=వెళ్లఁగా, నాటివస్త్రఅర్ధంబు = ఆదినమునఁ కట్టిన సగముకోకయే, పరిధానముగన్=కట్టుబట్టయై యుండఁగా, పాంసుకులమలినము = దుమ్ముదొక్కరాశిచే నల్లనిది, అగుచున్న, తనువుతోన్ = దేహముతో [illegible] ప్పుడు, జడగొన్న=జడయైన, అలక అవళుల తో [illegible] తోను, (కూడి) అవనితలము=భూమి, శయ

నంబుగాన్=పాన్పుకాఁగా, దమయంతి, ధర్మచారిణి = పతివ్రతాధర్మంబు నడుపునదియై, అనఘవ్రతంబులన్=పాపమును బోఁగొట్టు వ్రతములను, ఆచరించుచున్నది=చేయుచున్నది. అనినన్=అనిచెప్పఁగా, నలుఁడు, అవిరళ...ర్ణంబు - అవిరళ = దట్టముగా, ఉద్గత=పుట్టుచున్న, బాష్ప = కన్నీటితో, పూర్ణంబులు = నిండినవి. అయిన, లోచనములు=నేత్రములు, ఎఱుక పడకయుండన్=దృష్టి తెలియకయుండఁగా, వదనపద్మంబు=కమలమువంటి ముఖమును, వాంచి, తాను, ఒండువలను = మఱియొక్కవైపు, చూచుచుండెను.

193. కేశినియున్, బాహుకుపలుకులు=బాహుకునిమాటలు, ఆకారంబును=రూపును, దమయంతికిన్, ఎఱింగించినన్=తెలుపఁగా, అది = దమయంతి, అతనిన్, నలున్ కాన్=నలునిఁగా, శంకించి=సందేహపడి, ఇంకను=మరల, నానికడకున్, ఏఁగుము = పొమ్ము. వాఁడు ఋతుపర్ణువంటలవాఁడు అఁట. పచనసమయంబునన్ = వంటచేయు సమయమున, వానిచరితంబు = వానిసంగతి, ఎఱింగి రమ్ము = తెలిసికొనిరమ్ము. అని, పంచినన్ = పంపఁగా, అప్పుడే, చని, కేశిని, బాహుకునందున్, ఉన్న, దైవ...క్రియలు - దైవ=దేవసంబంధములైన, మానుష=మనుష్యసంబంధములైన, నిమిత్త=కారణములుగల, అద్భుతక్రియలు = ఆశ్చర్యకరంబులైన పనులు, చూచి, వచ్చి, దమయంతికిన్, ఇట్లు, అనియెన్.

194. అతని చరితంబు=అతని నడవడి, చెప్పఁగన్=చెప్పుటకు, అతిమానుషము=వింతయైనది, అపగతప్రయాసము = కష్టములేనిది, అదృష్టశ్రుతపూర్వము=ఇంతకుమునుపు, చూడను వినను బడనిది. పరమార్థము అ=నిజముగానే, అంబుజనేత్రా=కమలాక్షీ, అతనిని, దైవము అనవలయున్=దైవ మని చెప్పవలయును.

195. వినవమ్మ=వినుముఅమ్మ, వాఁడు=ఆబాహుకుఁడు, తృణముష్టిన్=గడ్డిపిడికిటిని-పిడికెడుగడ్డిని, వీచినన్=విసరినదైన, అందున్ = ఆగడ్డియందు,

అగ్ని=నిప్పు, ఉదయించి=పుట్టి, అందుఁన్ = ఆనిప్పునందు, వంటలు, అమరు వంతకున్ = జరుగునంతవఱకు, ఇంధనిము కట్టెలు, అపేక్షింపక, ఉడుగక = విడువక, మండుచున్, ఉండును, మఱియుఁన్=అంతియకాక, కడఁకతోన్= ఉత్సాహముతో, నంజుళ్లు=మాంసములు, కడుగన్ కన్ = కడుగుటకు, సమ కట్టి=పూని, జలము=నీరు, అపేక్షించుడున్ = కోరఁగా, చూడన్ = పరికిం పఁగా, అక్షణము అ=అదేక్షణమున, దివ్యఅంభః ప్రవాహము=లియ్యాని నీటి వెల్లువ, సంభవించి=పొడమి, కుంభమాల్=కడవలనిండుగా, నిండి, అక్షయము అగుచుండున్=తఱుగకయుండును. అతని...మర్దితము ఐ - అతని = అనలుని యొక్క. కరద్వయ=రెండుచేతులచేత, అవమర్దితములు ఐ=నలపఁబడినవియై, కంపియును=వాడియును, మహా...తతులు-మహాత్=మిగుల, సుగంధ=కమ్మని వాసనగల, కుసుమ=పువ్వులయొక్క, తతులు=రాసులు, తొంటియట్ల=ముందు వలెనే, సమకంపు=కమ వాసనను, విడువక ఉండును. అతని తేజము=అనలుని కాంతి, ఉన్నతము = హెచ్చినదిగా, ఉన్నది.

196. అనినన్, విని, దమయంతి, వెంబడియుఁన్=మరల, కేశినిన్, పిలిచి, బాహుకువండిననంజుళ్లు=బాహుకుఁడువండినభక్ష్యవస్తువులను తెప్పించి, ఆస్వాదించి=రుచిచూచి, బాహుకునందున్, నలులక్షణంబులు=నలుని గుఱు తులు, కలుగుట=ఉండుట, ఎఱింగియున్=తెలిసియు, ఊఱడన్ ఓపక=సమా ధానము నొందఁజాలక, వానిపాలికిన్=ఆబాహుకునియొద్దకు, కొడుకునున్, కూఁతునున్=కుమారునుు, కేశినితోడన్ = కేశినితోఁగూడ, పంచినన్ = పంపఁగా, ఆకుమారునిన్ కూఁతున్ = ఆకూఁతురు కొడుకులను జూచి.

197 నలుఁడు, బొప్పవారి=కన్నీరు, వశముకాక=స్వాధీనముకాక, ఒల్కుచున్ ఉండన్ = కాఱుచుండఁగా, కొడుకున్, కూఁతున్, ఎత్తుకొని, హర్ష పులకిత అంగుండు ఐ=సంతోషముచే గగ్గురుపాటుతోఁగూడిన శరీరము గలవాఁడై, నిజాంకతలంబు ...దన్=తన తొడమీఁద, వారిని = ఆకొడుకు కూఁతులను, ఉనిచి=కూర్చుండఁబెట్టుకొని, ఆదరమునన్ = ప్రేమతో.

198. ఆకేశినిఁ, చూచి, ఈకుమారులు=బిడ్డలు, ఇద్దఱు, నాకోడు కుఁ గూఁతునుఁ బోలిరఁ = నాబిడ్డలవలెనుండఁగా, వీరిని, ఎత్తుకొని, దుఃఖించితిని, అని, తన్నుఁ=తనసంగతి, ఏర్పడక ఉండఁ=తెలిసికొనకుండు నట్లు, పలికి = చెప్పి, దానికిఁ, ఇట్లు, అనియెఁ.

199. నీవు, ఇటఁ=ఇచ్చటికి, పలుమఱు=పెక్కుమాఱులు, వచ్చు చుఁ బోవుచుఁ ఉనికిఁ=రాకపోకలు చేయుచుండుటచేత, ఇతర జనములు= పొరుగువారు, కని, చిత్తములఁ=మనస్సులందు, ఒండుగఁ=వేఱువిధంబుగా, సంభావింతురు=తలంతురు. కావునఁ, ఇంకను = ఇఁకమీఁదట, కార్యార్థినివి ఐ = పనులను గోరినదానవై, రాఁవలవదు=రావద్దు.

200. ఏము, దేశాంతరముననుండి = ఇతర దేశములనుండి, వచ్చిన యతిథులము=విందులము నీకుఁ, మాతోడిది = మాతోఁ గావలసినది, ఏమి, అనినఁ, కేశినియుఁ, క్రమ్మఱి=మఱలి, వచ్చి, బాహుకుమార్గంబు=బాహు కునిరీతి, అంతయుఁ=యావత్తును, చెప్పినఁ=చెప్పఁగా, అది=ఆదమయంతి, సంతసించి, నిజజననికిఁ = తన తల్లితో, ఇట్లు, అనియెఁ.

201. సందియము=సంశయము, ఏల=ఎందుకు, సర్వగుణసంపదఁ= యావత్తు సుగుణముల కలిమిని, చూడఁగఁ = యోచించిచూడఁగా, బాహు కుండు, తాను, అవశ్యము=తప్పక, భూవందితుఁడు=భూమియందలి జనులచే గొనియాడఁబడువాఁడు, ఐన నైషధుఁడు=నలుఁడు, అగును. నామనంబుచ= నామనస్సునైతము, ఆనందమునఁ, సంతోషముకు, పొందుచున్నది. ఘనఁబు గఁ=మర్యాదతో, వాఁడు=ఆనలుఁడు, ఇటకుఁ=ఇచ్చటికి, వచ్చువాఁడో= వచ్చుటయో, ఏను, అందులకుఁ=అచ్చటికి, ఏఁగుదాననో = పోవుటయో, నయంబుగఁ=చక్కఁగా, ఆనతి, ఇమ్ము. నావుడుఁ = అని యడుగఁగా.

202. అది = ఆదమయంతియొక్క తల్లి, భీము ననుమతంబునఁ = భీముని యంగీకారముచేత, దమయంతియొద్దకుఁ, బాహుకుఁ,రావించినఁ= పిలిపింపఁగా.

203. నలుఁడు, చనుదెంచి, అందున్=ఆభీమరాజు గృహంబునందు, దీనఆననన్=వ్యసనముగల ముఖము గలదియును, అవిర...గాత్రన్-అవిరళ=దట్టమైన, పంక=బురదవలె, మలిన=మఱికి యైన, నత = వంగిన, గాత్రన్=శరీరము గలదియును. తపస్వినిన్ = దుఃఖపడుచుండునదియును, అతికృశన్ = మిక్కిలి చిక్కినదియును, ఉదిత...ముఖిన్-ఉదిత=పుట్టిన, బాష్ప = కన్నీటి యొక్క, కణ=బిందువులతోఁ, కలిత=కూడిన, ముఖిన్=మోముగలదియును నైన దమయంతిన్, కనియెన్.

204. దమయంతి, నలుని వికృతాంగమునన్=నలునియొక్క యసహ్యరూపంబును, చూఁచియున్=చూచినప్పటికిని, అతనిన్, అయ్యంగాన్ = వేఱొక్కనిఁగా, వగవక=ఎంచక, నెయ్యమునను=ప్రేమ చేతను, లజ్జను = సిగ్గు చేతను, భయసంభ్రమమునన్ = భీతివలని, తత్తరపాటుచేతను, వివశ ఆత్మ అగుచున్=స్వాధీనత తప్పిన తెలివిగల దయి, స్మృతిలేనిదై, పతికిన్, ఇట్లు అనియెన్.

205. విజనంబు ఐన విపినంబునన్=మనుష్యసంచారము లేనియడవి యందు, అలసి = శ్రమపడి, నిద్రపోయిన, అబలన్ = ఆఁడుదానిని, అతి సాధ్విన్ = మిగుల మంచిదానిని, అనువ్రతన్=తన్నుఁబోలినదానిని, అగ్ని సన్నిధిన్ = అగ్నిహోత్రునియెదుట, పాణిగ్రహణవిధి లబ్ధ ఐనదానిన్ = పెండ్లి యను కార్యముచే పొందఁబడినదానిని, పాసి=వదలిపెట్టి, నలునట్లు= నలునివలె, నిర్దయులై=కనికరము లేనివారయి, అరిగినవారలు=పోయినట్టి మానవులు, ఒరులు = ఇతరులు, లేరు.

206. సురవరులన్=వేల్పులలోఁ పెద్దలను, మెచ్చక=కోరక, తనున్ (నలుని అనుట.) వరియించిన నన్నున్=కోరిన నన్ను, పుత్రవతిన్=బిడ్డలు గలదానిని, ఏలకో=ఎందుకో, చెచ్చెరన్=తటాలున, విడిచెను. నిష్కరుణునకున్ = దయమాలినవాఁడగు, అతనికిన్, ఏను, ఏమి, ఎగ్గు=కీడు, కావించితిని ఓ = చేసితినో.

207. ప్రాణసమానవు ఐన నిన్నున్, విడువను=విడిచిపెట్టను. ఓడక ఉండుము=భయపడకుండుము. అనిన ఆపలుకులు=చెప్పిన యామాటలు, ఏల మఱచెనో, అని, శోకతప్తంబు=దుఃఖముచే మాడినది. ఐన, తన హృదయంబున్ = తన మనస్సును, తడుపుచున్నదియునుం బోలెన్=తడుపుదానివలె, బాష్పధారలన్ = కన్నీటిధారలచేత, ఉరస్థలంబున్ = ఱొమ్మును, తడుపుచున్న దమయంతిన్, చూచి, నలుడు, దుఃఖ ఆకులుండు ఐ=వ్యసనముచేఁ గలవరపడిన వాఁడై, ఇట్లు, అనియెన్.

208. నేను, కలి...మతినిఅయి-కలి = కలిపురుషునిచే, సమావిష్ట = ప్రవేశింపఁబడిన, మతినయి = బుద్ధిగలవాఁడనై, కలిపురుషుని ప్రేరణచేత, కష్టవృత్తిన్=నీచతనముతో, అట్టి యిడుమను = అట్టి శ్రమయందు, పడితిని=చిక్కికొంటిని అది = ఆకలిపురుషుఁడు, మదీయ...లమునన్ - మదీయ=నాదైన, తపము = తపస్సుయొక్క బలమునన్ = బలిమిచేతను, దుష్కర్మదహనమునన్ = చెడుకర్మ నశించిపోవుటచేతను, ఇప్పుడు, నన్నున్, విడిచి పోయెను.

209. ఏను, ఇందులకున్ = ఇచ్చటికి, నీతదర్థంబు = నీకొఱకు, వచ్చితిని, అది అట్లు ఉండెన్ = ఆసంగతి యట్టు లుంచనిమ్ము, అనురక్తున్= ప్రేమగలవానిని, అనువ్రతున్ = ఏకపత్నీవ్రతముగలవానిని, నన్నున్, ఎంచక = తలంపక, అన్యఅపేక్షన్=వేఱొక్కనియందు మనస్సుతో, పునః స్వయంవరంబు=మరల స్వయంవరము, రచియించుట అది=చేయుట, కులస్త్రీ ధర్మంబు, కాదు. రాజులన్ ఎల్లన్ = రాజుల నందఱిని, ఈస్వయంవరంబునకున్, రావించుటన్ చేసి కాదె = పిలిపించుటచేతనేకదా, ఋతుపర్ణుఁడు, వచ్చెను. అనినన్ = అని నలుఁడు చెప్పఁగా. దమయంతి, కృత అంజలి ఐ= చేతులు జోడించినదై, ఇట్లు. అనియెన్.

210. నిన్నున్, రోయంగన్=వెదకుటకు, విప్రులు = బ్రాహ్మణులు, నెమ్మిన్=ప్రేమతో, అరిగి, నాచేతన్, పలుకఁబడి అ = చెప్పఁబడినట్లె, ఎల్ల

చోన్ = అన్నిచోట్లను, పలికిరి. అందున్ = వారిలో, పర్ణాదుఁడు అను విప్రుఁడు = బ్రాహ్మణుఁడు, ఆ యయోధ్యకున్, ఏగి, నిన్నున్, ప్రతివచనంబులన్ = నీబదులుమాటలచేత, ఎఱింగెను = గుర్తుపట్టెను.

211. ఆపర్ణాదువలనన్, (నీ వృత్తాంతము) ఎఱిఁగినదాననై, నిన్నున్, ఇటన్, రావించు నుపాయంబున్ = పిలిపించు నుపాయము, తలంచి, ఎల్లి = రేపు, దమయంతి ద్వితీయ స్వయంవరంబు, అగును = జరుగును. అని, ఋతుపర్ణుకడన్ = ఋతుపర్ణుని సమీపమున, ప్రకాశింపన్ = తెలియఁబఱచుటకు, సుదేవుండు అను బ్రాహ్మణున్, పుత్తెంచితిని = పంపితిని.

212. అధిపా = ఓనాథా, నరవరుఁడు = మనుజులలో శ్రేష్ఠుఁడయిన, నలుఁడు కాక = నలుఁడు తప్ప, ఎవ్వరు, శతయోజనములు = నూఱామడలు, ఒక్కవాసరమునన్ = ఒక్కదినంబులోపల, వత్తురు = రాఁగలరు. అని, దీనిన్ = ఈసంగతిని, పరీక్షింపన్ = పరీక్షించుటకై, వేఁడి = కోరి, ఇట్లు పంచితిని = బ్రాహ్మణు నంపితిని.

213. అనతవైరి = శత్రువులను లొంగఁజేసిన యోనాథా, ఏను, అతిపాపభావమునన్ = ఎక్కువ చెడుతలఁపుతో, ఎగ్గు = చెఱుపు, తలంపను = ఎంచిన దాననుగాను. ఒండుగాన్ = వేఱొక్కవిధముగా, తలంపకు(ము) = ఎంచకుము. నీఅడుగులు = నీపాదములు, అంటఁగన్ ఓపుదును = చాలుదును. అట్లు అ ఐనన్ = ఆప్రకారమే యన్యుని కోరియున్నయెడల, నన్ను, ఈనలిన ఆప్తుఁడు = (తామరల కిష్టుఁడైన) ఈసూర్యుఁడు, ఈఅనలుఁడు = ఈ అగ్నిహోత్రుఁడు, ఈమృగలాంఛనుఁడు = ఈ చంద్రుఁడు (కుందేటిని గుర్తుగాఁగలవాఁడు), ఈ సురఉత్తముల్ = ఈదేవతలలో గొప్పవారు, కోప పరీత చిత్తులు ఐ = కోపముచేఁ జుట్టఁబడిన మనస్సు గలవారై, జానువు = సొగసు, అడఁగన్ = దళించునట్లు, ఆక్షణము అ = అదే క్షణముననే, చంపరు ఎ = చంపరా. (నేను నిన్నుఁ దప్ప మఱియొక్కనిఁ గోరియుందునేని, సూర్యచంద్రాదులగు వేల్పులు నీపాదము లంటిన నన్ను దహింపఁ జేయుదురు). అని తా.

214. అనుచున్న, అవసరంబునన్ = సమయమునందు, అఖిలభూత అంతర్గతుండు ఐన=అన్ని ప్రాణులలోపల నుండునట్టి, వాయుభట్టారకుండు= వాయుదేవుఁడు, ఎల్లవారును = అందఱును, వినన్=ఆలకించునట్లు, ఆకాశంబునన్, ఉండి, నలునకున్, ఇట్లు, అనియెన్.

215. నృప ఉత్తమ = రాజశ్రేష్ఠుఁడా. వినుము. అమలచరిత్రన్ = నిర్మలమైన నడవడికల, పతివ్రతన్, దమయంతిని, ఇట్లు, పల్కుదువు ఏ = ఆడవచ్చునా? దీనియందున్ = ఈదమయంతియందు, విదితంబు = అగపడు. నట్టిది, అగు, శీలనిధిన్=నడవడి యను కాణాచిని, సుధాంశుఁడును, చంద్రుఁడును, కమలహితుండును = సూర్యుఁడును నేను, ఒకటన్=కూడి, మూఁడు వర్షములన్=మూఁడేండ్లు, తగన్=ఒప్పునట్లు, బాగుగా, కాచితిమి=కాపాడితిమి. కొమరుగన్=బాగుగా, దీనిన్, చేకొనుము = గ్రహింపుము, కోమలి= ఈ దమయంతి, నీకున్=నీయందు, అనురక్త = ప్రేమగలది, నావుడున్ = అని చెప్పఁగా (వై. ప. అ.)

216. మరుద్వచన అనంతరమునన్=వాయుదేవుని మాటలు ముగిసిన తర్వాత, సురపుష్పవృష్టి = దేవతలు గురిపించిన పుష్పవర్షము. కురిసెన్, సురదుందుభినాదములు = వేల్పుల భేరీవాద్యముల మ్రోఁతలు, మ్రోసెన్ = మ్రోఁగెను. గంధవాహుండును= వాయువును, కరము=మిక్కిలి, ప్రశస్తముగన్ =తిన్నగా, వీచెన్ = విసరెను.

217. ఇట్లు ఎల్లవారికిన్, ఆశ్చర్యంబు కాన్=సంతోషము కలుగునట్లు, వాయుదేవుఁడు, తన్ను ఎఱింగించి=తా నెవ్వఁడైనదియు తెల్పి, దమయంతీ పతివ్రతాగుణంబులును=దమయంతియొక్క పాతివ్రత్యమహిమమును, పతియందలి = భర్తయందలి, అకృత్రిమ అనురాగంబును = బూటకముగాని ప్రేమను, చెప్పినన్ = తెలుపఁగా, విని, నలుండు, పరమప్రమోద పరిపూర్ణహృదయుండు ఐ-పరమ=ఎక్కువ, ప్రమోద=సంతోషము చేత, పరిపూర్ణ = నిండిన, హృదయుండై = మనస్సుగలవాఁడయి, తత్‌క్షణంబు అ = వెంటనే,

కర్కోటకుఁ, తలంచి, వానియిచ్చిన పుట్టంబు=ఆ కర్కోటకుఁడొసఁగిన వస్త్రంబును, పైన్=మీఁద, పెట్టుకొని=ఉంచుకొని, నిజరూపంబున్ = తన స్వరూపంబును, తాల్చినన్=ధరింపఁగా.

218 ఆయత బాహున్ = నిడుపుచేతులుగలవానిని, తప్తకనక అంచితవర్ణున్ - తప్తకనక=అపరంజివంటి, అంచిత=ఒప్పిన, వర్ణున్ = శరీర చ్ఛాయగలవానిని, మనోజరూపున్ = మన్మథునిరూపంబు గలవానిని, ఇంద్రునివలె నాచరించువానిని=ఇంద్రునివలె నుండువానిని, సూర్యతేజున్= సూర్యునివంటి వెలుఁగుగల వానిని, నిషధప్రభున్ = నిషధదేశపు రాజును, అనలున్=అనలమహారాజును, చూచి, పద్మ... నేత్ర - పద్మపత్ర = తామర పువ్వు రేకులవలె, ఆయత=నిడివియైన, నేత్ర=కన్నులుగలదయిన, దమయంతి, కరంబు=మిక్కిలి, ముదంబున్=సంతసమును, ఒంది = పొంది, బంధులకున్= చుట్టాలకును, మిత్రులకున్ = చెలులకును, హృదయప్రియంబుగన్ = మన స్సున కింపు గలుగునట్లుగా, లక్ష్మీయుత=కాంతితోఁగూడినది, అయ్యెన్.

219. ఇట్లు, సంగతులు = కూడినవారు, ఐన, ఆ యిరువురకున్ = ఆ నలదమయంతులకు, విరహపరితాపంబుతోన్ అ=ఎడఁబాటువలని సంతా పంబుతోఁగూడ, శరీరమలినత్వంబు = దేహములోని మురికి, పాసెను = తొలఁగెను. (విరహతాపం బడంగెను. దేహమున మురికియుఁ బోయెను.) పరస్పరానురాగంబుతోన్ అ = ఒండొరులమీఁది చెలిమితోఁగూడ, విభూ షణ విశేషములు = గొప్ప సొమ్ములు, విలసిల్లెన్=ప్రకాశించెను. ఒండొరుల మీఁదఁ బ్రేమ గలిగెను. (వారు దాల్చిన భూషణములును ప్రకాశించెను.) అంతన్=తర్వాత, అంతయున్=సవిస్తరముగా, విని, భీముఁడు, జాతసస్య = పైరులు గలది, ఐన, వసుధ=భూమి, తోయసంప్రాప్తిన్ = నీళ్లుపోయుటచేత, ఆప్యాయిత ఐనట్లు = తృప్తినొందినట్లు, అజ్ఞాత చర్యుండు = పోవిడి తెలి యక యుండినవాఁడు, అయిన పతిన్, పడసి = పొంది, పరమసంతుష్ట

హ్లాదయు ఐ = ఎక్కువ సంతసముతోఁ గూడిన మనస్సు గలదై, చంద్రునితోన్, కూడిన, రాత్రియున్ పోలెన్=రాత్రివలె, ఒప్పుచున్న = ప్రకాశించు, దమయంతిన్, చూచి, సంతసిల్లి, తన పురంబునందున్, అష్ట శోభనంబులు = ఎనిమిదివిధంబులైన అలంకారములను, దేవగృహంబులందున్ = దేవాలయములందు, విశేషపూజలు = ఎక్కువ పూజలు, చేయించెను. అట్టి మహోత్సవంబు = అట్టి గొప్పవేడుక జరుగుట, ఎఱింగి = చూచి, ఋతుపర్ణుండు, నలునొద్దకున్, వచ్చి, నీవు, అఖిలలోకపూజ్యుండవు = జనులందఱిచేఁ గొనియాడఁదగినవాఁడవు, అయ్యున్=అయినప్పటికిని, నాయొద్దన్, బాహుకుండు అనన్ = బాహుకుఁడని, ప్రచ్ఛన్నవృత్తిన్ = గోప్యమైన రూపముతో,! ఉన్న, నిన్నున్, ఎఱుఁగక, నీచకర్మలయందున్ = వంటచేయుట మొదలగు హీనపుఁ బనులయందు, నియోగించితిని = ఉంచితిని. దీనిన్=ఇట్లు చేయుటను, క్షమియింపుము=ఓర్చుకొనుము. అని, నలుచేతన్, సత్కృతుండు ఐ = మన్ననచేయఁబడినవాఁడై, అశ్వహృదయంబు అను పేరుగల విద్యను, ఉపదేశంబుగొని=తెలిసికొని, అయోధ్యకున్, చనియెన్, అటన్=అచ్చట, నలుండును, విదర్భాపురంబునన్, ఒక్క మాసంబు నివాసంబుచేసి=ఉండి, విదర్భేశ్వరున్ = భీమరాజును, వీడ్కొని, దమయంతిన్, అందున్ ఆ=అచ్చటనె, ఉనిచి, ఒక్క రథంబును, పదునాఱు ఏనుఁగులును, ఏఁబది గుఱ్ఱములును, ఆఱునూఱు కాల్బలంబును, తనకున్, తోడు = సాయముగా, కాన్ = కాఁగా, నిషధపురంబునకున్, అరిగి, పుష్కరున్, కని, ఇట్లు, అనియెన్.

220. అమరఁగన్ = ఒప్పిదముగా, నీకున్, జూదము, అభిమతమేనిన్=ఇష్టమైనయెడల, దమయంతి, రోయిగాన్=పందెముగా, నీతోన్, జూదము ఆడన్, కడఁగెదను=పూనెదను. ధరణీరాజ్యము = నిషధదేశమును, నీవు, నాకు, రో=పందెముగా, ఇడుము=పెట్టుము. (నేను దమయంతిని పందె-

ముగాఁ బెట్టెదను. నీవు రాజ్యమును పందెముగాఁ బెట్టుము. ఇట్లు పెట్టి జూదమాడుదము రమ్ము అని నలుఁడు పుష్కరునిఁ బిలిచెను.)

221. రాజ్యము, వీరభోజ్యమసుమ్ము=వీరుఁడు అనుభవింపఁదగిన దేకదా, వింటే=నీవును వినియున్నావుగదా. నీవును, నేనును, దుర్వారవృత్తిరథంబులు - దుర్వార=నిలువరాని, వృత్తి = ప్రవేశముగల, రథంబులు = తేరులు, ఎక్క, అవంధ్యవిక్రమము = తగని పరాక్రమము, ఏర్పడన్ = వెల్లడియగునట్లు, భూరివీరరణంబు=గొప్పశూరులు చేయు యుద్ధంబును, ఒనర్తము=చేయుదము. పోరన్=యుద్ధమునందు, ఓర్చినవాఁడే=గెల్చినవాఁడే, వీరగుణఉన్నతిన్ = శౌర్యముచేఁ గలిగిన ఖ్యాతిచేత, ఈధారుణీతలరాజ్య సంపదన్ = ఈ భూమండలమున కధిపతియగుట యను కలిమిని, తాల్చును=పొందునుగాక.

222. ఈరెంటిలోన్ = జూదము పోరు అనువానిలో, నీకున్, ఎయ్యది, ఇష్టంబు, దానికిన్, కడంగుము=పూనుము. అనినన్, పుష్కరుండు, రణంబునన్, పరాజితుండను అగుదును=ఓడిపోవుదును. నలున్, తొల్లియున్ = మునుపు, జూదంబునన్, ఓడించినవాఁడన్=ఓడఁగొట్టినవాఁడను, కావునన్, ఇంకను=మఱియు, ఓడించి. దమయంతిన్, చేకొని=పొంది, కృతార్థుఁడ నగుదును=కోరికనొందెదను. అని, సంతసిల్లి, ఏను, ఓటుపడితిని ఏని = ఓడిపోతినేని, నిఖిల మహీరాజ్యంబు = భూమండల ప్రభుత్వమంతయు, నీయది అ=నీదే. నీవు, ఓటుపడితివి ఏని=ఓడినయెడల, దమయంతి, నాయది=నాది, అని పలికి, ఒడ్డి=పందెము పెట్టి, నలుతోన్, జూదమాడి, ఓటుపడినన్ = ఓడిపోవఁగా, (పై పద్య. అన్వ.)

223. ఘనముగన్ = గొప్పఁగా, జంబూద్వీపంబున్, కలవారు ఎల్లన్=ఉన్న జనులందఱు, ఎఱుఁగన్ = తెలిసికొనునట్లు, పునర్ద్యూతమునన్ = మఱు జూదమున, పుష్కరుచేకన్=పుష్కరునివలన, అనఘుఁడు = పాపము లేని నలుఁడు, అత్యున్నతితోడన్=ఎక్కువ గౌరవముతో, అఖిలరాజ్యము= రాజ్యమునంతయు, కొనియెన్=లాగికొనెను.

224. ఇట్లు, జూదంబునన్, పుష్కరున్, ఒడిచి = ఓడించి, సకల మహీరాజ్యంబును = భూప్రభుత్వమునంతయు, చేకొని = కైకొని, నలుండు, వానికిన్, ఇట్లు అనియెన్.

225. కలిసంప్రాప్తుఁడనై = కలిపురుషునిచే నాక్రమింపఁబడినవాఁడనై, కడున్ = మిక్కిలి, బలము అఱి = శక్తి యుడిగి, నీచేతన్, తొల్లి = మునుపు, బలవద్ద్యూతఆకులచిత్తుఁడు - బలవత్ = బలవంతముగా, ద్యూత = జూదము చేత, ఆకుల = చెదరిన, చిత్తుఁడు = మనస్సుగలవాఁడను, అయితిని, అది = అట్లగుట, నీబలము = నీశక్తి, అని, బలవంతుఁడవు ఐ = మొనగాఁడవై, గర్వింపన్ = మదించుట, చనునే = తగునా?

226. నీవు, నాపితృవ్యపుత్రుండవు = నాపినతండ్రి కుమారుండవు, ఎద్దియున్ = ఏమియు, చేయనోపను = చేయఁజాలను, పొమ్ము. అని, పుష్కరుని, విడిచిపుచ్చి = వదలిపెట్టి, పుష్కలంబు = నిండినది, ఐనరాజ్యంబుతోన్, నలుండు, ఉన్నంతన్ = ఉండఁగా.

227. భీమప్రస్థాపిత ఐ = భీమునిచేఁ బయనముచేసి పంపఁబడినదై; కోమలి = తిన్ననిదియగు, తామరసదళాక్షి = పద్మనేత్రయగు దమయంతి, పుత్రకులును = బిడ్డలును, తానును, లక్ష్మీమహిమ = సంపదయొక్క యతిశయము, వెలుఁగుచుండఁగ = ప్రకాశింపఁగా, తన పతికడకున్ = తన భర్తయొద్దకు వచ్చెను.

228. అట్లు (వచ్చిన), తన హృదయేశ్వరి = తన ప్రాణనాయకి. ఐన, దమయంతిన్, కూడి = చేరి, నలుండు, విధి...ఖుండు ఐ - విధి = శాస్త్రప్రకారము, విహిత = చేయఁబడిన, అనేక = పెక్కు, శతమఖుండు ఐ = నూఱుయాగములు గలవాఁడయి (శాస్త్రప్రకారమే నూఱుయాగములు చేసినవాఁడై), శతమఖువిలాసంబుతోన్ = దేవేంద్రునివంటి యొయ్యారముతో. సకలరత్నయుతంబు = అన్నిరత్నములతోఁ గూడినది, ఐన, రత్నగర్భాధిరాజ్యంబు = భూపరిపాలనంబు.. చేసెన్ = ఒనరించెను. కావునన్, అక్షజితుండవు అయి

తివి = జూదమున నోడితివి, అని, వగవక ఉండుము = చింతింపకుండుము. నీవును, దైవమానుష సంపన్నుండవు ఐ = దేవానుగ్రహము పురుషప్రయత్నములతోఁ గూడినవాఁడవై, శత్రువులన్, జయించి, సకలమహీరాజ్యంబు = భూమికంతయుఁ బ్రభుత్వమును, పడయుదువు. అని, బృహదశ్వుండు, ధర్మరాజునకున్, అక్షహృదయంబు - అను పేరుగలవిద్యను, ఉపదేశించి=చెప్పె.

229. జగత్ ఈశా=ఓ పుడమిఱేఁడా, ఈనలోపాఖ్యానము = ఈ నలచరిత్రము, ఎప్పుడు, దత్తావధానులు ఐ = గమనముంచినవారై, విను వారున్, తవిలి=శ్రద్ధయుంచి, భక్తిన్=భక్తితో, చదివెడువారును, కలిదోష నిర్ముక్తులు = కలిపురుషుని దోషములచే విడువఁబడినవారు, అగుదురు. నిఖిల పుణ్యభాగులు అగుదురు = అన్ని పుణ్యములను పొందినవా రయ్యెదరు. బహు...యుక్తులు - బహు = హెచ్చైన, పుత్ర = కొడుకులు కూఁతులు, పౌత్ర = మనుమలు మనుమరాండ్రు, ఆయుః = దీర్ఘాయువు, ఆరోగ్య = సౌఖ్యము, వీనితో, యుక్తులు=కూడినవారు, అగుదురు. ఎల్లవిషయంబులన్, దుష్టవిషయంబులకును = చెడ్డసంగతులకును, దూరులు = చేరనివారు, అగుదురు. ధర్మ ఆత్ములు = మంచిపనులందు తలంపుగలవారు, అగుదురు. అధిప = ఓధర్మరాజా, ఉర్విన్ = భూమియందు, ఇదియున్ = ఈనలచరిత్రమును, కడున్ = మిక్కిలి, ప్రసిద్ధము. కర్కోటకునిన్, దమయంతిన్, పుణ్యమూర్తి = పావనరూపముగల, నలునిన్, నుతచరిత్రుఁడు ఐన = మంచినడవడిగల, ఋతుపర్ణున్, కీర్తింపన్ = కొనియాడుటచేత, కలిభయంబులు ఎల్లన్ = కలిపురుషునివలని భయంబులన్నియు, తొలఁగున్ = నశించును.

నలోపాఖ్యాన టిప్పణము

సం పూ ర్ణ ము.

చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1967—కాపీలు 5000.